ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM
హైదరాబాద్ fb.com/vaartha
PUBLISHED FROM HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
16-12-2023 శనివారం సంపుటి : 29 సంచిక : 316 పేజీలు : 10+4 వెల : 6.50

**ప్రధాని మోడీకి 14 దేశాల అత్యున్నత పురస్కారాలు** 5లో

**ఇజ్రాయెల్‌కు మొదలైన కౌంట్ డౌన్: బైడెన్**



## భారీ ఎన్‌కౌంటర్
## మావోయిస్టు టాప్ కమాండర్ హిడ్మా హతం

**భోపాల్, డిసెంబరు 15:** కరుడుగట్టిన మావోయిస్టు నాయకుడు టాప్ కమాండర్ మడ్కమ్ హిడ్మా అలియాస్ చైతును మధ్యప్రదేశ్ పోలీసులు ఎన్‌కౌంటర్‌లో మట్టుపెట్టారు. బాలాఘాట్ జిల్లాలో హిడ్మా ఉన్నట్లు సమాచారం అందడంతో అటుగా వెళ్లారు. 30 ఏళ్ల హిడ్మా ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్‌జిల్లా మీర్తూర్ ప్రాంతానికి చెందినవాడు. ఆతనిపై 14 లక్షల రివార్డుకూడా ఉంది. మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్ పోలీసుల హిట్‌లిస్ట్‌లో ఉన్నాడు. రాష్ట్ర పోలీస్ హాక్‌ఫోర్స్ హిడ్మాను గాంధీ పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఖాంకోదాదర్ అటవీ ప్రాంతంలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో హతమయినట్లు ప్రకటించారు. సెక్యూరిటీ దళాలపై అటవీప్రాంతాల్లో అనేకసార్లు ఈ మావోయిస్టు నాయకుడు దాడులకు పాల్పడ్డాడు. మరికొన్నిసార్లు పేల్చివేతలకు పథకరచన చేసినట్లు పోలీస్‌రికార్డుల్లో ఉన్నాయి. మూడు రాష్ట్రాల్లో సంయుక్తంగా 14 లక్షల ≫2

## కాన్వాయ్ కోసం ట్రాఫిక్‌ను ఆపకండి - సిఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్, డిసెంబరు 15, ప్రభాతవార్త:** సిఎం రేవంత్ రెడ్డి సంచలన నిర్ణయం తీసుకున్నారు. తన కాన్వాయ్ కోసం సాధారణ ట్రాఫిక్‌ను ఆపవద్దని, వాహనదారులను ఇబ్బందులకు గురిచేయవద్దని పోలీసు అధికారులను ఆదేశించారు. ఈ మేరకు సిఎం రేవంత్ రెడ్డి కార్యాలయం నుంచి పోలీసుశాఖకు శుక్రవారం సాయంత్రం ఆదేశాలు జారీ అయ్యాయి. జూబ్లీ హిల్స్ లోని తన ఇంటి నుంచి సచివాలయం, అసెంబ్లీ, ప్రజా భవన్‌లకు సిఎం రేవంత్ రెడ్డి నిత్యం రాకపోకలు సాగిస్తుండడం తెలిసిందే. ఈ మార్గాలలో పోలీసులు నిత్యం కొన్ని గంటల పాటు గ్రీన్ ఛానల్ ఏర్పాటు చేస్తూ సిఎం కాన్వాయ్ సులభంగా వెళ్లేందుకు వెసులుబాటు కల్పిస్తుండడం విదితమే. అయితే తాను ప్రయాణించే మార్గాలలో సాధారణ ట్రాఫిక్‌ను పోలీసులు చాలాసేపు ఆపుతున్న విషయం సిఎం రేవంత్ రెడ్డి దృష్టికి రాగా దీనిపై పరిశీలన చేసిన ఆయన తన కోసం ఎక్కడా ట్రాఫిక్ ఆపవద్దని, సాధారణ ట్రాఫిక్‌తో పాటే తన కాన్వాయ్ వెళ్లేలా చూడాలని పోలీసు శాఖను ఆదేశించారు. ఈ ≫2

## 1800 నర్సింగ్ పోస్టుల భర్తీ

**హైదరాబాద్, డిసెంబరు 15, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రిగా దామోదర రాజనరసింహ సచివాలయంలో బాధ్యతలు చేపట్టారు. బాధ్యతలు చేపట్టిన అనంతరం 1800 నర్సింగ్ పోస్టులను భర్తీ చేయడానికి మొదటి సంతకం చేశారు. వైద్య, ఆరోగ్య శాఖలో 7 వేల ఉద్యోగాల భర్తీకి సంబంధించి నియామక ప్రక్రియ వివిధ దశల్లో ఉన్న నేపథ్యంలో నియామక ప్రక్రియను వేగంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్ర మెడికల్ హెల్త్ సర్వీసెస్ రిక్రూట్‌మెంట్ బోర్డు నుంచి 5204 స్టాఫ్ నర్సుల నియామకానికి నోటిఫికేషన్‌ను జారీ చేయగా వాటికి సంబంధించి సుమారు 40వేల మంది వరకు దరఖాస్తు చేసుకున్నారు. వాటికి సంబంధించిన ఫలితాలను ఎంత త్వరగా వీలైతే అంత త్వరగా విడుదల చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖలో 1996 ఏఎన్ఎంల నియామకానికి సంబంధించిన ప్రకటన ఆగస్టులోనే వెలువడినప్పటికీ ఇందుకు సంబంధించిన రాత పరీక్షను గత నెల నవంబర్ 10న నిర్వహించాల్సి ఉండగా.. రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలు ఉన్నందున పరీక్షలను వాయిదా వేశారు. ఎప్పుడు నిర్వహించాలనేది ఇంకా నిర్ణయించలేదు. అయితే త్వరగా తేదిలను ప్రకటించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను మంత్రి దామోదర ఆదేశించారు.

# మొర వినండి..

- ప్రజాభవన్‌కు వెల్లువెత్తిన జనం
- అర కిలోమీటర్ మేర క్యూకట్టిన అర్జీదారులు
- ప్రతినెల రెండు రోజులు పట్టణాలు, గ్రామాల్లో ప్రజావాణి సభలు: సిఎం రేవంత్ ఆదేశం
- ఎక్కడి సమస్యలు అక్కడే పరిష్కరించాలని అధికారులకు సూచన

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్, డిసెంబరు 15:** ప్రజల సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాల్సిందిగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. బిఆర్ అంబేడ్కర్ తెలంగాణ సచివాలయానికి వచ్చే ప్రజలు తమ సమస్యలను విన్నవించుకోవడానికి మంత్రుల ఛాంబర్స్‌లో నిర్దిష్టమైన సమయం, ప్రత్యేక అనుమతులు కల్పించేందుకు అధ్యయనం చేయాల్సిందిగా సిఎం సూచించారు. శుక్రవారం సచివాలయంలో సిఎం రేవంత్ అధ్యక్షతన జరిగిన ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం జరిగింది. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, డిజిపి రవి గుప్తా, ఆర్థిక కార్యదర్శి టి.కె. శ్రీదేవి, ఆరోగ్య కార్యదర్శి రిజ్వీ, మెడికల్ రిక్రూట్‌మెంట్ బోర్డు సెక్రటరీ గోపికాంత్, హైదరాబాద్ పోలీస్ కమిషనర్ కె.శ్రీని ≫2



శుక్రవారం ప్రజాభవన్‌వద్దకు వెల్లువలా తరలివచ్చిన ప్రజలు



శుక్రవారం ఉభయసభలనుద్దేశించి ప్రసంగిస్తున్న గవర్నర్ తమిళిసై. చిత్రంలో స్పీకర్ గడ్డం ప్రసాద్, కౌన్సిల్ చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి

- పదేళ్ల నిర్బంధ పాలననుంచి తెలంగాణకు విముక్తి
- అడ్డుగోడలు, అద్దాల మేడలు పటాపంచలు
- ఆరు గ్యారెంటీల్లో రెండు ఇప్పటికే అమలు
- 100 రోజుల్లో అన్నీ అమలు
- కాళేశ్వరం అవినీతిపై విచారణ
- ఉభయసభల ప్రసంగంలో ప్రభుత్వ లక్ష్యాలు వివరించిన గవర్నర్ తమిళిసై

# ఇది ప్రజా ప్రభుత్వం

**హైదరాబాద్,డిసెంబరు 15,ప్రభాతవార్త:** పదేళ్ల నిర్బంధ పాలన నుంచి తెలంగాణ ప్రజలకు విముక్తి కలిగిందని గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ అన్నారు.తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం చేయడం కోసం రాజ్యాంగంలోని ఆర్టికల్ 176(1) కింద శుక్రవారం ఉభయసభలను ఉద్దేశించి గవర్నర్ ప్రసంగించారు. "మూడు కోట్ల మేటి ప్రజల గొంతొక్కటి కోరికొక్కటి తెలంగాణ వెలసి నిలిచి ఫలించాలే భారతాన!" -ప్రజాకవి కాళోజి నారాయణ పలుకులతో గవర్నర్ తమిళిసై తన ప్రసంగాన్ని ప్రారంభిస్తూ మార్పు ఫలాలు ప్రజలకు చేరుతున్నాయని ధీమాను వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రజలు మార్పును గమనిస్తున్నారు. పాలకులు సేవకులే తప్ప పెత్తందారులు కాదు. పదేళ్ల నిర్బంధపు పాలన నుంచి విముక్తికావాలని ప్రజలు ≫2



శుక్రవారం అసెంబ్లీలో గవర్నర్ ప్రసంగాన్ని పరిశీలిస్తున్న సిఎం రేవంత్ రెడ్డి

# ఫైళ్ల గల్లంతుపై సిఎం సీరియస్

## అధికారులపై క్రిమినల్ చర్యలకు హెచ్చరిక

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,డిసెంబరు 15:** కాంగ్రెస్ సర్కార్ ఏర్పాటు తర్వాత వివిధ శాఖల్లో ఫైళ్ల గల్లంతు,ధ్వంసంపై ప్రభుత్వం తీవ్రంగా స్పందించింది. ఫైళ్ల నిర్వహణపై ముఖ్యకార్యదర్శులు,శాఖాధిపతులకు విధివిధానాలు జారీచేసింది. శాఖల వారీగా ఫైళ్ల వివరాలను నమోదు చేయాలని ప్రభుత్వ ప్రధానకార్యదర్శి శాంతికుమారి అధికారులను ఆదేశించారు. ఈమేరకు శుక్రవారం సాయంత్రం సర్క్యులర్ జారీచేశారు. ఫైల్ మాయమైతే సంబంధిత అధికారులపై క్రిమినల్, శాఖపరమైన చర్యలు ఉంటాయని హెచ్చరిం ≫2

## మరికొందరు ఐఎఎస్‌ల బదలీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,డిసెంబరు15:** తెలంగాణ ప్రభుత్వం మరోసారి రాష్ట్రంలో మరోసారి పలువురు ఐఎఎస్ అధికారులను బదిలీ చేస్తున్నట్లు వెల్లడించింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి శుక్రవారంనాడు 9 మంది ఐఎఎస్ అధికారులను బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. వారు తెలంగాణలోని వివిధ జిల్లాల్లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్లుగా 2021 బ్యాచ్ ఐఎఎస్ అధికారులు నియమితులయ్యారు. రాధికా గుప్తాకు అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు-హన్మకొండ) పోస్టింగ్ ఇచ్చారు. పి.శ్రీజకు అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు-ములుగు) పోస్టింగ్ ≫2

# వేగంగా టిఎస్‌పిఎస్సీ ప్రక్షాళన!

## విచారణకు జడ్జిని నియమించాలని కోరుతూ నేడో, రేపో హైకోర్టుకు సర్కార్ లేఖ

## గవర్నర్‌కు చేరిన మరో సభ్యుని రాజీనామా

**హైదరాబాద్, డిసెంబరు 15, ప్రభాతవార్త:** తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టిఎస్‌పిఎస్సీ) ప్రక్షాళనకు రాష్ట్ర ప్రభుత్వం వేగంగా చర్యలు తీసుకుంటోంది. కమిషన్‌ను ప్రక్షాళన చేయడానికి రాష్ట్ర సర్కార్ ప్రయత్నిస్తోంది. రాష్ట్రంలోని నిరుద్యోగులకు కమిషన్‌పై నమ్మకం కలిగించడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. ప్రస్తుతం ఉన్న కమిషన్ మీద నిరుద్యోగులకు నమ్మకం లేకపోవడంతో కమిషన్‌ను రద్దు చేయాలని నిరుద్యో గులు, రాజకీయ పార్టీలు, యువజన సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. అయితే కమిషన్‌ను నియమించ డానికి రాష్ట్ర ప్రభుత్వానికి అధికారం ఉండగా.. దానిని తొలగించే అధికారం ప్రభుత్వానికి లేదు.

అయితే కమిషన్‌లో ఉన్న సభ్యులందరూ రాజీనామా చేసినట్టయితే.. కమిషన్‌లో ఎవరు ఉండరు.. కాబట్టి కొత్త బోర్డు నియమించడానికి అవకాశం ఉంటుంది. కానీ కమిషన్‌లో ఒక్క సభ్యుడు ఉన్నా కూడా కమిషన్ కొనసాగే అవకాశం ఉంటుంది. కమిషన్ నిబంధనల్లో అలా ఉంది. కాబట్టి ఇప్పటికీకూడా కమిషన్ కొనసాగుతున్నట్టుగానే భావించాలి. అయితే ఇప్పటి వరకు కమిషన్ ఛైర్మన్‌తోపాటు మరో ముగ్గురు సభ్యులు రాజీనామా చేసినట్టు తెలుస్తోంది. శుక్రవారం ఒక సభ్యుడు చేసిన రాజీనామాతో ముగ్గురు సభ్యులు, ఛైర్మన్ తమ రాజీనామాను గవర్నర్‌కు సమర్పించినట్టు అయింది.

మరో ఇద్దరు సభ్యులు కొనసాగుతున్నారు. కమిషన్ సభ్యులు, ఛైర్మన్ సమర్పించిన రాజీనామాను గవర్నర్ ఇప్పటి వరకు ఆమోదించలేదు. అందుకు కారణంగా కమిషన్ పరీక్షల నిర్వహణలోని లీకేజీలకు సంబంధించిన కేసు హైకోర్టులో పెండింగ్‌లో ఉండటం తోపాటు.. కమి షన్‌లో జరిగిన వ్యవహారాలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ రాష్ట్రపతికి గవర్నర్ గతంలోనే లేఖ రాశారు. ఆ లేఖ ఆధారంగా రాష్ట్రపతి భవన్ నుంచి డిఒపిటికి లేఖ అందగా.. డిఒపిటి రాష్ట్ర ప్రభుత్వానికి లేఖ రాసినట్టు గవర్నర్ తెలిపారు. అయితే అప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వం ఎటువంటి సమాధానం ఇవ్వకపోవడంతో డీవోపీటీ ఇటువంటి చర్యలు తీసుకోలేదు. ఈ నేపథ్యంలోనే గవర్నర్ కమిషన్ ≫2



శుక్రవారం ఆసుపత్రినుంచి డిశ్చార్జి అయి వెలుపలకు వచ్చిన మాజీ సిఎం కెసిఆర్

# మాజీ సిఎం కెసిఆర్ ఆస్పత్రినుంచి డిశ్చార్జి

## నందినగర్‌లోని నివాసానికి చేరిక

## డాక్టర్లకు అందుబాటులో కొద్ది రోజులు అక్కడే..

**హైదరాబాద్,డిసెంబరు 15 ,ప్రభాతవార్త:** తుంటి ఎముక సర్జరీ చేయించుకుని కోలుకుంటున్న మాజీ సిఎం కెసిఆర్ యశోద ఆసుపత్రి నుంచి శుక్రవారం డిశ్చార్జ్ అయ్యారు. గురువారం సాయంత్రమే కెసిఆర్ ఆరోగ్యపరిస్థితి పరిశీలించిన వైద్యులు శుక్రవారం డిశ్చార్జ్ చేయనున్నట్లు ప్రకటించారు. దీంతో కుటుంబ సభ్యులు కెటిఆర్, కవిత, సంతోష్ లతోపాటు పలువురు బిఆర్ఎస్ నేతలు యశోద ఆసుపత్రి నుంచి కెసిఆర్‌తోపాటు నేరుగా బంజారాహిల్స్‌లోని నందినగర్‌లోగల నివాసానికి చేరుకున్నారు. కెసిఆర్ కొద్దిరోజులపాటు నందినగర్‌లోని ఇంట్లోనే ఉండనున్నారు. సర్జరీకి సంబంధించి డాక్టర్లకు అందుబాటులో ఉండాలన్న కారణంతో గజ్వేల్‌లోని తనఫామ్‌హౌజ్‌కు వెళ్లకుండా ఇక్కడికి వెళ్లినట్లు తెలుస్తుంది. కాగా ఈనెల 7వ తేదీన అర్ధరాత్రి ఎర్రబెల్లిలోని తన ఫాం ≫2

**కెసిఆర్‌కు భద్రత కుదింపు!** 2లో

## భార్య, బిడ్డలను గన్‌తో కాల్చి ఎఆర్ కానిస్టేబుల్ ఆత్మహత్య



కానిస్టేబుల్ నరేష్ దంపతులు, బిడ్డలు (ఫైల్)

### కలెక్టర్ గన్‌మన్‌గా ఉన్న కానిస్టేబుల్ నరేష్

### రామునిపట్లలో విషాదం

**చిన్నకోడూరు, డిసెంబరు 15, ప్రభాతవార్త :** చిన్నకోడూరు మండల పరిధిలోని రామునిపట్ల గ్రామంలో కలెక్టర్ గన్‌మన్‌గా విధులు నిర్వహిస్తున్న ఏఆర్ కానిస్టేబుల్ అకుల నరేష్(35) విధి నిర్వహణలో భాగంగా కలెక్టర్‌కు రక్షణగా వినియోగించే గన్‌తో భార్య, పిల్లలను కాల్చి అదే గన్‌తో తాను కూడా కాల్చుకొని అత్మహత్యకు పాల్పడిన సంఘటనతో గ్రామంలో విషాదచాయలు అలుముకున్నాయి. 2013 బ్యాచ్‌కు చెందిన ఎఆర్ కానిస్టేబుల్ నరేష్ గత కొన్ని యేండ్ల నుంచి కలెక్టర్ల వద్ద గన్‌మెన్‌గా పని చేస్తున్నారు. ఈ క్రమంలో నరేష్ శుక్రవారం ఉదయం సిద్దిపేటలోని ప్రైవేటు పాఠశాలలో ఫస్ట్ క్లాస్ చదువుతున్న అకుల రేవంత్(6), యుకెజి చదువుతున్న అకుల రిషిత(5)లను పాఠశాలల నుంచి తీసుకొని ఇంటింటికి వచ్చినట్లు గ్రామస్తులు, పోలీసులు తెలిపారు. ఇంటికి వచ్చిన తర్వాత తన వద్ద ఉన్న గన్‌తో భార్య చైతన్య(30), కుమారుడు రేవంత్, కూతురు రిషితలను కాల్చి చంపి అదే గన్‌తో తాను కూడా కాల్చుకొని అత్మహత్యకు పాల్పడినట్లు తెలిపారు.

నరేష్ భార్య, పిల్లలను గన్‌తో కాల్చి అదే గన్‌తో తానుకూడా కాల్చుకొని అత్మహత్యకు పాల్పడినట్లు తెలియడంతో గ్రామస్తులు పెద్ద సంఖ్యలో బాధితుని ఇంటి వద్దకు చేరుకున్నారు. విగతజీవులుగా పడి ఉన్న నరేష్‌తో పాటు భార్య, పిల్లలను చూసిన తల్లిదండ్రులు, కుటుంబీకులు బోరున ≫2

# లోక్‌సభకు ఒంటరి పోటీ

## ఏ పార్టీతోను పొత్తులుండవు

## బిఆర్ఎస్, కాంగ్రెస్‌ను మించిన సీట్లు ఖాయం: కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,డిసెంబరు 15:** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు ముగిసిన నేపథ్యంలో లోక్‌సభ ఎన్నికలే లక్ష్యంగా రాష్ట్ర బిజెపి ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. ఈ నేపథ్యంలో పొత్తులపై రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు కిషన్‌రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం బిజెపి కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షులు కిషన్‌రెడ్డి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ముఖ్యనేతలు జిల్లా అధ్యక్షులు,ఇన్‌చార్జీలు,పార్లమెంట్ ప్రబారీలు తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా పార్లమెంట్ ఎన్నికలకు సిద్ధం కావాలని బిజెపి నేతలు,క్యాడర్‌కు కిషన్‌రెడ్డి పిలుపునిచ్చారు. డిసెంబర్ చివరి వారంలో తెలంగాణకు బిజెపి జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా రానున్నట్లు తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల్లో పొత్తులు ఉండవని కిషన్‌రెడ్డి స్పష్టం చేశారు. బిఆర్ఎస్,బిజెపి పొత్తు ప్రచారం మాత్రమే అని కొట్టి పారేశారు. లోక్‌సభ ఎన్నికల్లో తెలంగాణలో బిజెపి ఒంటరిగానే పోటీ చేస్తోందని తేల్చి చెప్పేశారు.

తెలంగాణలో కాంగ్రెస్,బిఆర్ఎస్‌తో సమాన పోరాటాలుంటాయన్నారు. లోక్‌సభలో అత్యధిక స్థానాల్లో గెలుపే లక్ష్యంగా ముందుకెళ్తున్నామన్నారు. బిఆర్ఎస్, కాంగ్రెస్ మించి సీట్లు పొందుతామని తెలిపారు. తెలంగాణలో రాజకీయంగా బిజెపికి మంచి అవకాశం ఉందని తెలిపారు. పార్లమెంట్ ఎన్నికలకు క్యాడర్ సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.

సర్వే సంస్థలకు కూడా అందని లోక్‌సభ ఫలితాలు ఉంటాయని అన్నారు. శనివారం నుంచి తెలంగాణలో వికసిత్ భారత్ కార్యక్రమం ఉంటుందని తెలిపారు. వికసిత్ భారత్ కార్యక్రమంలో భాగంగా కేంద్ర పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కేడర్‌కు సూచించారు.

కొత్తగా ఎన్నికైన 8 మంది బిజెపి ఎమ్మెల్యేలు అన్ని ఉమ్మడి జిల్లాల్లో పర్యటిస్తారన్నారు. తెలంగాణలో మూడోసారి నరేంద్ర మోడీ ప్రభుత్వం ఏర్పడబోతుందని ధీమా వ్యక్తం చేశారు. పార్టీకి సంబంధించి అన్ని కమిటీల నియామకాలు పూర్తి చేస్తామని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు.



శుక్రవారం కొందరు ఎమ్మెల్యేలచేత ప్రమాణం చేయిస్తున్న స్పీకర్ గడ్డం ప్రసాద్

# మొర వినండి..

>> వాస్‌రెడ్డి, పోలీస్ రిక్రూట్‌మెంట్ సెక్రటరీ వి.వి. శ్రీనివాసరావు,అడిషనల్ సిపి విక్రమ్‌సింగ్ తదితరులు సమీక్షలో పాల్గొన్నారు. పట్టణాల్లో, గ్రామాల్లో ప్రతి నెల మొదటి వారంలో ఒకటి లేదా రెండు రోజుల పాటు సభలు నిర్వహించి వారి సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు కృషి చేస్తే వారు హైదరాబాద్ దాకా వచ్చే అవసరం తగ్గుతుందని అన్నారు. ఇందుకు గాను ప్రతి నెల రెండు రోజుల పాటు పట్టణాలు,గ్రామాల్లో సభలు నిర్వహించి,వారి సమస్యలు అక్కడే పరిష్కరించేందుకు అధికారులు తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజల సమస్యల పరిష్కారానికి అధికారులు చిత్తశుద్ధితో కష్టపడాలని, సమస్యల పరిష్కారానికి సమయం నిర్ధేశించుకుని పరిష్కరించాలని సూచించారు.ఇందువల్ల ప్రభుత్వానికి ప్రజలకు మధ్య మంచి సత్సంబంధాలు ఏర్పడతాయని, సుహృద్భావ వాతావరణంలో ప్రభుత్వం పనిచేసేందుకు అవకాశం ఉంటుందని అన్నారు. విజ్ఞప్తులు,ఫిర్యాదులను డిజిటలైజ్ చేయాలని, ఎప్పటికప్పుడు స్టేటస్‌ను ప్రజలకు తెలియజేయాలని సిఎం చెప్పారు.

**ప్రజావాణి**

ప్రజావాణికి అద్భుతమైన స్పందన వస్తున్నందున అందుకు అనుగుణంగా ఫిర్యాదుల స్వీకరణకు టేబుల్స్ పెంచాలని,కనీస అవసరాలైన మంచినీరు, ఇతర వసతులను ప్రజలకు కల్పించాలని సూచించారు. ప్రజావాణికి వచ్చే వారిని చాలా జాగ్రత్తగా రిసీవ్ చేసుకోవాలని, వారికి ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా చూడాలని అన్నారు. శిక్షణలో ఉన్న ఐఎఎస్ అధికారుల సేవలను కూడా వినియోగించుకోవాలని సిఎం సూచించారు.

జ్యోతిబా ఫులే ప్రజాభవన్‌లో నిర్వహించిన ప్రజావాణికి,ప్రజా సమస్యలపై ఫిర్యాదులు పోటెత్తాయి. సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడానికి వచ్చిన ఫిర్యాదుదారులతో ప్రజా భవన్ కిక్కిరిసింది.

శుక్రవారం తెల్లవారుజాము నుంచే రాష్ట్ర వ్యాప్తంగా పలు జిల్లాల నుంచి వచ్చిన,ఆర్జీదారులు తమ సమస్యలను అధికారులకు విన్నవించుకున్నారు. సమస్యలను దరఖాస్తుల రూపంలో సమర్పించారు. అధికారులు ప్రజలు పేర్కొన్న సమస్యలను పరిశీలించి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. హైదరాబాద్ నగరం నుంచే కాకుండా వివిధ జిల్లాల నుంచి వచ్చిన ప్రజలకు ప్రత్యేక క్యూలైన్లలో ప్రజాభవన్‌లోకి అనుమతించారు.దాదాపు అరకిలో మీటరు మేర ప్రజలు బారులు తీరారు. దివ్యాంగుల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వీల్ చైర్లలో వారిని సిబ్బంది లోపలికి తీసుకువెళ్లారు.

**ప్రభుత్వానికి ఖాళీ స్థలం ఇచ్చా, రెండు పడకల గది ఇవ్వలేదు: ఓ ఫిర్యాదుదారు**

గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఖాళీ స్థలం పట్టా మా దగ్గర ఉంది. నాడు టిఆర్ఎస్ ప్రభుత్వం డబుల్ బెడ్ రూం ఇళ్లు ఇస్తామంటే, ఆ ప్రభుత్వానికి మా ఖాళీ స్థలం ఇచ్చాము. కానీ మా మండల ఎమ్మార్వో గ్రామ ప్రజలు అంతా కలిసి అన్యాయం చేశారు. మాకు రెండు పడకల గది ఇవ్వలేదు. కలెక్టర్‌కు సైతం ఎన్నో ఆర్జీలు సమర్పించాం. కానీ ఎటువంటి ఫలితం లేకుండా పోయింది.

కనీసం ఇళ్లు లేకపోయినా మా ఖాళీ స్థలమైనా మాకు తిరిగి ఇవ్వాలని కోరుకుంటున్నామని ఓ ఫిర్యాదదారు తెలిపారు. నాకు చిన్నప్పటి నుంచి కళ్లు కనిపించడం లేదు, నాడు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ఫించన్ వచ్చింది. మళ్లీ టిఆర్ఎస్ వచ్చాక ఫించన్ బంద్ చేశారు. ఎన్నో ఆర్జీలు పెట్టి తిరిగినా లాభం లేకుండా పోయింది, ఇస్తామనుకుంటే పదేళ్లు గడిపేశారు. ఇప్పటికైనా ఈ ప్రభుత్వం నాగోడు పట్టించుకుంటుందని నేను విశ్వసిస్తున్నానని మరో ఫిర్యాదుదారు తెలిపారు.

# ఇది ప్రజా ప్రభుత్వం

>> కోరుకున్నారు. ప్రజాస్వామ్య బద్ధంగా పాలన సాగాలని ప్రజలు కోరుకుంటున్నారు.'మా పాలన పౌరహక్కులు, ప్రజాపాలనకు నాంది పలికింది. ప్రజల ఫిర్యాదులు స్వీకరించేందుకు ప్రజావాణి చేపట్టాం. అడ్డుగోడలు, అద్దాలమేడలు పటాపంచలయ్యాయ'ని ఆమె తెలిపారు. ప్రజల ఆశలు ఆకాంక్షలు నెరవేర్చే దిశగా కృషిచేస్తున్నాం, ప్రజా దర్బార్‌తో ప్రజాసమస్యలు పరిష్కారం అవుతున్నాయి. ఇది మా ప్రభుత్వం అనే భావన ప్రజల్లో కలుగుతోందని గవర్నర్ అన్నారు. ఇది సామాన్యుడి ప్రభుత్వం అని గర్వంగా చెప్పే పరిస్థితి ఉంది అని గవర్నర్ అన్నారు. "ప్రజాస్వామ్యం అనేది కేవలం ఒక ప్రభుత్వపాలనా రూపం మాత్రమేకాదు, వాస్తవానికి అది తోటి మానవుల పట్ల గౌరవాదరాలతో కూడిన ఒక వైఖరి" అంబేద్కర్ సూక్తిని ఉటంకిస్తూ గవర్నర్ ప్రసంగిస్తూ ప్రతి గ్రామం యూనిట్‌గా గ్రామాల అభివృద్ధికి ప్రణాళిక తీసుకొని మా ప్రభుత్వం ముందుకె వెళుతుందని అన్నారు. రైతు బాగుంటే ఊరు బాగుంటుంది రైతు చేతిలో నాలుగు రూపాయలు ఉంటే ఊరి ఆర్థిక పరిస్థితి బాగుంటుంది.గ్రామాల అభివృద్ధికి ఆర్థిక వికాసంకు రైతే మూలం. ఆ రైతును బలోపేతం చేయడం ద్వారా పల్లెలు కళకళలాడేలా చేయడం మా ప్రభుత్వ ప్రాధాన్యత అని గవర్నర్ వివరించారు. స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులకు మా ప్రభుత్వంలో గౌరవం దక్కుతుంది.

"యుపిఏ ప్రభుత్వమే తెలంగాణను ఏర్పాటు చేసింది. తెలంగాణ ముఖ్యమంత్రిగా రేవంత్‌రెడ్డి ప్రమాణస్వీకారం చేసిన రోజే మా ప్రభుత్వం లక్ష్యాలను స్పష్టంగాచెప్పారు. ఇది నిజమైన ప్రజాపాలన. నిరుద్యోగుల కలను మా ప్రభుత్వం నెరవేరుస్తుంది. అమరుల ఆశయాలు, ప్రజల ఆకాంక్షల మేరకే పాలన సాగిస్తాం. తెలంగాణ ఏర్పాటులో కీలక పాత్ర పోషించిన సోనియా గాంధీకి కృతజ్ఞతలు" అని గరవర్నర్ తన ప్రసంగంలో పేర్కొన్నారు. నాలుగుకోట్ల ప్రజల ఆకాంక్షలతో ఏర్పడిన రాష్ట్రంఇది. మా పాలన దేశానికే ఆదర్శంకాబోతుంది. అమరవీరుల ఆకాంక్షలను పరిగణలోకి తీసుకుని పాలన సాగిస్తాం అని గవర్నర్‌అన్నారు. స్వరాష్ట్రసాధనకోసం ప్రాణత్యాగం చేసిన వారికి సభావేదికగా నివాళి అర్పిస్తున్నాం అని గవర్నర్ అన్నారు. నా ప్రభుత్వం(కాంగ్రెస్) ఇచ్చిన ఆరు గ్యారెంటీలను తొందర్లోనే అమలు చేస్తామని ఆమె ప్రకటిం చారు. ఎన్నికల్లో ఇచ్చిన ఆరుగ్యారెంటీలలో రెండింటిని ఇప్పటికేనా ప్రభుత్వం అమలు చేసిందని గవర్నర్ సభకు గుర్తు చేశారు. వైద్యఖర్చులు పెరగడంతో ఆరోగ్యశ్రీని రూ. 10లక్షలకు పెంచాం. మిగిలిన వాటిని 100 రోజుల్లో అమలులోకి తీసుకువస్తామని చెప్పారు.

మహాలక్ష్మీ స్కీమ్‌లో మిగిలిన హామీల అమలుకు కసరత్తు ప్రారంభించామన్నారు. ప్రతి ఆడబిడ్డను మహాలక్ష్మీగా చేయాలనేదే మా ప్రభుత్వ ఆలోచన అని ఆమెచెప్పారు.ఏడాదిలోపు రెండు లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తామని గవర్నర్‌పేర్కొన్నారు. గత ప్రభుత్వనిర్వాకంతో విద్యుత్‌సంస్థలు 81,516 కోట్ల అప్పుల్లో ఉందని గవర్నర్ సభకు తెలిపారు. విద్యుత్ సంస్థ 50,275కోట్ల నష్టంలో ఉందని వివరించారు.దుర్వినియోగం, దుబారా ఎక్కడ జరిగిందో కనిపెట్టే పనిలో ఉన్నాం. త్వరలో అన్నిశాఖలపై శ్వేతపత్రం విడుదల చేస్తాం ప్రజలపై భారం మోపకుండా మెరుగైన పాలన అందిస్తాం అని గవర్నర్‌తెలిపారు. వ్యవసాయానికి 24 గంటలు విద్యుత్ ఉచితంగాఇవ్వడానికి మా ప్రభుత్వం కట్టుబడి వుందిఅని తమిళసై ప్రకటించారు. ప్రతి పంటకు మద్దతు ధరచెల్లిస్తాం. రూ.2 లక్షల రుణమాఫి కూడా అమలు చేసి చూపుతామని గవర్నర్ ధీమాను వ్యక్తం చేశారు. అసైన్డ్ పోడు భూములకు త్వరలోనే పట్టాల పంపిణీ చేస్తామని తెలిపారు. గడచిన తొమ్మిదిన్నర ఏళ్లలో చాలా వ్యవస్థలు సంస్థలు విధ్వంసానికి గురయ్యాయన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవినీతిపై తమ ప్రభుత్వం విచారణ జరుపుతుందని గవర్నర్ తెలిపారు. తొమ్మిదేళ్లలో తెలంగాణ ఆర్థిక పరిస్థితి చిన్నాభిన్నంచేశారు. ఆర్థిక పరిస్థితిపై వాస్తవ పరిస్థితులను ప్రజల ముందు ఉంచుతాం. దివాళ తీసిన ఆర్థిక పరిస్థితి మెరుగుపరచడమే మా ప్రభుత్వ లక్ష్యం. ప్రభుత్వం వ్యవస్థలు వ్యక్తుల కోసం పనిచేశాయని ఆవేదన చెందారు. కార్య నిర్వాహక వ్యవస్థలో విలువలు పునరుద్ధరణ చేస్తా మని చెప్పారు. గ్రామీణఅభివృద్ధిలో గత ప్రభుత్వం ప్రచారానికి పరిమితమైందన్నారు.ప్రతి గ్రామం అభివృద్ధికి కట్టుబడి ఉంటాం అని గవర్నర్ స్పష్టం చేశారు.

ధరణి పోర్టల్ స్థానంలో భూమాత పేరుతో పోర్టల్ తెస్తామని హామిఇచ్చారు. భూమాత కార్యచరణ రూపొందిస్తున్నామని తెలిపారు. మా ప్రభుత్వం మాటలకంటే చేతలను ఎక్కువగా నమ్ము కుంది భవిష్యత్‌లో ఆ మార్పు చూస్తారు అని తమిళసై అన్నారు.అమరవీరులకు 250 గజాల ఇంటిస్థలం ఇచ్చి గౌరవ భృతిని కూడా ఇస్తాం అని గవర్నర్ తెలిపారు. తెలంగాణ కోసం పోరాడిన అమరవీరులకు, గుర్తింపబడని పోరాటయోధులకు అంజలి ఘటిస్తూ స్వర్గీయ దాశరథి కవిత "ఆ చల్లని సముద్ర గర్భం.. దాచిన బడబానలమెంతో .. ఆ నల్లని ఆకాశంలో .. కానరాని భాస్కరులెందరో.."తో తన ప్రసంగం ముగించారు. గవర్నర్ ప్రసంగం ముగిసనవెంటనే అసెంబ్లీ శనివారంకు వాయిదాపడింది.




శుక్రవారం జైపూర్‌లో రాజస్థాన్ కొత్త సిఎం భజన్‌లాల్ ప్రమాణ స్వీకారానికి హాజరైన ప్రధాని మోడీ

# ఆస్పత్రినుంచి డిశ్చార్జి

>> హౌజ్ బాత్‌రూంలో జారిపడటంతో తుంటి ఎముక విరిగిన విషయం తెలిసిందే. వెంటనే ఆయన్ను సోమాజిగూడలోని యశోద ఆసుపత్రికి తరలించగా వైద్యులు ఆయనకు తుంటి ఎముక రిప్లేస్‌మెంట్ సర్జరీ చేశారు. సర్జరీ తర్వాత వారంరోజులపాటు ఆస్పత్రిలోనే ఉన్న కెసిఆర్ శుక్రవారం డిశ్చార్జ్ అయ్యారు. ఆపరేషన్ కారణంగా కెసిఆర్ ఇంకా ఎమ్మెల్యేగా కూడా ప్రమాణ స్వీకారం చేయలేదు. కాగా నందినగర్ ఇంటిని కెసిఆర్ 2000 సంవత్సరంలో నిర్మించారు. తెలంగాణ ఉద్యమ సమయంలో ఈఇంటినుంచే కార్యాచరణ రూపొందించారు. తొమ్మిదున్నరేళ్ల తర్వాత కెసిఆర్ సొంతింటికి రావడంతో కుటుంబసభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించి ఇంట్లోకి స్వాగతం పలికారు.

# కెసిఆర్‌కు భద్రత కుదింపు!

**హైదరాబాద్, డిసెంబర్ 15, ప్రభాతవార్త:** మాజీ సిఎం, బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ భద్రతను భారీగా కుదించారని బిఆర్ఎస్ నేతలు ఆరోపిస్తున్నారు. ఇప్పటి వరకున్న జడ్ ప్లస్‌కు బదులుగా మాజీ సిఎంలకు వుండాల్సిన భద్రతను కూడా తొలగించారని, కేవలం 4 ప్లస్ 4 గన్‌మెన్లను మాత్రమే భద్రతగా నియమించారని బిఆర్ఎస్ నేత లు చెబుతున్నారు. భద్రతకోసం పైలట్ వాహనం, ఎస్కార్టు వాహనంకూడా లేకుండా చేశారని వారంటున్నారు. కాగా బిఆర్ఎస్ నేతల ఆరోపణలను నిఘా వర్గాలు కొట్టివేశాయి. కెసిఆర్‌కు జడ్ ప్లస్ సెక్యూరిటీ తొలగించిన మాట వాస్తవమే అయినా మాజీ సిఎంకు వుండాల్సిన భద్రతను కొనసాగిస్తున్నామని, ఆయన భద్రత విషయంలో ప్రభుత్వానికి ఎలాంటి వివక్ష లేదని నిఘా వర్గాల అధికారులు తెలిపారు. కెసిఆర్ పర్యటనల ఆధారంగా ఆయా ప్రాంతాలలో భద్రత వుంటుందని వారు వెల్లడించారు. మరోవైపు అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి పాలైన ఎంఎల్‌ఎలు, మాజీ మంత్రులకు కూడా భద్రతను తొలగించారు. ఈ ఎన్నికల్లో ఎంఎల్ఎలుగా గెలుపొందిన వారికి మాత్ర మే 2 ప్లస్ 2 గన్‌మెన్లను కేటాయించారు. ఇదే సమయంలో మజ్లిస్ శాసనసభ పక్షనేత అక్బరుద్దీన్ ఓవైసితో పాటు బిజెపి ఎంఎల్ఎ రాజాసింగ్‌కు గతంలో వున్నట్లుగానే భద్రతను కొనసాగించేందుకు సర్కారు నిర్ణయించింది. అక్బరుద్దీన్‌పై ఒసారి హత్యా యత్నం జరగడం, రాజాసింగ్ ఉగ్రవాదుల హిట్‌లిస్టులో వుండడంతో వారికి భద్రతను గతంలోనే పెంచగా ఇకముందు కూడా ఇది అలాగే వుండేలా ఆదేశాలు జారీ అయ్యాయి.

# మరికొందరు ఐఎఎస్‌ల బదలీ

>> ఇచ్చారు. ఫైజాన్ అహ్మద్‌కు అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు-నిర్మల్) పోస్టింగ్ ఇచ్చారు. పి.గౌతమికి అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు-రాజన్న సిరిసిల్ల) పోస్టింగ్ ఇచ్చారు. పిపి లలిత్ కుమార్‌కు అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు-జనగామ్) పోస్టింగ్ ఇచ్చారు. లెనిన్ వత్సల్ టోప్పోకు అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు-మహబూబాబాద్) పోస్టింగ్ ఇచ్చారు. శివేంద్ర ప్రతాప్‌కు అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు-మహబూబ్‌నగర్) పోస్టింగ్ ఇచ్చారు. సంచిత్ గంగ్వార్‌కు అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు-వనపర్తి) పోస్టింగ్ ఇచ్చారు. పి.కధీరవన్‌కు అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు-జయశంకర్ భూపాలపల్లి) పోస్టింగ్ ఇచ్చారు.

SINGAM KUIL ORANGE FRIDAY
DrawDate on:15/12/23

DAY - SINGAM SERIES Dr No:217
1st Prize Rs.100000/- 562399
2nd Prize Rs.7000/- 87523
3rd Prize Rs.3500/-
04982 20724 21588 30623 43726
49844 50972 53085 54561 81332
4th Prize Rs.200/-
0618 1905 2109 2528 3211 3592 4820
5016 5497 6363
5th Prize Rs.100/-
0405 0510 2363 4755 5069 6083 6120
7437 9758 9848
6th Prize Rs.50/-
0062 1408 2624 4307 5469 7406 8986
0198 1415 2802 4443 5584 7543 9146
0214 1521 2900 4450 5737 7553 9193
0257 1550 2906 4520 5849 7577 9205
0364 1577 2980 4618 5887 7626 9370
0428 1915 3179 4671 6085 7675 9403
0561 1942 3390 4699 6253 7759 9770
0562 2175 3403 4720 6281 7943 9778
0747 2176 3449 4750 6450 7976 9959
0846 2333 3548 4841 6591 8095 9961
0865 2344 3966 5010 6779 8373
1004 2361 3983 5274 6811 8411
1108 2451 4179 5327 6927 8748
1125 2507 4195 5343 7280 8808
1385 2601 4282 5447 7351 8948

DAY - KUIL SERIES Dr No:217
1st Prize Rs.100000/- 228701
2nd Prize Rs.7000/- 33854
3rd Prize Rs.3500/-
07956 25547 27550 31449 39397
39444 70500 75035 80043 92610
4th Prize Rs.200/-
0468 0849 3114 4075 4290 4670 6999
7753 8946 9580
5th Prize Rs.100/-
0511 2663 3880 4300 6168 7617 7875
7910 7939 9359
6th Prize Rs.50/-
0100 1112 2976 4538 5740 7516 8715
0104 1146 3047 4565 5854 7563 8762
0227 1334 3203 4735 5978 7590 8960
0249 1372 3373 4738 6132 7624 9172
0309 1650 3468 4814 6210 7673 9204
0329 1794 3547 4815 6282 7768 9267
0374 1881 3596 4944 6369 7847 9443
0479 1961 3615 5044 6404 7850 9831
0571 2627 3689 5088 6421 7918 9917
0590 2654 3802 5143 6583 8215 9986
0683 2669 3935 5147 6676 8243
0750 2690 4214 5189 6721 8310
0830 2691 4286 5277 6744 8355
0888 2809 4396 5301 7126 8389
1041 2829 4410 5696 7469 8573

ROSA DEAR GOLD FRIDAY
DrawDate on:15/12/23

DAY - ROSA SERIES Dr No:217
1st Prize Rs.100000/- 354821
2nd Prize Rs.7000/- 16399
3rd Prize Rs.3500/-
04632 13808 38778 39813 41787
78549 81907 84682 84744 95228
4th Prize Rs.200/-
0199 0780 1430 5899 6067 8552 8572
8799 9845 9910
5th Prize Rs.100/-
0653 4451 5559 7674 7851 7957 8464
8576 9299 9701
6th Prize Rs.50/-
0289 1456 2893 4156 5635 6666 8934
0314 1552 2895 4282 5680 6856 8935
0371 1813 2983 4424 5706 6998 9173
0401 2021 3253 4472 5781 7056 9212
0469 2069 3287 4531 5833 7468 9326
0551 2120 3306 4562 5928 7641 9423
0586 2190 3525 4686 5964 7818 9555
0644 2238 3559 4805 5977 8015 9627
0704 2320 3683 4909 6018 8162 9629
1141 2473 3710 4936 6532 8227 9633
1260 2607 3766 5029 6544 8330
1302 2667 3823 5147 6560 8757
1316 2691 3830 5224 6580 8884
1367 2827 3927 5302 6617 8915
1426 2841 4067 5399 6634 8919

DAY - DEAR SERIES Dr No:217
1st Prize Rs.100000/- 144626
2nd Prize Rs.7000/- 74593
3rd Prize Rs.3500/-
01499 28357 29644 43186 48373
63810 67964 68386 75568 80631
4th Prize Rs.200/-
0988 1199 1208 1586 2181 2445 4872
5865 8061 9601
5th Prize Rs.100/-
1109 1852 2538 4156 4447 4625 5210
5470 5696 6963
6th Prize Rs.50/-
0012 1220 3035 4591 6352 8039 9198
0204 1223 3064 4612 6454 8100 9225
0289 1738 3447 4629 6672 8114 9334
0296 1744 3533 4853 6855 8123 9386
0308 1892 3680 5136 6930 8187 9467
0324 1984 4070 5200 6953 8305 9562
0328 1996 4185 5355 6984 8361 9704
0428 2169 4255 5448 7515 8374 9760
0524 2192 4314 5740 7570 8385 9826
0547 2258 4340 5818 7669 8434 9978
1002 2294 4353 5829 7688 8476
1008 2802 4354 5853 7704 8549
1133 2816 4361 6023 7816 8573
1162 2835 4417 6129 7819 8616
1216 2992 4580 6277 8006 8728

THANGAM VAIRAM CHARM FRIDAY
DrawDate on:15/12/23

DAY - THANGAM SERIES Dr No:217
1st Prize Rs.100000/- 464278
2nd Prize Rs.7000/- 28952
3rd Prize Rs.3500/-
06967 20649 21455 39573 43190
51663 55370 63809 81064 86112
4th Prize Rs.200/-
0238 0505 2245 2966 3331 3774 4076
5276 6143 9645
5th Prize Rs.100/-
0516 0881 2388 6465 6781 6963 7795
8220 8571 9627
6th Prize Rs.50/-
0049 2084 3831 4615 5529 6535 8996
0106 2097 3879 4721 5576 6855 9020
0122 2141 3919 4746 5709 7016 9038
0212 2165 4159 4760 5729 7071 9226
0326 2178 4178 4913 5825 7174 9301
0344 2473 4330 4947 5839 7583 9309
0517 2484 4352 4988 5843 7697 9332
0656 2628 4354 5080 5893 7718 9423
0708 2674 4392 5166 5936 7787 9634
0877 2783 4400 5311 6137 7817 9696
0949 2864 4467 5379 6199 8009
1747 2937 4495 5401 6273 8811
1785 3603 4525 5407 6305 8845
1813 3718 4549 5493 6375 8876
1854 3808 4553 5513 6491 8914

DAY - VAIRAM SERIES Dr No:76
1st Prize Rs.50000/- 965843
2nd Prize Rs.7000/- 89418
3rd Prize Rs.3500/-
08092 12181 13803 21371 22172
22434 25537 47956 57382 92770
4th Prize Rs.200/-
0750 1110 2191 5530 5666 6286 7683
8051 8182 8243
5th Prize Rs.100/-
0181 0856 3456 5475 5489 5875 6420
8462 9265 9333
6th Prize Rs.50/-
0050 2119 3770 4938 6110 8335 9174
0109 2216 3938 4947 6274 8444 9185
0211 2239 4029 5066 6444 8452 9246
0305 2663 4121 5068 6448 8490 9314
0400 2792 4174 5079 6466 8549 9332
0414 2823 4293 5088 6528 8611 9613
1176 2838 4309 5317 6794 8647 9675
1242 2954 4345 5337 6805 8666 9728
1385 2990 4382 5338 6820 8677 9846
1490 2994 4520 5385 7208 8808 9889
1589 3197 4676 5527 7337 8833
1662 3293 4679 5728 7378 9016
1755 3494 4700 5812 7732 9062
1857 3531 4746 5896 8088 9076
2028 3629 4760 6090 8107 9158

NALLANERAM MANI CHARM FRIDAY
DrawDate on:15/12/23

DAY - NALLANERAM SERIES Dr No:217
1st Prize Rs.50000/- 618249
2nd Prize Rs.7000/- 17118
3rd Prize Rs.3500/-
03002 22330 28670 33665 46295
55854 56133 57901 66641 87622
4th Prize Rs.200/-
0218 0509 1904 3587 6516 8197 8230
8254 9131 9707
5th Prize Rs.100/-
0364 0622 1120 3822 5824 7337 7617
8483 8500 9640
6th Prize Rs.50/-
0089 1307 2938 4328 5701 7511 8954
0147 1311 3039 4438 5711 7615 9218
0274 1327 3130 4600 5748 7713 9281
0278 1338 3322 4630 5764 8210 9362
0360 1456 3474 4666 5778 8300 9395
0516 1517 3524 4865 6293 8336 9411
0531 1639 3563 4877 6401 8459 9440
0705 1679 3592 4923 6614 8471 9511
0711 1946 3730 5199 6824 8502 9563
0849 1970 3836 5207 6870 8513 9564
0888 1982 3850 5406 7256 8538
0998 2073 3956 5492 7323 8589
1079 2415 4164 5498 7363 8704
1129 2503 4166 5615 7391 8849
1198 2920 4225 5696 7504 8891

DAY - MANI SERIES Dr No:76
1st Prize Rs.50000/- 824330
2nd Prize Rs.7000/- 67648
3rd Prize Rs.3500/-
07405 23612 27432 49787 52380
61665 81115 96985 97462 99281
4th Prize Rs.200/-
2708 2988 4535 5367 5415 5663 6675
7000 7367 8685
5th Prize Rs.100/-
0623 0867 2986 4099 5036 5481 6728
6782 8057 9634
6th Prize Rs.50/-
0032 1134 2885 3826 5636 7129 8723
0163 1367 2941 3921 5820 7183 8799
0292 1405 2944 3991 5939 7550 8813
0327 1515 3009 4113 6249 7727 9339
0540 1642 3157 4114 6277 7826 9402
0592 1804 3238 4332 6445 7860 9464
0729 2032 3326 4364 6482 8059 9577
0762 2279 3339 4396 6568 8100 9708
0767 2347 3352 4484 6596 8151 9739
0777 2474 3379 4858 6792 8335 9810
0857 2478 3524 4989 6800 8368
0925 2684 3538 5050 6923 8397
1086 2740 3644 5075 6960 8402
1087 2793 3666 5151 7065 8540
1092 2859 3698 5278 7126 8574

KUMARAN VISHNU STORM FRIDAY
DrawDate on:15/12/23

DAY - KUMARAN SERIES Dr No:217
1st Prize Rs.50000/- 443639
2nd Prize Rs.7000/- 33935
3rd Prize Rs.3500/-
29495 44266 44566 54156 65926
68468 69384 73328 79351 90285
4th Prize Rs.200/-
1732 1800 1891 2522 3736 5706 5910
6210 6767 9148
5th Prize Rs.100/-
0004 3887 4090 5018 6255 6984 7338
9626 9742 9813
6th Prize Rs.50/-
0059 1437 3755 5301 6377 7455 8896
0100 1456 3777 5418 6602 7747 8999
0147 1733 3799 5547 6619 7947 9187
0320 1993 3864 5630 6761 8153 9211
0578 2230 4417 5719 6911 8301 9461
0630 2265 4446 5731 7004 8310 9574
0678 2297 4464 5763 7105 8410 9662
0710 2332 4472 5825 7112 8485 9757
0988 2650 4687 5865 7148 8488 9858
1028 2688 4854 6034 7167 8532 9886
1196 2891 4997 6064 7173 8534
1329 3391 5035 6166 7175 8851
1335 3393 5096 6199 7291 8854
1377 3668 5211 6303 7310 8869
1394 3739 5227 6313 7380 8892

DAY - VISHNU SERIES Dr No:217
1st Prize Rs.50000/- 582516
2nd Prize Rs.7000/- 64409
3rd Prize Rs.3500/-
22912 30459 37579 47967 50108
56894 57115 64512 95117 95780
4th Prize Rs.200/-
0135 0778 1872 2038 2907 3104 5185
5523 8962 9605
5th Prize Rs.100/-
1963 3507 5826 6051 6210 7643 8122
8415 9030 9833
6th Prize Rs.50/-
0280 1511 2967 4254 5448 6790 8381
0283 1557 2994 4312 5493 6860 8736
0576 1881 3105 4414 5548 6929 8800
0594 1950 3110 4439 5926 7044 8913
0621 2044 3132 4494 5934 7137 9274
0645 2060 3368 4637 5989 7551 9688
0651 2091 3379 4694 6223 7767 9728
0750 2402 3418 4717 6256 7892 9752
0947 2450 3777 4809 6293 7923 9775
1225 2545 3801 4892 6334 7989 9803
1326 2665 3841 5045 6337 8092
1355 2717 3847 5072 6373 8115
1358 2750 3902 5321 6555 8126
1400 2880 3966 5337 6613 8211
1401 2918 3980 5435 6730 8343

SWARNALAXMI LION DIAMOND FRIDAY
DrawDate on:15/12/23

SWARNALAXMI SERIES Dr No:217
1st Prize Rs.50000/- 192313
2nd Prize Rs.7000/- 81249
3rd Prize Rs.3500/-
13279 13902 24716 35633 46859
68117 68832 79490 81635 92626
4th Prize Rs.200/-
0549 1901 5185 5186 5197 5441 5761
5903 6521 9864
5th Prize Rs.100/-
0430 1144 1149 1772 2343 3196 4209
5684 7294 9581
6th Prize Rs.50/-
0006 1690 2615 3988 5347 7271 9043
0251 1888 2699 4221 5474 7341 9100
0463 2041 2753 4317 5712 7425 9349
0592 2070 2891 4408 5718 7641 9374
0723 2116 3124 4413 5847 7668 9422
0975 2147 3255 4460 5856 7947 9590
1140 2283 3437 4479 5980 8075 9592
1194 2316 3463 4748 6140 8408 9767
1214 2396 3633 4865 6442 8421 9892
1288 2427 3703 4922 6446 8587 9976
1531 2432 3759 4941 6642 8715
1581 2481 3767 4955 6670 8753
1623 2509 3842 5116 6854 8837
1651 2540 3894 5174 6948 8850
1674 2551 3938 5319 6973 8933

DAY - LION SERIES Dr No:76
1st Prize Rs.50000/- 256979
2nd Prize Rs.7000/- 91463
3rd Prize Rs.3500/-
12470 23710 34795 45527 56110
67102 67952 78379 89756 91963
4th Prize Rs.200/-
0171 0758 1904 2287 3552 4954 5374
5591 7338 8343
5th Prize Rs.100/-
1508 1882 2825 4701 5486 6462 7500
8016 9206 9609
6th Prize Rs.50/-
0172 2142 3449 4297 6492 7734 8959
0256 2199 3556 4548 6722 7758 8999
0547 2206 3577 4730 6784 7771 9041
0554 2328 3639 4943 6809 7828 9116
0751 2364 3688 4986 6984 7878 9371
0914 2468 3692 5110 7019 7907 9459
1162 2589 3697 5119 7020 8067 9556
1369 2644 3738 5253 7047 8245 9625
1415 2672 3877 5283 7109 8319 9749
1537 2875 3895 5347 7247 8340 9795
1736 2938 3939 5405 7270 8506
1826 2949 4096 5429 7324 8582
1834 2983 4101 5539 7633 8610
2002 3275 4188 6361 7635 8682
2139 3415 4265 6416 7693 8885

# వేగంగా టిఎస్‌పిఎస్సీ ప్రక్షాళన!

>> చైర్మన్, సభ్యుల రాజీనామాల ఆమోదించడంపై న్యాయ సలహాను తీసుకోనున్నట్టు తెలుస్తోంది.

**సిట్టింగ్ జడ్జితో విచారణకు సర్కార్ యోచన..!**

ఈ నేపథ్యంలోనే రాష్ట్ర ప్రభుత్వం టిఎస్‌పిఎస్సీ పరీక్షల నిర్వహణలో జరిగిన అవకతవకలపై సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ జరిపించాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. అందుకు సంబంధించి సిట్టింగ్ జడ్జిని నియమించాలని కోరుతూ రాష్ట్ర ప్రభుత్వం నేడో, రేపో రాష్ట్ర ఉన్నత న్యాయస్థానానికి లేఖ రాయనున్నట్టు సమాచారం. రాష్ట్ర ప్రభుత్వం ప్రస్తుతం ఉన్న కమిషన్‌తో పోటీ పరీక్షలను నిర్వహించే ధైర్యం చేయలేకపోతున్నట్టు తెలుస్తోంది. పరీక్షలను నియమిస్తే ఎదో అవకతవకలు జరిగాయని అనుకుంటారని సర్కార్ భావిస్తోంది. అందుకే మొత్తం కమిషన్‌ను ప్రక్షాళన చేసి తరువాత పోటీ పరీక్షలను నిర్వహించాలని భావిస్తోంది. అయితే కమిషన్‌లోని సభ్యులందరూ రాజీనామా చేస్తే ప్రభుత్వానికి మార్గం సుగమం అయ్యే అవకాశం ఉంటుంది. కానీ ఇప్పటి వరకు చైర్మన్, మరో ముగ్గురు సభ్యులు మాత్రమే రాజీనామా చేశారు. మరో ఇద్దరు సభ్యులు కొనసాగుతున్నారు. ఈ నేపథ్యంలోనే కేసును వేగవంతంగా పరిష్కరించేందుకు హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని ప్రభుత్వం భావిస్తోంది.

# కాన్వాయ్ కోసం ట్రాఫిక్‌ను ఆపకండి

>> ఆదేశాలపై సిఎం భద్రతను పర్యవేక్షించే అధికారులతో పాటు ఇంటెలిజెన్స్ సెక్యూరిటీ వింగ్ అధికారులు హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ పోలీసులు రంగంలో దిగి దీనికి సంబంధించి సాధ్యాసాధ్యాలపై పరిశీలించసాగారు. సిఎం కాన్వాయ్‌ను పూర్తిగా సాధారణ ట్రాఫిక్‌లో అనుమతించడం భద్రతారీత్యా కురదదని, అయితే సిఎం ఆదేశాలు అమలు చేయాల్సి వుం డడంతో గ్రీన్ ఛానల్ కాకుండా సాధారణ ట్రాఫిక్‌కు ఇప్పుడున్నట్లు కాకుండా తక్కువ ఇబ్బందులు వుండేలా చేయాలని పోలీసులు భావిస్తున్నారు. సిఎం కాన్వాయ్ సాధా రణ ట్రాఫిక్‌లో అనుమతించినా సాధారణ ట్రాఫిక్‌ను సిఎం ప్రయాణించే మార్గంలో వేగంగా వెళ్లేలా చేయాలని పోలీసులు నిర్ణయించారు. ఇలా చేయడం వల్ల సాధారణ ట్రాఫిక్‌కు ఎక్కడా ఇబ్బందులు వుండవని, ఇదే సమయంలో సిఎం కాన్వాయ్ కూడా వేగంగా వెళ్లేందుకు ఆస్కారం వుంటుందని పోలీసులు భావిస్తున్నారు. మరోవైపు తనకోసం సాధారణ ట్రాఫిక్‌ను ఇబ్బందులకు గురిచేయవద్దని సిఎం రేవంత్ రెడ్డి ఆదేశించిన దరిమిలా వెంటనే దీనిపై రంగంలో దిగిన పోలీసులు సిఎం కాన్వాయ్‌లో వున్న 15 వాహనాలలో ఆరింటిని తొలగించి తొమ్మిదికి కుదించారు. ఇది వెంటనే అమల్లోకి వచ్చింది.

ఇదిలావుండగా తన కాన్వాయ్‌ను సాధారణ ట్రాఫిక్‌లోనే అనుమతించాలని సిఎం రేవంత్ రెడ్డి పోలీసు శాఖను ఆదేశించడం సంచలనం రేపగా గతంలో 1990 దశక ంలో ఉమ్మడి ఎపి సిఎంగా పనిచేసిన నేదురుమల్లి జనార్ధన్ రెడ్డి సైతం ఇటువంటి ఆదేశాలనే అప్పట్లో పోలీసు శాఖను ఆదేశించారు. అప్పట్లో నక్సలైట్ల హిట్ లిస్టులో వున్న నేదురుమల్లి భద్రతకు పోలీసులు ప్రాధాన్య ఇస్తూనే ఆయన కాన్వాయ్‌ను సాధారణ ట్రాఫిక్‌కు ఇబ్బందులు లేకుండా ప్రయాణించేలా చూడడంలో పోలీసులు విజయం సాధించారు. అప్పట్లో అమలు చేసిన విధానంపై పోలీసులు ఇప్పుడు పరిశీలించసాగారు.

# ఫైళ్ల గల్లంతుపై సిఎం సీరియస్

>> చింది. ఫైళ్ల నిర్వహణపై డిసెంబర్ 18లోగా నివేదికలు ఇవ్వాలన్న సిఎస్ స్పష్టం చేసింది. రాష్ట్రంలో ప్రభుత్వం మారడంతో వివిధ శాఖల్లోని కీలక ఫైళ్లను కొందరు అధికారులు చింపేస్తున్నారు. మరికొందరు ఫర్నీచర్‌తో పాటు ఫైళ్లను ఎత్తుకెళ్లేందుకు ప్రయత్నిస్తున్నారు. ఇలాంటి ఘటనలు పాత సర్కార్ పాలనపై అనుమానాలు రేకెత్తిస్తున్నాయి. ఇదేంటని అధికారులను ప్రశ్నిస్తే పొంతనలేని సమాధానాలు చెబుతున్నారు. ఎన్నికల ఫలితాలకు ఒక్కరోజుముందు టూరిజం కార్పొరేషన్ బిల్డింగ్‌లో అగ్ని ప్రమాదం సంభవించింది. ఈ ఘటనలో కీలకఫైళ్లన్నీ కాలిబూడిదయ్యాయి. ఆఫైళ్లు, కంప్యూటర్లలో ఏందాగుందన్న చర్చ మొదలైంది.

# టాప్ కమాండర్ హిడ్మా హతం

>>రివార్డు ఆతనిపై కొనసాగుతోంది. స్పెషల్‌జోన్ కమిటీ సభ్యుడు రాజేశ్ అలియాస్ దామాకు అత్యంత సన్నిహితునిగా మెలిగాడు. మావోయిస్టులు పిలుచుకుని రాజ్‌నందఖ్‌గాంవ్, బాలాఘాట్, గోండియా (జిఆర్‌బి) డివిజన్‌లో కీలక నేతగా ఎదిగాడు. హిడ్మాసోదరుడు సీతు మడ్కమ్ కూడా మావోయిస్టు కార్యకలాపాల్లో చురుకుగా పాల్గొంటున్నాడు. మావోయిస్టు ప్లాటూన్‌కు డిప్యూటి కమాండర్‌గాపనిచేస్తున్నాడు. 2023లో ఇప్పటివరకరూ మావోయిస్టులపై మూడు కఠిన చర్యలు తీసుకున్నారు. వీటిలో నలుగురు కరుడుగట్టిన మావోయిస్టులు మృతిచెందారు. వీరిలో ఇద్దరు మహిళలు కూడా ఉన్నారు. ఎంపి పోలీసుల ఎన్‌కౌంటర్‌లో మృతిచెందిన హిడ్మా కరుడుగు గట్టిన మావోయిస్టు అని తన టార్గెట్‌కోసం పోలీసులను కూడా ప్రలోభాలకు గురిచేస్తాడని అధికారులు వెల్లడించారు. 22 మంది సైనికులు మృతిచెంది, అనేకమంది తీవ్ర గాయాలపాలయిన బీజాపూర్ సుక్మా జిల్లా సరిహద్దుల్లో జరిగిన మందుపాతర పేల్చివేతలో కీలక వ్యక్తి. తప్పుడు సమాచారం ఇచ్చి హిడ్మా పోలీసులను ట్రాప్‌చేస్తుంటాడని కూడా గుర్తించారు. హిడ్మా ప్లాన్లు ముందే పసిగడుతూ వచ్చిన సైనికులు 15రోజులపాటు ఆప్రాంతానికి వెళ్లేవారుకాదని బస్తర్‌నుంచి 300 మంది సాయుధ దళసభునయలను తనవద్దకు పిలిపించుకునేవాడని తేలింది. కాగా హాక్ ఫోర్స్ ఎంపి పోలీసులు ఖాంకోదాదర్ అటవీప్రాంతంలో ఉన్నట్లు సమాచారం రావడంతో ముందు లొంగిపోవాలని హెచ్చరికలుచేసారు. మావోయిస్టులు కాల్పులు ప్రారంభించడంతో తమ బృందాలు కూడా ప్రతిగా కాల్పులుజరిపాయని ఆజిల్లా ఎస్‌పి సమీర్ సౌరభ్ వెల్లడించారు. కాల్పులు ముగిసిన తర్వాత హిడ్మా అలియాస్ చైతు మరణించినట్లు గుర్తించామని ఎస్‌పి తెలిపారు.

# ఆత్మహత్య

>> విలపించారు.నరేష్ కుటుంబం అత్మహత్యతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. అత్మహత్యకు కారణం ఆర్థిక ఇబ్బందులేనని తెలుస్తుంది.

## వారం - వర్జ్యం

తేది : 16-12-2023, శనివారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
మార్గశిర మాసం, దక్షిణాయనం
హేమంత ఋతువు, శుక్లపక్షం
చవితి రా.8.00, ఉత్తరాషాఢ ఉ.11.05,
వ.ఉ.10.06-11.35,
దు.ఉ.6.29-7.13
శుభసమయం ఉ.7.50-8.30,మూల కార్తె
రాహుకాలం ఉ.9.00-10.30 వరకు

## వార్తాఫలం

**మేషం:** ఇతరులు అడిగే ప్రశ్నలకు ఓర్పుగా సమాధానం చెప్పడం మంచిది. గోప్యతకు ప్రాధాన్యతనిస్తారు.

**వృషభం:** ధనమే అన్నింటికీ మూలమనే ఆలోచనలు మీలో బలపడతాయి. దైవదర్శనం.

**మిథునం:** ఆర్థికపురోగతిని సాధించడానికి చేసే శ్రమఫలిస్తుంది. పలుకుబడి హోదా పెంపొందుతాయి.

**కర్కాటకం:** నిష్కారణమైన విమర్శలు,అపవాదులు చోటు చేసుకుంటాయి. దైవదర్శనం.

**సింహం:** నేడు వృత్తి, ఉద్యోగాల పరంగా అధికంగా శ్రమించి సానుకూల ఫలితాలనే సాధిస్తారు.

**కన్య:** ఎంతోకాలంగా కనుమరుగైన ఒకానొక ముఖ్యమైన ఆర్థిక పత్రం నేడు తిరిగి మీకు కనిపిస్తుంది.

**తుల:** విలువైనకాలాన్ని మీకు అనుకూలంగా మలచుకుంటారు. అలవాట్లలో మార్పులు చేస్తారు.

**వృశ్చికం:** క్రమశిక్షణాయుతమైన మీ పద్ధతుల వలన నేడు లాభపడతారు. ధనలాభం.

**ధనుస్సు:** మిత్రులకు మీ వంతు సహాయాన్ని అందజేస్తారు. రాజకీయాలు అమితంగా ఆకర్షిస్తాయి.

**మకరం:** ప్రతిఅధునాతన సాంకేతిక పరికరాలను ఉపయోగించు కొని లబ్ది పొందుతారు. వాహన యోగ సూచన.

**కుంభం:** వ్యాపారాలు మీ ప్రణాళికలు అంచనాల మేరకు అనుకూల దిశలో ఉంటాయి.

**మీనం:** ప్రజా సంబంధాలు అధికంగా కలిగినటువంటి వ్యాపారస్తులకు నేడు అనుకూలంగా ఉంది.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్



## షాహీఈద్గా మసీదు సర్వేపై స్టేకు సుప్రీం నిరాకరణ

**లక్నో, డిసెంబరు 15:** కృష్ణజన్మభూమి వివాదంలో షాహీ ఈద్గా మసీదు సర్వేను నిలిపివేయడానికి సుప్రీంకోర్టు నిరాకరించింది. ఈ కేసులో సాహీ ఈద్గా మసీదును సర్వే చేయడానికి అలహాబాద్ హైకోర్టు ఆమోదం తెలిపింది. ఈ ఆమోదాన్ని నిలిపివేయాలని పలువురు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఉత్తరప్రదేశ్ మధురలోని షాహీ ఈద్గా కాంప్లెక్స్ ప్రాథమిక సర్వేకు అలహాబాద్ హైకోర్టు అనుమతినిచ్చింది. కోర్టు పర్యవేక్షణలో ముగ్గురు సభ్యుల అడ్వకేట్ కమిషనర్‌ల బృందం సర్వే నిర్వహిస్తుందని నిర్దేశించింది. ఇందుకు తగిన విధివిధానాలను డిసెంబర్ 18న నిర్ణయిస్తామని స్పష్టం చేసింది. మధురలో దాదాపు 13.37 ఎకరాల భూమిలో ఉన్న శ్రీకృష్ణుని ఆలయాన్ని కూల్చివేసి మొఘల్ చక్రవర్తి ఔరంగజేబ్ షాహీ ఈద్గా మసీదును నిర్మించాడని హిందూ తరఫున పిటిషన్లు దాఖలయ్యాయి. ఈ స్థలాన్ని శ్రీకృష్ణ విరాజ్‌మాన్‌కు చెందినదిగా ప్రకటించాలని కోరుతున్నారు. మరోవైపు మసీదు ప్రాంతాన్ని కూల్చివేయవద్దని పిటిషన్లు దాఖలయ్యాయి.

# మాజీ డిఎస్‌పి నళినిని ఉద్యోగంలో చేర్చుకునే అవకాశాలను పరిశీలించండి

### డిజిపి రవిగుప్తాకు సిఎం రేవంత్‌రెడ్డి ఆదేశం

**హైదరాబాద్, డిసెంబరు 15, ప్రభాతవార్త:** తెలంగాణ ఉద్యమ సమయంలో రెండుసార్లు పోలీసు ఉద్యోగానికి రాజీనామా చేసిన అప్పటి డిఎస్‌పి నళినిని తిరిగి ఉద్యోగం లో చేర్చుకునే అవకాశం వుంటే పరిశీలించాలని సిఎం రేవంత్ రెడ్డి డిజిపి రవి గుప్తాను శుక్రవారం ఆదేశించారు. ఒకవేళ ఆమె పోలీసు ఉద్యోగానికి ఫిట్‌గా లేకుంటే అదే హోదాలో మరో శాఖలో ఉద్యోగం ఇచ్చే అవకాశాలను కూడా పరిశీలించాలని సిఎం ఆదేశించారు. ఉమ్మడి ఎపి హయాంలో 2010..11లో పోలీసు శాఖలో డిఎస్‌పిగా చేరిన వరంగల్‌కు చెందిన నళిని మొదట ఉమ్మడి మెదక్ జిల్లాలో ఉద్యోగంలో చేరారు. ఆ సమయంలో మెదక్ ఎస్‌పిగా కాంతారావు వున్నారు. ఆ సమయంలో విధి ని ర్వహణకు సంబంధించి ఆయనతో విభేధించి, తెలంగాణ ఉద్యమంలో చేరతానని రాజీనామా చేశారు. అయితే ఆ సమయంలో ఉన్నతాధికారులు ఆమెకు కౌన్సిలింగ్ ఇవ్వగా కొద్దిరోజులు మిన్నకుండి ఆ తరువాత రాజీనామా చేశారు. దీని తరువాత ఉమ్మడి ఎపికి సిఎంగా రోశయ్య వున్న సమయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ ం రోజున నళినికి తిరిగి పోలీసు శాఖలో డిఎస్‌పిగా ఉద్యోగం ఇచ్చారు. దీని తరువాత కొంతకాలం ఉద్యోగం చేసిన నళిని మళ్లీ రాజీనామా చేసి తెలంగాణ ఉద్యమంలో చేరడంతో పాటు అప్పట్లో వరంగల్‌లో జరిగిన శాసనసభ ఉప ఎన్నికల్లో ఇండిపెండెంట్‌గా పోటీచేసి ఓడిపోయారు. దీని తరువాత ఆమె ఏం చేస్తున్నారనేది ఎవరికి తెలియ రాలేదు. తాజాగా ఆమె సోషల్ మీడియాలో పోస్టింగ్ పెడుతూ తనను పోలీసు శాఖలో తిరిగి ఉద్యోగంలో చేరాలని పలువురు కోరుతున్నారని, అయితే తనకు అ ంత ఫిట్‌నెస్ ఇప్పుడు లేదని, ఈ నేపథ్యంలో తాను తిరిగి పోలీసు ఉద్యోగంలో చేరలేనని వెల్లడించారు. అయితే ఇదంతా సిఎం రేవంత్ రెడ్డి ఆదేశాలు వెలువడక ముం దు వెలుగులోకి వచ్చినవి. అయితే సిఎం ఆదేశాల తరువాత ఆమె నిర్ణయం ఏమిటన్నది చూడాల్సి వుంది.

# ఎపి అక్రమ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్‌లను అడ్డుకోండి

### కృష్ణా రివర్ మేనేజ్‌మెంట్ బోర్డుకు ఇఎన్‌సి మురళీధర్ లేఖ

**హైదరాబాద్, డిసెంబరు 15, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ కొత్తగా గాలేరునగరి సుజలస్రవంతి, హంద్రీనీవా సుజల స్రవంతి, తెలుగుగంగా ప్రాజెక్టులపై అనధికారికంగా చేపడుతున్న లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులను నియంత్రించాలని కృష్ణా నది యాజమాన్య బోర్డు చైర్మన్ కు తెలంగాణ నీటి పారుదలశాఖ ఇంజనీర్ ఇన్ చీఫ్ మురళీధర్ లేఖ రాశారు. అక్రమంగా నిర్వహించే ఈ ప్రాజెక్టులకు టెండర్ నోటిసులు కూడా విడుదల చేశారని అని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ కొత్త లిఫ్ట్ ఇరిగేషన్ పథకాన్ని నిలిపివేయాలని కృష్ణాబోర్డును తెలంగాణ కోరింది. గాలేరు నగరి సుజల స్రవంతి హంద్రీనీవా సుజల స్రవంతి అనుసంధానం చేసేందుకు ఉద్దేశించిన కొత్తలిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్‌తో తెలంగాణ హక్కులు కోల్పోవాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు. ఆ ప్రాజెక్టుల వల్ల జరిగే నీటి అక్రమ వినియోగం కూడా అంచనా వేయాలని ఆయన కోరారు. కడప జిల్లాలోని ఏడు మండలాల్లో ని 22186 ఎకరాలకు ఆయకట్టు అందించేందుకు కొత్త లిఫ్ట్ఇరిగేషన్ కు 2020లో పాలన పరమైన ఆమోదం తెలిపిందిని శుక్రవారం కెఆర్ఎంబి చైర్మన్ ఎంపి సింగ్‌కు రాసిన లేఖలో మరళీధర్ తెలిపారు. ఈ లిఫ్ట్ జలాలు మళ్ళించే దారిలో తాగునీటి వసతి కల్పించేందుకు 5036కోట్లు వ్యయం కొత్తగా మద్యతరహా ప్రాజెక్టుకు కూడా రూపకల్పన చేశారని ఆరోపిం చారు. జిఎన్ఎస్ఎస్, హెచ్ఎన్ఎస్ఎస్ రెండు శ్రీశైలం రిజర్వాయర్ నుంచి కృష్ణానది వరదనీటిపై ఆధారపడివున్నాయని మురళీధర్ పేర్కొన్నారు. జిఎన్ఎస్ఎస్, హెచ్ ఎన్ఎస్ఎస్ అనుసంధానం చేసి కొత్త లిఫ్ట్ఇరిగేషన్‌తో కృష్ణా బెసిన్ నుంచి పెన్నా బేసిన్‌కు నీటిని తరలించే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు.



శుక్రవారం అసెంబ్లీలో ప్రసంగించేందుకు గవర్నర్ తమిళిసైని తోడ్కొని వస్తున్న సిఎం రేవంత్‌రెడ్డి, శాసనసభా వ్యవహారాల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు

# తెలంగాణ ఆత్మను ఆవిష్కరించిన గవర్నర్ తమిళిసై

### కాళోజి కవితతో ప్రసంగం ఆరంభించి దాశరథి కవితతో ముగింపు

**హైదరాబాద్, డిసెంబరు 15, ప్రభాతవార్త :** తెలంగాణ శాసనసభలో శుక్రవారం గవర్నర్ ఉభయసభలను ఉద్దేశించి ప్రసంగిస్తూ తెలంగాణ కొత్త ప్రభుత్వ విధానాలు వెల్లడి చేయడంతోపాటు తెలంగాణ ప్రజారాశుల ఆత్మలను ఆవి ష్కరించేలా ప్రసంగించారు. ఆమె ప్రసంగం ప్రజాకవి నారాయణరావు కవిత మూడు కోట్ల మేటి ప్రజల గొంతొక్కటి కోరిక్కటి తెలంగాణ వెలసి నిలిచి ఫలించాలే భారతాన!" తో ప్రారంభమైంది. మానిఫెస్టోలో చెప్పిన అంశాలు మహాలక్ష్మీ, రైతుభరోసా, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు, యువ వికాసం, చేయూత వచ్చేవందరోజుల్లో నెరవేర్చే దిశలో కార్యాచరణ మొదలుపెడుతామని చెపుతూ "ప్రజాస్వామ్యం అనేది కేవలం ఒక ప్రభుత్వపాలనా రూపం మాత్రమే కాదు, వాస్తవానికి అది తోటి మానవుల పట్ల గౌరవాదరాలతో కూడిన ఒక వైఖరి" అంబేద్కర్ తాత్విక చింతను అమలుపరుస్తామని సభ సాక్షిగా ప్రజలకు స్పష్టం చేసినట్లుగా ఆమె ప్రసంగం ఆసక్తిని రేపింది. గత పదేళ్లుగా నిరాదరణకు గురైన ఉద్యమకారులకు స్వాంతన కలిగేలా చివరలో తెలంగాణ కోసం పోరాడిన అమరవీరులకు,గుర్తింపబడని పోరాటయోధులకు అంజలి ఘటిస్తూ స్వర్గీయ దాశరథి కవిత "ఆ చల్లని సముద్ర గర్భం.... దాచిన బడ బానలమెంతో.. ఆ నల్లని ఆకాశంలో.. కానరాని భాస్కరులెందరో.."తో ప్రసంగం ముగించారు.

# ఫ్రాన్స్‌మెరియో ప్రతినిధి బృందంతో మంత్రి శ్రీధర్‌బాబు భేటీ

**హైదరాబాద్, డిసెంబరు 15, ప్రభాతవార్త:** తెలంగాణ ఇన్ఫర్‌మేషన్ టెక్నోలోజి, ఎలక్ట్రానిక్, పరిశ్రమలు, వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఫ్రాన్స్ బృందంతో శుక్రవారం భేటి అయ్యారు. ఫ్రెంచ్ మెరియో సౌజన్యంతో సాయుధ దళాలకు కోసం అధునాతన గింబాల్ తయారు చేసే హెచ్‌సి రోబో టిక్స్ అనే కంపెనీ ప్రతినిధులు కలిసి వారి వారు ప్రారంభించే కొత్త కంపెనీకి చెందిన సాంకేతికను మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబుకు వివరించారు.

భారతదేశంలో నిర్మించే ప్రత్యేకమైన మొట్ట మొదటిప్రాజక్టు అన్ని రకాల మద్దతు కల్పి స్తామని మంత్రి శ్రీధర్‌బాబు ఫ్రెంచ్ కంపెనీ మెరియో నుంచి దాని సిఇవో రెమి ప్లెనెట్ నేతృత్వంలో బృందానికి హామి ఇచ్చారు. ఈ వారం రోజుల్లో రక్షణ మంత్రిత్వశాఖ ఉన్నతస్థాయి అధికారులతో కలుసుకొని అధునాత గింబల్స్ అభివృద్ధి ప్రణాళిక వివరించి



వారి అనుమతి కూడా స్వీకరించాలని శ్రీధర్‌బాబు వారికి సూచించారు.

ఇప్పటికే రక్షణమంత్రిత్వ శాఖ సీనియర్ అధికారులు ఏయిర్ ఫోర్స్ చీఫ్ పశ్చిమ నౌకాదళ కమాండ్ ఇండియన్ కోస్ట్‌గార్డ్‌లను సందర్శించామని వారి అనుమతి కూడా వస్తుందని హెచ్‌సి రోబోటిక్స్ బృందం సిఇఒ వెంకట్‌చుండి రాధాకిషోర్, నియోమిన్స్‌లాన్స్ అన్నారు.

# కాంగ్రెస్‌కు మల్లారెడ్డి అనుకూలం!

### తీన్మార్ మల్లన్నతో వ్యాఖ్యలు

**హైదరాబాద్, డిసెంబరు 15, ప్రభాతవార్త :** మాజీ మంత్రి మల్లారెడ్డి రూటే సెపరేట్.. నిన్నటి వరకు ఇద్దరు కూడా శత్రువులుగా ఉన్నారు. బిఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు తీన్మార్ మల్లన్న అంటే నిప్పులుగ్రక్కేవారు. కాంగ్రెస్ అధికారంలోని వచ్చిన తర్వాత ఆయన తీరులో పెద్దమార్పు వచ్చింది. శుక్రవారం శాసనసభ వాయిదా పడిన తర్వాత హౌస్ నుంచి మల్లారెడ్డి బయటకు వచ్చారు. అదే సమయంలో తీన్మార్ మల్లన్న అలియాస్ చింతపండు నవీన్ ఎదురుగా వచ్చారు. మల్లన్నను చూసిన మల్లారెడ్డి విష్ చేసి కౌగిలించుకున్నారు. ఆ తర్వాత మాటామాటా కలిపారు. ఈ సందర్భంగా వారి మధ్య ఆసక్తికర సంభాషణ జరిగింది. తీన్మార్ మల్లన్నను ఉద్దేశించి మల్లారెడ్డి మాట్లాడుతూ , నువ్వు మేడ్చల్ నుంచి పోటి చేసి ఉంటే బాగుండేది...ఎవ్వరం గెలిచినా మల్లన్నదే గెలుపయ్యేది. ఎన్నికలప్పుడే రాజకీయాలని, ఆ తర్వాత అందరం ఒక్కటేనని అన్నారు. ఇది సరేకానీ , శాసనసభలో కాంగ్రెస్‌కు మద్దతిస్తావా ? అని మల్లన్న అడగ్గా..ఓ..ఎందుకివ్వ ఇస్తా ...కచ్చితంగా మద్దతిస్తా అని మల్లారెడ్డి వ్యాఖ్యా నించి అక్కడున్న అందరిని కూడా నవ్వించారు. ఇంతకు ముందే చెప్పిన కదా? ఎన్నికల వరకే రాజకీయాలని అని అన్నారు.

## కీలక సూత్రధారి లలిత్‌ఝాకు ఏడురోజుల పోలీస్ కస్టడీ



**న్యూఢిల్లీ, డిసెంబరు 15:** పార్లమెంటులో భద్రతా వైఫల్యం సంఘటనకు సంబంధించి కీలక నిందితుడిగా భావి స్తున్న లలిత్‌ఝాను ఢిల్లీకోర్టు ఏడురోజుల పోలీస్ కస్టడీకి అనుమతించింది. ఈకేసులో ఇప్పటికే ఐదుగురు అరెస్టుకాగా లలిత్‌ఝాకూడా గురువారం రాత్రిపోలీసుల ముందు లొంగిపోయాడు. ఈ క్రమంలోనే పోలీసులు ఆతడిని ఢిల్లీకోర్టుముందు హాజరు పరిచారు. 15 రోజులు కస్టడీకి ఇవ్వాలని పోలీసులు కోరినా న్యాయమూర్తి ఏడురోజుల కస్టడీకి అనుమతించారు. లలిత్ ఈకేసులో ప్రధాన సూత్రధారి అని మొత్తంకుట్రను వెలికితీసేందుకు ఆతడిని ప్రశ్నించాల్సి ందని వాదించారు. అయినా కూడా కోర్టు ఏడురోజుల కస్టడీకే అనుమతించింది. ఈకేసులో పోలీసులు ఐపిసిలోని వివిధ సెక్షన్లతోపాటు చట్టవ్యతిరేక కార్యకలాపాల నిరోధక చట్టంపరిదిలోకేసులునమోదుచేసారు. నిందితుడిని అదనపు సెషన్స్ జడ్జిడ హారదీప్‌కౌర్ ముందు హాజరుపరిచారు. ఈ కేసులో మొత్తం కుట్రరచించింది కూడా లలిత్‌ఝాయే అని మరింతగా విచారణ చేయాల్సి ఉందన్నారు. నిందితులనుంచి మొత్తం మొబైల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

# పోలీసు శాఖలో నియామకాలు చేపట్టండి

### హోంగార్డుల ఖాళీలు భర్తీ చేయండి

### పోలీసు ఉన్నతాధికారులకు సిఎం రేవంత్‌రెడ్డి ఆదేశం

**హైదరాబాద్, డిసెంబరు 15, ప్రభాతవార్త:** రాష్ట్రంలో పోలీసు శాఖకు సంబంధించిన నియామకాలు వెంటనే చేబట్టాలని సిఎం రేవంత్ రెడ్డి ఉన్నతాధికారులను ఆదేశిం చారు. ఇదే సమయంలో చాలా ఏళ్లగా ఖాళీగా వున్న హోంగార్డుల ఉద్యోగాలను కూడా వెంటనే భర్తీ చేయాలని ఆయన పేర్కొన్నారు.

సచివాలయంలో శుక్రవారం నాడు జరిగిన ఉన్నతస్థాయి సమీక్షా సమావేశంలో సిఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. డిప్యూటీ మంత్రి బట్టి విక్రమార్గతో పాటు ఐటి మంత్రి శ్రీధర్‌బాబులతో పాటు డిజిపి రవిగుప్తా, నిఘా విభాగం అధిపతి శివధర్ రెడ్డి, పోలీసు నియామక మండలి చైర్మన్ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్న ఈ సమావేశంలో సిఎం రేవంత్ రెడ్డి మాట్లా డుతూ పోలీసు శాఖలో ఖాళీలను వెంటనే భర్తీ చేయాలని ఆదేశించారు. దీనికి సంబంధించిన ప్రక్రియను వెంటనే చేబట్టాలని ఆయన ఆదేశించారు. పోలీసు నియామ కాలు క్రమం తప్పకుండా జరగాలని, ఎక్కడా ఆలస్యం కావద్దని ఆయన ఆదేశించారు. రాష్ట్రంలో హోంగార్డుల ఖాళీలు చాలా వున్నాయని తనకు సమాచారం అందింద ని, వీటిని వెంటనే జిల్లాల వారిగా పారదర్శకంగా భర్తీ చేయాలని సిఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన కాలం నుంచి ఇప్పటి వరకు జరిగిన పోలీసు భర్తీలకు సంబంధించి తనకు పూర్తి వివరాలతో కూడిన నివేదికను తనకు వెంటనే ఇవ్వాలని ఆయన ఆదేశించారు.

# పామాయిల్ పరిశ్రమకు రూ.1,050 కోట్ల ఫైలుపై తొలి సంతకం



సచివాలయంలో శుక్రవారం వ్యవసాయ మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తుమ్మల నాగేశ్వరరావు

### వ్యవసాయ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన తుమ్మల

**హైదరాబాద్, డిసెంబరు 15, ప్రభాతవార్త:** వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, టెక్స్టైల్స్ మంత్రిగా తుమ్మల నాగేశ్వరావు బాధ్యతలు చేపట్టారు. సచివాలయంలో శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం మూడు దస్త్రాలపై సంతకాలు చేశారు. రాష్ట్రంలో 1,050 కోట్ల రూపాయలతో 5 పామాయిల్ పరిశ్రమలు స్థాపించే ఫైలు పై తొలి సంతకం చేశారు. తదుపరి రాష్ట్రంలోని 110 రైతు వేదికల్లోన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించే సాంకేతిక పరిజ్ఞానానికి 4.07 కోట్ల రూపాయల ఫైలు, సహకార సంఘాల్లో కంప్యూటీకరణకు సంబంధించిన ఫైలుపై సంతకాలు చేశారు. ఈ సందర్భంగా అధికారులతో మాట్లాడుతూ పామాయిల్‌న సాగు విస్తరణకు వీలుగా వచ్చే ఐదేళ్లలో ఏడాదికి ఒకటి చొప్పున 5 పామాయిల్ పరిశ్రమలను నెలకొల్పుతామన్నారు. ఫలితంగా రైతులకు దక్కాల్సిన సొమ్ము చెల్లింపులు త్వరితగతిన పూర్తవుతాయని తెలిపారు. దీర్ఘకాలిక పంటగా రైతులకు స్థిరమైన ఆదాయం ఇవ్వడంతో పాటు ప్రకృతి వైపరీత్యాలు, తెగుళ్లను తగ్గించడం వంటివి ఈ పంట సాగులోనే సాధ్యమవుతుందని చెప్పారు. 2023-24 నుండి ఏటా 40 వేల ఎకరాల విస్తీర్ణం పెంచేలా ప్రణాళిక సిద్ధం చేసినట్లు వెల్లడించారు. అలాగే రైతు వేదికల ద్వారా పంటల సాగులో ఆధునిక పద్ధతులపై శాస్త్రవేత్తలతో రైతులకు అవగాహన కల్పిస్తామని పేర్కొన్నారు. సహకార వ్యవస్థలో పారదర్శక పాలన అందించేందుకు సహకార సంఘాలు, సంబంధిత శాఖ కార్యాలయాలను కంప్యూటీకరణ చేస్తామని చెప్పారు. తదుపరి పట్టు పరిశ్రమ శాఖకు సంబంధించి కారుణ్య నియామకం కింద ఉద్యోం కల్పిస్తూ అశిష్‌కుమార్‌కు ఉత్తర్వులు అందచేశారు.

# జగన్ ఆస్తుల కేసులో అన్నీ కలిపి విచారిస్తాం: హైకోర్టు

### విచారణ మూడు నెలలు వాయిదా

**హైదరాబాద్, డిసెంబరు 15, ప్రభాతవార్త :** అక్రమాస్తులకు సంబంధించి ఎపి సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డిపై నమోదైన కేసులతోపాటు మాజీ ఎంపి హరి రామజోగయ్య దాఖలు చేసిన పిల్‌ను కూడా కలిపి విచారించాలని తెలంగాణ హైకోర్టు నిర్ణయించింది. ఈ మేరకు రిజిస్ట్రీని ఆదేశించింది. తదుపరి విచా రణను 3 నెలలు వాయిదా వేసింది. ప్రజాప్రతినిధులపై నమోదైన కేసు లను త్వరితగతిన విచారించాలని సుప్రింకోర్టు జారీ చేసిన ఉత్తర్వుల మేరకు జగన్‌పై నమోదైన కేసులను శాసనసభ ఎన్నికలలోపు విచారణ పూర్తి చేయాలని హరిరామజోగయ్య దాఖలు చేసిన ప్రజాప్రయోజన వ్యాజ్యం (పిల్) ను శుక్రవారం హైకోర్టు మరోమారు విచారించింది. జగన్‌పై ఇప్పటికే 20 డిశ్చార్జ్ పిటిషన్లు దాఖలయ్యాయని, విచారణను తొందరగా పూర్తి చేయాలని పిటిషనర్ తరపు న్యాయవాది కోర్టుకు నివేదించారు. నవంబర్ 8న జరిగిన విచా రణ సందర్భంగా ఇచ్చిన ఆదేశాల మేరకు జగన్, సిబిఐకి నోటిసులు జారీ అయ్యాయని, మిగతా ప్రతివాదులకు నోటిసులు జారీ కాలేదని కోర్టు దృష్టికి తెచ్చారు. వాదనలు విన్న న్యాయస్థానం మిగతా ప్రతివాదులకు కూడా నోటిసులు జారీ చేయాలని ఆదేశించింది. తదుపరి విచారణను వాయిదా వేసింది.

# పండుగ స్పెషల్ బస్సుల్లోనూ మహిళలకు ఉచిత ప్రయాణం?

### అమలులోకి వచ్చిన జీరో టికెట్ విధానం

**హైదరాబాద్, డిసెంబరు 15, ప్రభాతవార్త :** కాంగ్రెస్ ప్రభుత్వ ఎన్నికల హామీ అయిన మహాలక్ష్మి పథకంలో భాగంగా మహిళలకు ఉచితంగా ప్రయాణించే అవకాశం కల్పిస్తున్న ఆర్టీసీ మరో శుభవార్త చెప్పనున్నట్లు సమాచారం. రానున్న పండుగల సమయంలో ఆర్టీసీ నడిపే ప్రత్యేక బస్సుల్లో సైతం మహాలక్ష్మి పథకాన్ని అమలు చేయనున్నట్లు తెలిసింది. టీఎస్ఆర్టీసీ గత కొన్ని ఏళ్లుగా పండుగల సమయాల్లో రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యేక బస్సులను నడుపుతోంది. ఈ బస్సుల ద్వారా సంస్థకు ఆదాయం కూడా భారీగానే సమకూరుతోంది.

అయితే, తాజాగా రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఈనెల 9 నుంచి ఉచిత ప్రయాణాన్ని కల్పించింది. శుక్రవారం నుంచి బస్సులో ప్రయా ణించే ప్రతీ మహిళకూ ఏదేని గుర్తింపు కార్డు చూపిస్తే జీరో టికెట్ జారీ చేయడం ప్రారంభమైంది. ఇందుకోసం మహిళలు తమ వెంట గుర్తింపు కార్డులు తీసుకురావాలని సంస్థ ఎండీ సజ్జన్నార్ సూచిం చారు. గుర్తింపు కార్డును కండక్టర్లకు చూపించఇ జీరో టికెట్‌ను తీసుకోవాలని పేర్కొన్నారు. టికెట్లు జారీ చేసే యంత్రాల్లో ప్రత్యేక సాఫ్ట్‌వేర్‌ను అమలు చేశామనీ, కుషాయిడూడ, మిథాని డిపోల్లో ప్రయోగాత్మకంగా ప్రారంభించి అది విజయవంతం కావడంతో రాష్ట్రవ్యాప్తంగా అన్ని బస్సుల్లో అమల్లోకి తీసుకొచ్చినట్లు వెల్లడించారు.

# స్థానిక కౌన్సిల్ సమావేశంలో హ్యాండ్‌గ్రెనేడ్లు విసిరిన కౌన్సిలర్

### 26 మందికి గాయాలు.. ఒకరి పరిస్థితి విషమం



**క్కీవ్, డిసెంబరు 15:** ఉక్రెయిన్‌లో గ్రామ కౌన్సిలర్ స్థాయి నాయకుడు హ్యాండ్‌గ్రేనేడ్‌లను విసరడంతో 26 మంది గాయపడ్డారు. స్థానికంగా ఏర్పాటు చేసిన సమావేశంలోనే కౌన్సిలర్ గ్రేనేడ్లను వారిపైకి విసిరాడని తేలింది. శుక్రవారం ఉదయం పశ్చిమ ఉక్రెయిన్‌లోని కెరెటెస్కీ గ్రామ మండలి సమా వేశంలో ఈ సంఘటన చోటుచేసుకుంది. కాగా టెలిగ్రామ్ ఛానల్‌లో ఈఘటన వైరల్ కావడంతో ఉక్రెయిన్ మొత్తం ఆందోళనకు గుర యింది. కౌన్సిల్ సమావేశంలో వాడివేడి వాదనలు కొనసాగ డంతో కోపోద్రిక్తుడయిన కౌన్సి లర్ ఈ దురాగతానికి పాల్ప డినట్లు ప్రాథమికంగా తేలింది. తన జేబుల్లోనుంచి మూడు గ్రేనేడ్లను తీసి వాటి సేఫ్టీ పిన్‌లను తొలగించి సమావేశం జరుగుతున్న ప్రాంతంలో నేలపైఉకి వదిలాడని తేలింది. ఆతర్వాత అవి పేలి మొత్తం సమావేశం రసాభాసగా మారింది. మొత్తం 26 మంది గాయపడగా వారిలో ఆరుగురిపరిస్థితి విషమంగా ఉంది. రష్యాతో యుద్ధం కారణంగా ఉక్రెయిన్‌లో ప్రజలకు స్వేచ్ఛగానే ఆయుధాలు లభిస్తున్నాయి.

# సిపిఎం సానుభూతిపరులు సైతం ఓటేయలేదు!

### లోపాలను సమీక్షించి పార్టీని పటిష్టం చేసుకుంటాం

### నిర్మాణాత్మక ప్రతిపక్షంగా ఉంటాం

### రెండు రోజులపాటు జరిగిన రాష్ట్ర కమిటీ సమావేశాల్లో రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం

**హైదరాబాద్, డిసెంబరు 15, ప్రభాతవార్త :** రాష్ట్రంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో సీపీఎం పార్టీకి తమ సానుభూతిపరులు, అభిమానులు ఎవరూ ఓటేయలేదని తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం తెలిపారు. పార్టీ రాష్ట్ర కమిటీ సమా వేశాలు ఈ నెల 13, 14 తేదిల్లో చెరుపల్లి సీతారాములు అధ్యక్షతన పార్టీ రాష్ట్ర కార్యాలయం ఎంబీ భవన్‌లో జరిగాయని శుక్రవారం తనను కలిసిన విలేకరులతో తమ్మినేని చెప్పారు. సమా వేశంలో పొలిట్‌బ్యూరో సభ్యులు విజయరాఘవన్, బీవీ రాఘవులు పాల్గొన్నారు. అసెంబ్లీ ఎన్నికలు, పార్టీ అనుసరించిన ఎత్తుగడలు, ఫలితాలపై సమీక్షించినట్టు తెలిపారు. తమ ఎత్తుగడలు సంతృప్తికరంగా ఉన్నాయన్నారు. పోటీచేసిన 19 స్థానాల్లో తాము గెలుస్తామని భావించకపోయినా ఓట్లు తక్కువ రావడం ప్రధాన లోపంగా పార్టీ గుర్తించిందని తెలిపారు. బీఆర్ఎస్, కాంగ్రెస్‌తో సీట్ల సర్దుబాటు నిర్ణయం కాలయాపన కావడం, చివరి నిమిషయంలో పొత్తు సాధ్యం కాకపోవడంతో ఒంటరిగా పోటీ చేయాల్సి వచ్చిందని చెప్పారు. పోటీకి సన్నద్ధం కావడానికి సమయం సరిపోలేదన్నారు. ఎన్నికల్లో ప్రధానంగా కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య పోటీగానే ప్రజలు భావించారని తెలిపారు. సీపీఎం పట్ల అభిమానం ఉన్న వారు ఊడా ఓటేయలేదని.. కేవలం కుటుంబాలే ఓటేశాయి తప్ప సంప్రదాయంగా వేసే అభిమానులు కూడా ఈసారి ఓటేయలేదని వివరించారు. దాంతో సీపీఎం ఓటింగ్ పడిపోయిందన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుంచి ఒంటరిగానే పోటీ చేస్తున్నామన్నారు. పార్టీ కమిటీలు, శాఖలు, కార్యకర్తలు గణనీయంగా లోపాలు జరిగాయని, పార్టీ నుంచి దూరమైన సంఘటనలు వివిధ జిల్లాల్లో సంభవించిందని తెలిపారు. ఈ లోపాలను సమీక్షించుకుని భవిష్యత్తులో పార్టీని పటిష్టం చేయడానికి అవసరమైన నిర్ణయాలు చేశామని తెలిపారు. గత ఎన్నికలతో పోల్చితే బీజేపీకి ఓట్లు, సీట్లు రెట్టింపు అయ్యాయని, అది ఒక ప్రమాదకర సంకేతమని చెప్పారు. రాష్ట్రంలో మతోన్మాద శక్తులు బలపడడటానికి ఇది సంకేతంగా ఉందన్నారు. లౌకికశక్తులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. రాబోయే కాలంలో తమ పార్టీ ఆ దిశగా చొరవ చూపుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన మొదటి వారంలోనే రెండు గ్యారంటీలను అమలు చేయడం శుభపరిణామమని అన్నారు. ఎన్నికల ఫలితాలు వచ్చిన తరువాత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కి గాయం కావడం, తుంటి ఎముక విరగడం, ఆపరేషన్ జరగడం బాధాకరమని తమ్మినేని వీరభద్రం అన్నారు. ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఇటీవల సంభవించిన అకాల మర్షాలకు పంటలు దెబ్బతిని రైతులు నష్టపోయారని.. వారిని ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.


**The Singareni Collieries Company Limited**
(A Government Company)
Regd. Office: KOTHAGUDEM- 507101, Telangana.
**E-PROCUREMENT TENDER NOTICE**

Tenders have been published for the following Services/Material Procurement through e-procurement platform. For details, please visit https://tender.telangana.gov.in-or-https://www.scclmines.com

| NIT/Enquiry No. - Description / Subject - Last date and time for Submission of bid(s). |
|---|
| **E1523O0264-** Procurement of 6 Nos.265KW / 350HP Submersible pump set complete along with Erection, Commissioning & CMC for 5 years after warranty - 19-12-2023 - 17:00 Hrs. |
| **E0823O0249-** Procurement of Coal and Stone Drill Rods on RC Basis for a period of two years - 19-12-2023 - 17:00 Hrs. |
| **E1423O0239-** Loading, Transportation and delivering of POB from POB Yards of OB processing plant, Bhupalpalli to KTK-1, KTK-5 & KTK-6 UG mines sand stowing Bunkers of Bhupalpalli Area for a period of 2 years - 20-12-2023 - 15:00 Hrs. **GM (MP)** |
| **NIT/Enquiry No. - Description / Subject / Estimated Contract Value - Last date and time.** |
| **CRP/CVL/KGM/TN-63/2023-24, dt.08.12.2023-** Construction of 1000 KL capacity RCC Elevated Water Storage Reservoir at Rudrampur, Kothagudem Area, Bhadradri Kothagudem District, Telangana State. Rs. 1,99,20,000/- - 27.12.2023 - 04.30 P.M. |
| **CRP/CVL/BHP/TN-64/2023-24, dt.08.12.2023-** Construction of Steel retaining wall, foundation beds for feeder breakers including connecting gantry and 100T bunker at KTKOC-III, BHP Area, Jayashankar Bhupalpally Dist., Telangana State. Rs. 2,26,26,507/- - 22.12.2023 - 04.30 P.M. **GM (Civil)** |
| **CW/STPP/E-06/T-10(3rd call)/2023-24, Date: 06.12.2023-** Construction of 29 nos. Rain water harvesting structures with Borewells at STPP, Jaipur (V&M), Mancherial District, Telangana State. Rs. 35,40,230 - 20.12.2023- 04.30 P.M. **AGM (Civil)/STPP** |
| **RG.I/CVL/ET-115(28)/ 2023-24, Dt. 06-12-2023-** M & R and Renovation works to old Singareni primary school building at Thilaknagar- sector-II for establishment of skill Development training center at RG.I area, GDK. **(Defect liability period two years) ("Invited under earmarked work - for SC Community Contractors only").** Rs. 47,25,165/- - 27-12-2023- 04.00 P.M. **GM (RG-I)** |
| **CW/RD/e-58/2023-24-** Maintenance and allied Jobs of 3 incline filter beds for a period of 2 years i.e., 2023-24 and 2024-25 at Kothagudem area, Bhadradri Kothagudem Dist., TS ("invited under earmarked work - SCCL Registered contractors belongs to SC community only are eligible to participate"). Rs. 39,46,301/- - 20.12.2023- 04.30 P.M. **GM (KGM)** |
| PR/2023-24/ADVT/MP/CVL/STPP/RGI/KGM/65 |
| **DIPR.No.8690-PP/CL/Advt/1/2023-24, Dt: 15.12.2023** |

వార్త

ఒక మనిషిని అతని శత్రువులను బట్టి మాత్రమే కాక స్నేహితులను బట్టి కూడా నిర్ణయించాలి.

-జోసెఫ్ కన్రాడ్

# వరదనీటికి దారేది?

దేశంలో నగరాలు,పట్టణాలు సుందరీకరణకోసం యేటా వేలాది కోట్లరూపాయలు వెచ్చిస్తున్నా శక్తివంచన లేకుండా పాలకులు కృషి చేస్తున్నా ప్రకృతి చేస్తున్న బీభత్సంతో ఆశించిన లక్ష్యాలను చేరుకోలేకపోతున్నది.ప్రకృతిసహాయ నిరాకరణ,కొందరు అధికారులు,దళారుల అవినీతి, నిర్లక్ష్యం, ఆశ్రితపక్షపాతంతో నగరాలు, పట్టణాలు చివరకు కొన్ని గ్రామాలకు కూడా ముంపు నుండి కోలుకోలేకపోతున్నాయి.వాతావరణంలో ఇటీవల చోటుచేసుకుంటున్న మార్పుల కారణంగా ఒకేసారి కుండపోతవర్షాలు ఒకే ప్రాంతంలో కురియడంతో పరిస్థితి విషమిస్తున్నది. దేశంలోకానీ ఆ మాటకొస్తే ప్రపంచ వ్యాప్తంగా కూడా కోట్లాది మంది ముంపునకు గురై నిరాశ్రయులవుతున్నారు. ప్రపంచంలో రకరకాల కారణాలతో సొంత ఊరు, ఇల్లు వాకిళ్లను వదిలి సురక్షిత ప్రాంతాలకు తరలిపోయేవారి సంఖ్యరెండుకోట్ల పదిహేను లక్షలకు చేరుకున్నదని ఐక్యరాజ్యసమితి శరణార్థుల సంఘం ఇటీవల అంచనా వేసింది. మరొకపక్క మరో ఆరేళ్లలో నిర్వాసితులసంఖ్య ఇరవైఆరు కోట్లకు చేరుకుంటుందని ప్రపంచబ్యాంకు హెచ్చరిస్తున్నది. ఇక భారత్‌లోఎన్నో నగరాలు ముంపును తప్పించుకోలేకపోతున్నాయి. మొన్న చెన్నై నగరం కూడా మిచౌంగ్ తుఫాన్ సృష్టించిన బీభత్సం నుండి నేటికీ కోలుకోలేకపోతున్నది. లోతట్టు ప్రాంతాలు పూర్తిగా జలమయ్యాయి. రహదారులు కాల్వలను తలపించాయి.పలు చోట్ల ఇళ్లల్లోకి వరదనీరు చేయడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. చెన్నై నగరంతోపాటు పొరుగునున్న కాంచీపురం, చెంగల్‌పట్టు, తిరువళూర్ సహాఅనేక ప్రాంతాలు వరద తీవ్రతను ఎదుర్కొన్నాయి.ఆంధ్రప్రదేశ్ కూడా ఈ తుఫాన్‌తో అతలాకుతలం అయింది. వరదలు, తుఫాన్‌లు లాంటివి ప్రకృతి విపత్తులు సంభవించినప్పుడు వ్యవసాయరంగానికి జరుగుతున్న అపారనష్టాన్ని అటుంచి నగరాలు కూడాముంపునకు గురై వణికిపోతున్నాయి. విశ్వనగరంగా తీర్చిదిద్దాలని చేస్తున్న ప్రకటనలకు ఈబీభత్సాలు సవాలుగా మారుతున్నాయి. నగరీకరణ పెరుగుతుండడం, పల్లెల నుంచి పట్టణాలకు, నగరాలకు పెద్దఎత్తున జీవనోపాధి కోసం వలసలు పెరగడంతో ఒకపక్క ప్రణాళిక అంటూ ఏదీ లేకుండా విస్తరించిపోతున్నాయి. 1991లో భారత్‌లో దాదాపు మూడువేల ఏడువందల అరవై పట్టణాలకుపైగా ఉండగా, 2011 నాటికి అవి ఎనిమిదివేలకు చేరుకున్నది. ఇప్పుడది పదివేలకు చేరువలో ఉన్నట్టు చెబుతున్నారు. మరో మూడు దశాబ్దాల్లో దేశజనాభాలో సగానికిపైగా ప్రజలు నగరాలకు, పట్టణాలకు చేరుకుంటారని అంచనా వేస్తున్నారు. ప్రణాళిక అంటూ ఏదీలేకుండా విస్తరించిపోతున్నాయి. అయితే వలసవస్తున్న జనాభాకు అనుగుణంగా అవసరాలకు తగ్గట్టుగా పాలకులు పట్టణాలను విస్తరించలేకపోతున్నారు. మురికివాడల నిర్మూలన కార్యక్రమం పెద్దఎత్తున జరుగుతున్నా అంతకు రెట్టింపుస్థాయిలో మురికివాడలు పుట్టుకొస్తున్నాయి.మొత్తం మీదయేటా సంభవించే రకరకాల విపత్తుల్లో దేశం దాదాపు ఎనభైవేల కోట్ల రూపాయలకుపైగా నష్టాన్ని భరించాల్సి వస్తున్నది. అందులో వరదల వల్ల జరుగుతున్న నష్టమే అరవైవేల కోట్లకుపైగా ఉండవచ్చునని అంచనా వేస్తున్నారు. గత పదిహేనేళ్లుగా పడుతున్న వర్షాలు,వరదలు పరిశీలిస్తేఢిల్లీ, చెన్నై, బెంగళూరు,ముంబయి, హైదరాబాద్‌తోసహా ఎన్నో వందలాది నగరాలు, పట్టణాలు ముంపునకు గురయ్యాయి. జనజీవనం స్తంభించిపోతున్నది. రవాణాకు తీవ్ర అంతరాయం కలుగుతున్నది. అన్నింటికంటే ముఖ్యంగా నగరాల్లో, పట్టణాల్లో ఉన్న చిన్ననీటి వనరులన్నీ ఆక్రమణలకు గురై అక్కడ కాలనీలు వెలియడంతో ఇళ్లల్లో వరద నీరు చేరి ప్రజలు తలదాచుకోవడానికి లేని పరిస్థితులు ఏర్పడుతున్నాయి.దేశవ్యాప్తంగా పరిశీలిస్తే ఇలావేలసంఖ్యలో చిన్ననీటి వనరులు కనుమరుగైపోతున్నాయి. చెరువులు, కుంటలే కాదు అనుబంధంగా ఉన్న నాలాలు దురాక్రమణకు గురికావడం సమస్యను మరింత పెంచుతున్నది. పరిరక్షణకు కమిటీలను నియమించుకున్నా అవి కాగితాలకే పరిమితమైపోతున్నాయి. ఒక్క హైదరాబాద్ నగరంలో నాలుగువందలకుపైగా ఆక్రమణలకు గురయ్యాయని అధికార రికార్డులే వెల్లడిస్తున్నాయి.ముఖ్యంగానాలాలను ఆక్రమించుకొని ఏకంగా భవనాలు నిర్మించుకోవడంతో ఆ కాల్వల ద్వారా వెళ్లాల్సి ననీటికి దారిలేక ఇళ్లల్లోకి ప్రవేశిస్తున్నాయి. ఆక్రమణలను తొలగించేందుకు తరచుగా ప్రయత్నాలు చేస్తున్నా రాజకీయ ఒత్తిడిలతో అర్థాంతరంగా ఆగిపోతున్నాయి. ఈ నీటిముంపును పరిష్కరించేందుకు కోట్లాది రూపాయల వ్యయంతో ఏనాడో ప్రారంభించిన నిర్మాణాలు ఇప్పటికీ పూర్తి కాలేదు. పట్టణాలు, నగరాలకు పెనుసవాలుగా మారుతున్న ఈ వరద నష్టాలను అరికట్టేందుకు ప్రభుత్వం వద్ద కూడా సమగ్రమైన, స్పష్టమైన ప్రణాళిక లేదని చెప్పొచ్చు. వరదలు వచ్చినప్పుడు ఏదో తాత్కాలిక సహాయ కార్యక్రమాలతో చేతులు దులుపుకుంటున్నారు. అందుకే యేడాదియేడాదికి వరదకష్టాలు పెరిగిపోతున్నాయి. రోడ్లమీదనే కాదు రైళ్లు, రైలుపట్టాలు, విమానాశ్రయాల్లోనూ నీరు నిలిచి రవాణా వ్యవస్థను అస్తవ్యస్తం చేస్తున్నాయి. విద్యుత్ టెలికామ్ వ్యవస్థలకు తీవ్ర అంతరాయం కలుగుతున్నది. నగరాలను ముంపు నుంచి కాపాడేందుకు కేంద్ర ప్రభుత్వం నెలకొల్పిన జాతీయ ప్రకృతి విపత్తుల శీఘ్ర స్పందన సంస్థ (ఎన్‌డీఆర్ఎఫ్) వరద ప్రాంతాల్లో ప్రజలను కాపాడేందుకు కృషి చేస్తున్నది. ప్రాణనష్టాన్ని తగ్గించగలిగినా ఆస్తి నష్టం అపారంగా పెరిగిపోతున్నది. చట్టాలు, నిబంధనలతో సరిపెట్టకుండా ప్రజలు, రాజకీయ పార్టీలు స్వచ్ఛంద సంస్థలు అందరు కలిసి పరిష్కారంవైపు అడుగులువేస్తే వరదనీరు, మురికినీటికి దారి దొరుకుతుంది.

ప్రపంచంలో రెండు రకాల మనుషులున్నారు. పనిచేసేవాళ్లు, గొప్పలు చెప్పుకునే వాళ్లు. మొదటి తరహాలో ఉండటమే నయం. అక్కడ పోటీ తక్కువ.



మోతీలాల్ నెహ్రూ

నీ మనస్సును గొప్ప ఆలోచనలతో నింపు. వీరోచితంగా ఆలోచిస్తే వీరుడవవుతావు.



బెంజమిన్ డిజ్రాయిలీ

# ప్రజావాక్కు



## విద్యాశాఖ తప్పటడుగులు

తెలంగాణలో విద్యా ప్రమాణాలు పెంచడానికి ఎఫ్ఎల్ఎన్, ఉన్నతి, లక్ష్య అనే కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. వీటిఅమలు, పర్యవేక్షణలో పాఠశాలస్థాయిలో ప్రధానోపాధ్యాయులు,మండలస్థాయిలో ఎంఈవో, ఉన్నత పాఠశాలలో గెజిటెడ్ హెడ్‌మాస్టర్ ముఖ్యపాత్ర వహిస్తారు. వీరిపైన డిప్యూటీ డీఈవో,డీఈవో,ఆర్‌జెడి ఇలా అధికార క్రమం ఉంటుంది. ఇలా పర్యవేక్షక అధికారులను కాదని వేరే పాఠశాలల ఉపాధ్యాయులతో, ఉపాధ్యాయులను పర్యవేక్షించడం వ్యతిరేకం కూడా. ఇప్పటికైనా విద్యాశాఖ అధికారులు ఉపాధ్యాయులతో వేసిన పర్యవేక్షక కమిటీలను రద్దు చేసి గెజిటెడ్ హెడ్‌మాస్టర్, ఎంఈవో, డిప్యూటీ డీఈవో లాంటి పోస్టులను భర్తీ చేయాలి. ఖాళీ పోస్టులను ఎప్పటికప్పుడు భర్తీచేస్తేనే విద్యాశాఖ అభివృద్ధి చెందుతుంది. నాణ్యమైన విద్య అందుబాటులోకి వస్తుంది.

-విజయ భాస్కర్, కాజీపేట, హన్మకొండ జిల్లా

## ప్రజల సంక్షేమమే ముఖ్యం

ఏ పార్టీ వచ్చినా ప్రజల అభివృద్ధే ధ్యేయంగా పనిచేయాలి. పార్టీలు వ్యక్తిగతం వేరు, ప్రజల సంక్షేమం వేరు. చదివేశక్తి ఉన్నా డబ్బు లేక కొందరు చదవలేరు. వ్యాధి ముదురుతున్నా, డబ్బులు లేక చికిత్స లేక మరణిస్తున్నవారెందరో. అలాగే నిరుద్యోగం,పేదరికం,వ్యాధులు, నిరక్షరాస్యత ఇలా సవాలక్ష సమస్యలపై పోరు సాగించాలి. ప్రజలను కులాల వారీగా విభజించి, పాలించడం అన్యాయం. ప్రజలకు ఉన్నవాడు, లేనివాడు పేరున విభజించి, ఉన్నవాడికి సహాయ నిరాకరణ, లేనివాడికి సహాయం ఇలా చేస్తే భారతావని ఇప్పటికే అభివృద్ధి చెందేది. కొత్త పాలకులు అయినా పాత విధానాలు వీడి కొత్త విధానాలతో పాలన చేసి రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలి.

-వి.కనకమ్మ, విశాఖజిల్లా

## జయ జయహే తెలంగాణ

తెలంగాణ ఉద్యమ సమయంలో ముక్కోటి గొంతుకలు ఒక్కటై పాడిన గీతం జయజయహే తెలంగాణ. అందెశ్రీ గారురాసిన ఈ గీతం రాష్ట్ర గీతం కావాలని తెలంగాణ ప్రజలందరి కోరిక. రాష్ట్ర ప్రభుత్వం ఈ గీతాన్ని రాష్ట్ర గీతంగా అధికారికంగా ప్రకటించాలి.

-రంగు శశిగౌడ్, సిద్దిపేట

## ఉచితాలతో సోమరిపోతులు

నేటిరాజకీయ నేతలు ఉచితమంత్రం జపిస్తున్నాయి. ప్రజలను బద్ధకస్తులుగా తయారుచేస్తున్నారు.అందరూ ఒకేలాగ ఉండరు. వారికి తెలిసిన విద్యతో బతకాలి. ఉచిత వైద్యం, ఉచిత విద్య, ఉచిత ప్రయాణం, ఉచిత భోజనం ఇలాంటి ఉచితం ఇస్తే ఎవ్వరూ కష్టపడి పనిచేయరు. అలా పనిచేయని దేశాల అభివృద్ధి కుంటుపడుతుంది. బాగా చదువుకున్న యువతీయువకులకు పోటీ పరీక్షలు నిర్వహించి ఉద్యోగాలు ఇవ్వాలి. అలాగే మిగతా వాళ్లకి స్వయం ఉపాధి కల్పించాలి. వారికి ఐదు లక్షల వరకూ వడ్డీలేని రుసుం ఇవ్వాలి. సబ్సిడీ 50శాతం ఇవ్వాలి. అలాగే వ్యవసాయదారులకు పది లక్షల వరకు వడ్డీలేని రుణాలు, 30శాతం సబ్సిడీ ఇవ్వాలి. పేద విద్యార్థులకు ఉచిత విద్య, పేదరోగులకు ఉచిత వైద్యం ఇవ్వాలి.ఆదాయం ఉన్నవాళ్లు ప్రభుత్వ పథకాలు వదులుకోవాలి.

-ఇ.సుందర్‌రావు, విశాఖపట్నం

## పాలకులు గుర్తించాలి

పాలన నచ్చకపోతే పాతవారిని మార్చేయడం,కొత్తవారిని ఎన్నుకోవటం సర్వసాధారణం. ప్రజాస్వామిక వ్యవస్థలో ప్రజలే న్యాయనిర్ణేతలు. ఓటుహక్కే వారి చేతిలోని శక్తివంతమైన ఆయుధం. ఈ విషయం పాలకులు గుర్తించాలి.ప్రజలకు మేలు చేసేవిధంగా పాలన చేయాలి.

మా.శ్రీ.రాజు, పాల్వంచ

## చారిత్రక సంబంధాల బలోపేతం

జి20లోకి ఆఫ్రికన్ యూనియన్‌ని ఆహ్వానించి మూడో ప్రపంచ దేశాలపెద్దన్నగా భారత్ అవతరించింది.యాభై ఐదు దేశాల ఈ ఆఫ్రికన్ యూనియన్ చరిత్రలో గొప్ప ముందడుగు పడింది. ఆకలి చావులు కటిక పేదరికం అస్థిర ప్రభుత్వాలు ఉండి నిరంతరం ఏదో ఒక సమస్యతో బాధపడే ఆఫ్రికా జట్టుకు ఇది కొత్త ఊపిరి ఊదింది అనడంలో ఎటువంటి సందేహం లేదు. ఇటు భారత్ యూరప్ ఆఫ్రికా దేశాలను కలుపుతూ నిర్మించనున్న కారిడార్ ద్వారా ఆఫ్రికాను కూడా అభివృద్ధిలో భాగం చేయొచ్చు.అంతేకాదు అవసరం అయితే నైరోబి చైనా ఉచ్చులో చిక్కుకోకుండా ఇండియా, ఆఫ్రికాకు కూడా ఏకానోమిక్ కారిడార్‌ని నిర్మించి భారత్ ఆఫ్రికా దేశాల మధ్య ఉన్న చారిత్రక సంబంధాలను బలోపేతం చేసుకోవాలి. ఇక్కడ మహాత్మగాంధీ నెల్సన్ మండేలామధ్య ఉన్న అనుబంధం గమనించదగ్గ విషయమే.

-భారత అవినాష్, జనగామ జిల్లా

**ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# నిద్రావస్థలో భద్రతా వ్యవస్థలు

**నిఘా వ్యవస్థలో రాజకీయ జోక్యం పెరగడం వల్లనే ఇలాంటి దురదృష్ట పరిస్థితులు చోటుచేసుకుంటున్నాయనే విమర్శలకు ఇది బలం చేకూరుస్తున్నది. ఏదిఏమైనా తీవ్రమైన ఈ భద్రతా వైఫల్యంపై లోతైన దర్యాప్తు చేయించాలి. పాత్రధారులను కాదు వారి వెనుక ఉన్నసూత్రధారులను బయటకు తీయాలి. భవిష్యత్తులో ఇలాంటి దురదృష్టకర సంఘటనలు పునరావృతం కాకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలి. ఇందులో ఏ మాత్రం నిర్లక్ష్యం చేసినా ప్రజాస్వామ్యానికి పట్టుకొమ్మగా వర్ధిల్లుతున్న పార్లమెంటుకు, ప్రజాప్రతినిధులకు రక్షణ కల్పించలేని వారు ఇంతపెద్ద జనాభాకు భద్రత కల్పించగలరా అనే అనుమానాలు రాకమానవు.**

దామెర్ల సాయిబాబ

శాంతిలేనిదే అభివృద్ధి లేదు. ఎంత అభివృద్ధి చేసినా, మరెన్ని సంక్షేమ కార్యక్రమాలు చేపట్టినా శాంతి భద్రతలు లోపించిననాడు అవన్నీ బూడిదలో పోసిన పన్నీరే అవుతాయి. పూర్వం ఎందరో రాజులు శాంతిభద్రతలు కాపాడడంలో విఫలమై రాజ్యాలు కోల్పోయిన సంఘటనలు కోకొల్లలు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత శాంతిభద్రతలను కాపాడేందుకు అటు కేంద్రంకానీ, ఇటు రాష్ట్రాల పాలకులు కానీ ఎంతో ప్రాధాన్యత ఇచ్చారు, ఇస్తున్నారు. చట్టమన్నా, చట్టాన్ని కాపాడే అధికారులన్నా ప్రజల్లో విశ్వాసమే కాదు భయభక్తులు ఉండాలి. ఆ భయభక్తులే శాంతిభద్రతలను కాపాడడంలో కీలకపాత్ర వహిస్తాయి.అవి సన్నగిల్లితే హత్యలు, దోపిడీలు, అత్యాచారాలు, ఒకటేమిటి అన్నిరకాల నేరాలు పెరిగి అరాచకం ప్రబలిపోతుంది. ఇప్పుడు తాజాగా బుధవారం దేశ అత్యున్నత ప్రజాస్వామ్యానికి ప్రాణప్రదమైన వేదిక పార్లమెంటులో జరిగిన సంఘటన భద్రత డొల్లతనాన్ని బయటపెట్టింది. అత్యంత పటిష్టమైన భద్రతలో ఉన్న పార్లమెంటులోకి ప్రవేశించడమే కాదు ఏకంగా ఇద్దరు అగంతకులు సందర్శకుల గ్యాలరీ నుంచి లోక్‌సభలోకి దూకారు. వెంట తెచ్చుకున్న గ్యాస్ క్యాన్‌ల ద్వారా దట్టమైన పొగను సభలోకి వదలడంతో ఊహించని పరిణామంతో భయాందోళనకు గురైన పార్లమెంటు సభ్యులు బయటకు పరుగులు తీశారు. అప్రమత్తమైన భద్రతా సిబ్బంది పలువురు పార్లమెంటు సభ్యులు వారిని పట్టుకొని పోలీసులకు అప్పగించారు.కొంతసేపు ఏం జరుగుతున్నదో తెలియని గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి. మధ్యాహ్నం ఒంటిగంట సమయంలో లోక్‌సభ జరుగుతుండగా ఒక అగంతకుడు సందర్శకుల గ్యాలరీ నుంచి సభలోకి దూకి ఎంపిలు కూర్చున్న బల్లలమీదుగా పరుగెడుతూ స్పీకర్ స్థానంవైపు దూసుకువెళ్లేందుకు ప్రయత్నించాడు. మరొకపక్క ఇంకో అగంతకుడు గ్యాలరీ నుంచి సభలోకి దూకడంతో వారిని పట్టుకోవాలంటూ భద్రతా సిబ్బంది గట్టిగా కేకలు పెట్టారు. కొందరు ఎంపిలు, మరికొందరు భద్రతా సిబ్బంది వారిని పట్టుకునేందుకు ప్రయత్నిస్తున్న సమయంలో ఓ అగంతకుడు తన బూట్లలో ఉంచిన పొగ బాంబులను వదిలాడు. దట్టమైన రంగులపొగ పార్లమెంట్ హాల్‌ను అలుముకున్నది.ఏదిఏమైనా వారు విషవాయువులు తెచ్చివదిలి ఉంటే పరిస్థితి ఎలాఉండేదో, ఎంతటి దారుణం జరిగేదో ఊహించలేం. భారత పార్లమెంటు భవనం శత్రు దుర్భేధ్యంగా పటిష్టమైన అంచెలవారీ భద్రత కలిగి ఉంటుంది. ఈ భవనం ప్రజాస్వామ్య చిహ్నంగానేకాక ఎవరు ఏ పరిస్థితుల్లోనూ చొరబడలేని దుర్భేధ్యమైన కోటగా చెప్పుకుంటారు. రక్షణ ఏర్పాట్లకు సంబంధించి పార్లమెంటు సెక్యూరిటీ సర్వీస్, ఢిల్లీ పోలీసులు పార్లమెంటు డ్యూటీలో సంబంధిత భద్రతా సంస్థల సమన్వయంతో ఎంతో పటిష్టమైన భద్రతా వలయంలోఉంటుంది. అత్యాధునిక సాంకేతిక సంప్రదాయబద్ధమైన చర్యలు బహుముఖ రక్షణ ఉండేలా భద్రతా వ్యవస్థను రూపొందించారు. అసలు ఆ భవనంవైపు ఇతరులు రాకుండా వ్యూహాత్మక ప్రాంతాల్లో టైర్ కిల్లర్ బలగాలు, రోడ్ బాక్సర్స్ మోహరించి ఉంటారు. చొరబాటుదారులకు అవకాశం లేకుండా విద్యుత్ కంచెలు ఉంటాయి. అడుగడుగునా తనిఖీలు ఉంటాయి.పార్లమెంటు భవనం వెలుపల మరో ఇద్దరు పొగగొట్టాలతో కలకలం రేపారు. మెటల్‌డిటెక్టర్లు, మూడంచెల తనిఖీలను దాటుకొని దుండగులు పార్లమెంటు భవనం లోపలికి రంగుల పొగ గొట్టాలను ఎలాతీసుకువచ్చారనేది చర్చనీయాంశంగా మారింది. పార్లమెంటు భవనంలోకి ప్రవేశించాలంటే ఒకరోజు ముందు అప్లికేషన్ చేసుకోవాల్సి ఉంటుంది. ఒక్కో ఎంపికి రోజుకు ఇద్దరికి ఇస్తారు.అదేరోజు చేసుకుంటే ఒక్కరికి మాత్రమే అనుమతి ఇస్తారు.ఈ సందర్శకులు రిసెప్షన్ ద్వారా ప్రవేశించేటప్పుడు మెటల్‌డిటెక్టర్లతో క్షుణ్ణంగా పరిశీలించి

**ఒక్క మాట**

సెల్‌ఫోన్‌లు,తాళాలు,పర్సులు చివరకు దువ్వెనలు, చేతి రుమాళ్లు లాంటివి కూడా బయటపెట్టి లోపలికి పోవాల్సి ఉంటుంది.గ్యాలరీలోకి ప్రవేశించేటప్పుడు మళ్లీ తనిఖీలు ఉంటాయి.గ్యాలరీలో ప్రతివరుసకు చివరన భద్రతా సిబ్బంది కూర్చొని నిశ్చితంగా పరిశీలిస్తుంటారు. మొదటివరుసలో భద్రతా సిబ్బంది మాత్రమే కూర్చుంటారు.ఇంత పటిష్టమైన భద్రతా వ్యవస్థ అమలులోఉన్నా అగంతకులు అన్ని సెక్యూరిటీ పాయింట్లను దాటుకొని స్మోక్ కేన్‌లతో ఎంపిలు సమావేశమయ్యే హాలులోకి ఎలా ప్రవేశించగలిగారు?ఏ కోణంలో చూసినా ఇది భద్రతా వైఫల్యానికి పరాకాష్ఠగా చెప్పొచ్చు. అగంతకులు చెప్తున్న మాటలు ఎంతవరకు వాస్తవాలో పోలీసులు ఇంకా తెలుసుకోవడం లేదు. పక్కా ప్రణాళికలతోనే ముందుగా రెక్కి జరిపి ఈ దారుణానికి ఒడిగట్టినట్టు నిఘా వర్గాలు అనుమానిస్తున్నాయి. ఈ నిందితులకు నాలుగేళ్లుగా ఒకరికొకరు పరిచయం ఉన్నట్లుగా చెబుతున్నారు. కొన్ని రోజుల ముందే పక్కా ప్రణాళిక రచించి ఇది ఒక వ్యూహం ప్రకారమే ఈ సంఘటనకు పాల్పడ్డారు. పార్లమెం టుపై దాడి జరగడం ఇది మొదటిసారి కాదు. 2001లో డిసెంబరు 13తేదీన పార్లమెంటుపైదాడి జరిగింది. అంతే కాదు 13వ తేదీలోగా పార్లమెంటు పునాదులు కదిలిస్తామని ఖలిస్థాన్ ఉగ్రవాది గురుపట్వన్‌సింగ్ పన్నూ ఈనెల ఐదున వీడియోరిలీజ్ చేశాడు. 2001లో పార్లమెంటుపై దాడిచేసిన అఫ్జల్‌గురు ఫొటోకూడా ఆ వీడియోలో కన్పిస్తుంది. ముందస్తుగా దాడిచేస్తామని ప్రకటించిన తర్వాత ఈ సంఘటన జరగడం అనేక అనుమానాలకు తావిస్తున్నది. అంతేకాదు పార్లమెంటుపై 2001లో జరిగిన ఉగ్రదాడిలో అమరులైన వారికి రాష్ట్రపతి,ఉపరాష్ట్రపతి, ప్రధాని మోడీ, పలువురు ప్రముఖులు నివాళులు అర్పించిన కొద్దిసేపటికే ఈ సంఘటన చోటు చేసుకున్నది. ఇప్పుడే కాదు భద్రత విషయంలో డొల్లతనం బయటపడుతూనే ఉన్నది. గత యేడాది జనవరి మొదటి వారంలో ప్రధానమంత్రి నరేంద్రమోడీ పంజాబ్ పర్యటనలో భద్రతా వైఫల్యం బయటపడింది. పంజాబ్‌లో వివిధ కార్యక్రమాల్లో పాల్గొనేందుకు ప్రధాని బఠింతా విమానాశ్రయంలో దిగి హెలికాప్టర్‌లో ఫిరోజ్‌పూర్‌లోని హుస్సేనీవాలాకు వెళ్లి ర్యాలీలో పాల్గొని ప్రసంగించాల్సింది. అయితే ఆయన హెలికాప్టర్ ప్రయాణానికి వాతావరణం అనుకూలించకపోవడంతో ఇరవైనిమిషాలు విమానాశ్రయంలోనే ప్రధాని వేచిచూశారు. వాతావరణం మెరుగుపడకపోవడంతో రోడ్డు మార్గంలోనే ర్యాలీ జరిగే ప్రాంతానికి వెళ్లాలని భావించారు. ప్రధాని భద్రతా అధికారులు ఈ సమాచారాన్ని పంజాబ్ పోలీసులకు అందించారు.ఆరాష్ట్ర డిజిపినుంచి రోడ్డు మార్గం భద్రతా ఏర్పాట్లకు సంబంధించిన అనుమతులు రావడంతో ప్రధాని బయలుదేరారు. గమ్యస్థానానికి మరో అరగంటలో చేరుకుంటారనగా ప్రధాని వాహనశ్రేణి ఒక వంతెనపై చేరుకున్న సమయంలో ఆకస్మాత్తుగా వందమంది రైతులు వచ్చి ఆ మార్గాన్ని దిగ్బంధించారు.ఎంతకీ పరిస్థితి మెరుగపడక వారిని అడ్డుతొలగించే ప్రయత్నం సఫలంకాక ప్రధాని వెనుకకు తిరిగి విమానాశ్రయానికి చేరుకొని ఢిల్లీకి వచ్చేశారు. ఏదిఏమైనా సంఘటనాస్థలం నుంచి బఠింత విమానాశ్రయానికి చేరుకున్న ప్రధాని పంజాబ్ రాష్ట్ర అధికారులతో మాట్లాడు తూ విమానాశ్రయం వరకు ప్రాణాలతో తిరిగి రాగలిగాను. అందుకు ముఖ్యమంత్రికి తన తరపున ధన్యవాదాలు తెల పాలంటూ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. ఏదిఏమైనా భద్రత విషయంలో అప్పుడప్పుడు ఇలాంటి సంఘటనలు చోటు చేసుకోవడం ఆందోళన కలిగించే అంశం. ముఖ్యంగా 22 యేళ్ల నాటి సంఘటన దృష్టిలో ఉంచుకొని లోపాలను సరి దిద్దుకుంటూ భద్రతావ్యవస్థను మరింత పటిష్టం చేసినట్టు చెప్పుకున్నారు. అంతేకాదు అత్యంత ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో శత్రుదుర్భేధ్యంగా నిర్మించిన భవనంలో కూడా ఇలాంటి తప్పులు పునరావృతం కావడం దురదృష్టకరం.డిసెంబరు 13వ తేదీన దాడులు చేస్తామని ఎంతో ముందుగా హెచ్చరించినా అప్రమత్తం కాకపోవడం, కనీస భద్రతాచర్యలు తీసుకోకపోవడం భద్రతా వైఫల్యానికి పరాకాష్ఠగాచెప్పొచ్చు. సంఘవ్యతిరేకశక్తులకదలికలను పసిగట్టాల్సిన నిఘా వ్యవస్థలు ఎంతటి నిద్రావస్థలో ఉన్నాయో ఈ సంఘటన తేటతెల్లం చేస్తున్నది. నిఘా వ్యవస్థలో రాజకీయ జోక్యం పెరగడం వల్లనే ఇలాంటి దురదృష్ట పరిస్థితులు చోటుచేసు కుంటున్నాయనే విమర్శలకు ఇది బలం చేకూరుస్తున్నది. ఏదిఏమైనా తీవ్రమైన ఈ భద్రతా వైఫల్యంపై లోతైన దర్యాప్తు చేయించాలి. పాత్రధారులను కాదు వారి వెనుక ఉన్నసూత్రధారులను బయటకు తీయాలి. భవిష్యత్తులో ఇలాంటి దురదృష్టకర సంఘటనలు పునరావృతం కాకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలి. ఇందులో ఏ మాత్రం నిర్లక్ష్యంచేసినా ప్రజాస్వామ్యానికి పట్టుకొమ్మగా వర్ధిల్లుతున్న పార్లమెంటుకు, ప్రజా ప్రతినిధులకు రక్షణ కల్పించలేని వారు ఇంతపెద్ద జనాభాకు భద్రత కల్పించగలరా అనేఅనుమానాలు రాక మానవు. ●

# సుప్రీం తీర్పుతో జమ్మూకశ్మీర్ ప్రజలకు ఊరట

ఇటీవల ఆర్టికల్ 370పై సుప్రీం కోర్టు ఇచ్చిన చారిత్రాత్మక తీర్పుతో కాశ్మీర్ ప్రజలకు ఎనలేని స్వేచ్ఛ వాయువులు లభించినట్లయింది. అంతేకాదు నరేంద్రమోడీ ప్రభుత్వం 2019లో తీసుకున్న ఈ అత్యంత సాహసోపేత నిర్ణయానికి డి.వై. చంద్రచూడ్ సారథ్యంలోని ఐదుగురు న్యాయమూర్తుల రాజ్యాంగ ధర్మాసనం ముక్తకంఠంతో సమర్థించడంతో న్యాయస్థానం విలువ ఈ ప్రజాస్వామ్యంలో మరింతగా ఇనుమడించినట్లయింది. అంతేకాదు ఇదివరకే 1980ల నుంచి కూడా అక్కడ ప్రభుత్వపరంగా, ఇతరాత్ర జరిగిన మానవ హక్కుల ఉల్లంఘనపై స్వతంత్ర కమిషన్‌ను ఏర్పాటు చేయాలని జస్టిస్ కౌల్ కేంద్రానికి సిఫార్సు చేయడం ఎంతైనా హర్షణీయమైన విషయం. అదేవిధంగా ఇప్పటికే అనేక విధాలుగా జమ్మూకశ్మీర్ ప్రజలు ఎదుర్కొన్న దారుణ పరిస్థితులకు సుప్రీంకోర్టు వారు చలించిపోవడమే కాదు. వేర్పాటువాదం. మతిలేని మతోన్మాదం వల్ల కశ్మీర్ ప్రజల హృదయాలు ఎంతగా గాయపడ్డాయో సుప్రీంకోర్టు వారు అర్థం చేసుకొని మరీ ఎంతో మానవతా దృక్పథంతో ఇచ్చిన ఈ అత్యంత వివేకవంతమైన తీర్పు ఆ రాష్ట్ర ప్రజల పాలిట ఒక వరంగా చెప్పవచ్చు. అదే విధంగా ఈపాటికే కశ్మీర్‌లో జరగరాని నష్టం జరిగిపోయిందని, దేశ సమగ్రత, సార్వభౌమత్వమే ప్రమాదంలో పడి సైన్యాన్ని రంగంలోకి దించాల్సిన పరిస్థితులు తలెత్తాయని, విదేశీ చొరబాట్లను అరికట్టి దేశ సార్వభౌమత్వాన్ని పరిరక్షించుకునేందుకు సైన్యం చేపట్టిన చర్యలతో పరిస్థితులు మరో మలుపు తీసుకున్నాయని, తర్వాత పరిణామాల్లో ఏకంగా

బుగ్గన మధుసూదనరెడ్డి

ఆడ,మగ, చిన్న, పెద్ద అందరూ భారీ మూల్యం చెల్లించాల్సి వచ్చిందని, మూడు దశాబ్దాలు దాటినా నాటి అన్యాయాలను సరిదిద్దలేని దయనీయస్థితి కశ్మీర్ ప్రజలది అని సుప్రీంకోర్టు ధర్మాసనం ఆవేదన వెల్లిబుచ్చిన తీరు ఎంతో ఆలోచించాల్సిన




విషయం. అంతేకాదు అక్కడి ప్రతికూల పరిస్థితులను చక్కదిద్దడంతోపాటు, కశ్మీర్ తాలూకు సామాజిక నిర్మాణానికి పునరుద్ధరించాల్సి ఉందని, తద్వారా కశ్మీరీలు సహనశీలత, పరస్పర గౌరవం, సహజీవనం సాగించేలా చూడాల్సిన బాధ్యత మన కేంద్ర ప్రభుత్వం వారి భుజస్కంధాలపై ఎంతైనా ఉందని డి.వై.చంద్రచూడ్ సారథ్యంలోని ఐదుగురు న్యాయమూర్తుల రాజ్యాంగ ధర్మాసనం తమ అత్యంత అమూల్యమైన, వెలకట్టలేని సలహాను ఇవ్వడం అనేది ఎంతైనా అభినందనీయమైన విషయం.ఏదిఏమైన జమ్మూకాశ్మీర్ రాష్ట్ర విషయంలో కేంద్రం తీసుకున్న ఆ అమూల్యమైన నిర్ణయాన్ని సవాలు చేసేహక్కు అధికారం ఎవ్వరికిలేదని, స్వాతంత్ర్యానంతరం అది భారతదేశంలో సంపూర్ణంగా విలీనమై అంతర్భాగంగా మారిందనడంలో ఎలాంటి సందేహం లేదని సిజేఐ జస్టిస్ చంద్రచూడ్ స్పష్టం చేయడంతోపాటు ఆర్టికల్ '1' ప్రకారమే గాక, ఆర్టికల్ 370ని చూసిన జమ్మూకాశ్మీర్ భారత్‌లో అంతర్భాగమే అని దానికి ప్రత్యేక సార్వభౌమాధికారం ఉండబోదని కుండబద్దలు కొట్టి చెప్పడం అనేది కశ్మీర్ ప్రజలకు ఒక గొప్ప ఊరటను కలిగించే శుభపరిణామం. ఏమైనా ఎంతో ముందుచూపుతో ప్రధాని నరేంద్రమోడీ ఐదేళ్ల క్రితం తీసుకున్న ఓ మహోన్నత నిర్ణయంతో జమ్మూకాశ్మీర్‌లో శాంతి నెలకొనడంతో పాటు సాధారణ పరిస్థితులు ఏర్పడ్డాయి.దాంతో ఒకప్పుడు హింసను అనుభవించిన ప్రజలు ఇప్పుడు శాంతియుతంగా జీవిస్తున్నారు. అయితే ఇప్పుడు దానికితోడు ఆ రాష్ట్రానికి సుప్రీంకోర్టు వంటి పెద్దన్న రూపంలో ఒక చట్టబద్ధత ఏర్పడటంతో జమ్మూకాశ్మీర్ ప్రజలకు ఇప్పుడు తమ భూభాగంపై వారికి పూర్తి న్యాయబద్ధమైన హక్కు లభించినట్లయింది అనడటంలో ఎలాంటి సందేహం లేదు.ఈ సందర్భంగా అన్ని రాష్ట్రాల ప్రజలు ప్రతి ఒక్కరు మానవతావాదులు సైతం జమ్మూకాశ్మీర్ ప్రజల జీవితాలు సుఖ,సంతోషాలతో వర్ధిల్లాలని కోరుకోవాలి. భారతదేశ పౌరులందరి కర్తవ్యం, గురుతర బాధ్యత కూడా. ●

# ఎన్నెన్నో హామీలు! ఏవీ ఆర్థిక వనరులు?

రోకాంగ్రెస్‌పార్టీ ఇచ్చిన హామీలకు వాగ్దానాలకు ఆర్థిక వనరుల సమీకరణ ఎలా అన్న ప్రశ్నలు ఉదయిస్తున్నాయి. పాత పథకాలు అమలు తలనొప్పిగా మారిన క్రమంలో కొత్తగా కాంగ్రెస్ ఎన్నికల సందర్భంగా పలు అమలు చేయాలంటే అదనంగా నిధులు సమకూర్చుకోవల్సిన అవసరం ఉంటుంది. ఇప్పటికే 5.80 లక్షల కోట్ల అప్పులతో తెలంగాణ ఆర్థిక ఇక్కట్లు ఎదుర్కొంటుంది. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్‌పార్టీ 'ఆరు గ్యారంటీలతో పాటు పలు హామీలు ఇచ్చి అధికారం చేపట్టింది.ఆరు గ్యారంటీలలో 'మహాలక్ష్మి' రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకాలు అమలు చేసింది. మరో నాలుగు గ్యారంటీలతోపాటు,ఇచ్చిన హామీల అమలు చేయాలంటే రాష్ట్ర ప్రభుత్వానికి 50నుంచి 60 వేల కోట్లు అవసరం అవుతోందని అంచనా. ఇన్నివేల కోట్ల నిధుల సమీకరణ ఎలా సాధ్యం అవుతుంది. ప్రత్యామ్నాయ ఆర్థికవనరుల సమీకరణ ఎలా అన్నప్రశ్నలు వెలుగు చూస్తున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం ప్రధానంగా నాలుగు శాఖలు ఎక్సైజ్, వాణిజ్యపన్నులు, రవాణాశాఖ, స్టాప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖలనుంచి ఆదాయం వస్తుంది.మిగత శాఖల నుంచి ఆదాయం వచ్చే అవకాశాలు చాలాతక్కువ.హామీలు అమలు చేయాలంటే అప్పులు తప్పవా? అన్న చర్చ సాగుతోంది. తెలంగాణ రోడ్డు రవాణా సంస్థ (టి.ఎస్.ఆర్.టి.సి)కి ప్రతిరోజూ రూ.14 కోట్ల ఆదాయం వస్తుంది. ప్రభుత్వం 'మహాలక్ష్మి' పథకం అమలు చేసి ఆర్.టి.సి బస్సుల్లో మహిళలకు ఉచిత రవాణా సౌకర్యం కల్పించడంతో రోజుకు ఆర్‌టిసికి ఏడు కోట్లు నష్టపోవాల్సి వస్తుంది. నెలకు 210 కోట్లు అంటే యేటా 2,500 నుంచి 3000 కోట్లు నష్టపోవలసి వస్తుంది. ఈ లోటును ప్రభుత్వం భర్తీ చేస్తుందా

గుర్రం రాంమోహన్‌రెడ్డి

లేదాఅన్న ప్రశ్నలు వ్యక్తం అవుతున్నాయి. ఆరోగ్యశ్రీ పథకం మంచిదే. అయినప్పటికీ ఐదు లక్షల నుంచి 20లక్షలకు పెంచారు. గృహలక్ష్మి పథకం కింద 2500,పెన్షన్ నాలుగు వేలు,దివ్యాంగులకు ఆరువేలు వంటి గ్యారంటీల అమలుకు అదనపు ఆర్థికభారం పడుతుంది. లక్షలోపు రుణమాఫీ పథకం గతంలో 7800 కోట్లు ఖర్చు కాగా కాంగ్రెస్‌పార్టీ



రెండు లక్షల రుణమాఫీ చేస్తామని ప్రక టించడంతో 16 వేలకోట్లు అవసరం అవుతోంది.రైతుబంధు పథకం అమలు చేసి ఎకరానికి 15వేలు ఇస్తే దాదాపు 22వేల కోట్లు నిధులు ఖర్చుచేయాల్సి ఉంటుంది. 48లక్షల పెన్షన్లు చెల్లించాలంటే 22వేల కోట్లు ఖర్చు అవుతోంది. 97 లక్షల గ్యాస్ కనెక్షన్స్‌కు రూ.500 సిలెండర్ ఇవ్వాలంటే ఆరువేల కోట్లు, ప్రతి క్వింటాకు రూ.500 బోనస్ ఇవ్వా లంటే మూడువేల కోట్లు ఖర్చు అయ్యే అవకాశం ఉంది. 18 సంవత్సరాలు పై ఉన్న అమ్మాయిలకు ల్యాప్‌టాప్‌లు రెండువేల కోట్లు ప్రతి మహిళలకు రూ.2500 ఇవ్వాలంటే కనీసంగా 20వేల కోట్ల ఖర్చుఅయ్యే అవకాశం ఉంది. ఇంటి స్థలంఉంటే ఐదు లక్షలు, ప్రతిఒక్కరికి రూ.10లక్షల ఇన్సూరెన్స్ అమ్మాయి పెళ్లికితులం బంగారం,వ్యవసాయానికి 24 గంటలు ఉచిత విద్యుత్, రైతులకు మూడు లక్షలు వడ్డీలేని రుణాలు, వ్యవసాయ కూలీలకు, ఆటో డ్రైవర్లకు యేడాదికి రూ.12వేలు, అంగన్‌వాడీలకు నెలకువేతనం రూ.16వేలకు పెంపు, రేషన్ డీలర్లకు రూ.5వేలు గౌరవ వేతనంతోపాటు చిన్నచితక పథకాలను అమలు చేయాలంటే కొత్తగా ఏర్పాటైన ప్రభుత్వం ఆర్థికవ్యవస్థ గుదిబండగా మారనున్నది. సాగునీటి ప్రాజెక్టులు, నిర్మాణం ప్రభుత్వానికి సవాల్‌గా మారనున్నది. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు రెండువేల నుంచి రూ.3వేల కోట్లు ఉన్నాయి.రైతుభీమా,గొర్రెల పంపిణీ,రేషన్ బియ్యం పంపిణీవంటి పలు ఉచిత పథకాలు అమలు కావాలంటే భారీగా నిధులుఅన్వేషణ చేసుకోవలసిన అవసరం ఉంటుంది. ప్రతినెల రాష్ట్రప్రభుత్వం నిర్వహించడానికి ఉద్యోగులకు వేతనాలు, పెన్షన్‌దారులకు పెన్షన్ చెల్లించాలంటే కనీసంగా రూ.25వేల కోట్లు అవసరంఅవుతుంది. నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టులను సత్వరమే పూర్తిచేయడం,ప్రాధాన్యత క్రమంలో ప్రాజెక్టులు చేపట్టాలంటే ఆర్థికంగా ప్రభుత్వానికి భారమే. ఇప్పటివరకు ఉన్న ఐదులక్షల 80వేల కోట్లఅప్పుకు 12వేల కోట్లువడ్డీ చెల్లించాల్సి ఉంటుంది.ప్రభుత్వం వేసే ప్రతిఅడుగు ఆర్థిక వనరులతో కూడుకున్నది.వేలకోట్ల రూపాయలు సమీకరించుకొని సర్కారును నడపాలంటే పెద్ద సవాల్.పాత, కొత్త పథకాలు అమలుచేయాలంటే అప్పులు చేయక తప్పే మార్గం ప్రభుత్వానికి కనిపించే పరిస్థితి లేదు. ●

# గాంధీ విగ్రహం వద్ద 'ఇండియా' కూటమినేతల నిరసన




**న్యూఢిల్లీ, డిసెంబరు 15:** పార్లమెంటులో విపక్ష కూటమి ఇడియా భాగస్వామ్య పార్టీలనాయకులు పార్లమెంటు ఆవరణలోని గాంధీ విగ్రహం వద్ద నిరసన ప్రదర్శన నిర్వహించారు. ముందురోజు 14 మంది ఎంపిలను సస్పెండ్‌చేయడంపై అధికారపక్షం ఏకపక్షంగా వ్యవహరిస్తోందంటూ విపక్ష నేతలు ఆగ్రహం వ్యక్తంచేసారు. రాజ్యసభనుంచి సస్పెండ్ అయిన టిఎంసి ఎంపి డెరెక్ ఒబ్రయిన్ మౌనదీక్ష నిర్వహించారు. లోక్‌సభలో 13 మంది ఎంపిలలో కాంగ్రెస్, డిఎంకె కణిమోజిలు కూడా వారిలో ఉన్నారు. ఒబ్రెయిన్ ఈ నిరసనప్రదర్శనలో తాను మౌనదీక్షలో ఉన్నానన్న ప్రకటన ఉన్న టీషర్టును ధరించి విపక్ష ప్రదర్శనలో పాల్గొన్నారు. ఎఐసిసి మాజీ అధ్యక్షురాలు సోనియాగాంధీసైతం దీక్షకు మద్దతుపలికారు. సస్పెండ్ అయిన ఎంపిలు ప్లకార్డులుధరించి లోక్‌సభలో స్వేచ్ఛగా మాట్లాడుతున్నందుకే తమను సస్పెండ్‌చేసారని, నిందితుడయిన బిజెపి ఎంపి మాత్రం స్వేచ్ఛగా తిరుగుతున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ నేతలు ఈసందర్భంగా మాట్లాడుతూ బిజెపి ఎంపి ప్రతాప్ సింహాపై కఠిన చర్యలు తీసుకోవాలని, చొరబాటుదారులకు ఆయనే విజిటర్‌పాస్‌లు ఇచ్చారని పేర్కొన్నారు. నిరసన తెలుపుతున్న ఎంపిలు వెంటనే సస్పెన్షన్‌ను ఎత్తివేయాలని డిమాండ్ చేసారు. సస్పెన్షన్,బహిష్కరించడం ఈ ప్రభుత్వానికి కొత్తేమీ కాదని, గతవారంలో మహువా మొయిత్రాను బహిష్కరించారని, ఈ వారంలో బిజెపి ఎంపి జారీచేసిన పాస్‌లతో చొరబాటుదారులు లోక్‌సభలోకి ప్రవేశిస్తే ఆయన్ను స్వేచ్ఛగా వదిలారని, తనతోపాటు తన సహచరులను మాత్రం సస్పెండ్ చేసారని దేశ ప్రజల వాణి వినిపించినందుకే తమను సస్పెండ్ చేసారన్నారు. కేవలం హోం మంత్రి, ప్రధానమంత్రి మాత్రమే లోక్‌సభలో మాట్లాడుతున్నారని ఎంపిల్లో ఒకరయిన హిబి ఏడెన్ పేర్కొన్నారు. కాంగ్రెస్ ఎంపిలు టిఎన్ ప్రతాపన్, హిబి ఈడెన్, జ్యోతిమణి రమ్యహరిదాస్, డీన్ కురియకోస్, వికె శ్రీకందన్, బెన్నిబెహనన్, మహనమద్ జావైద్, మాణిక్క ఠాగోర్, సిపిఎం ఎంపి పిఆర్‌నటరాజన్, ఎస్ వెంకటేశన్, డిఎంకె కణిమోజి, సిపిఐ కె సుబ్బరాయన్‌లు లోక్‌సభనుంచి సస్పెండ్ అయిన సంగతి తెలిసిందే. రాజ్యసభలో టిఎంసి ఎంపి డెరెక్ ఒబ్రెయిన్ సస్పెండ్ కాగా ఆయనపై సభా హక్కుల ఉల్లంఘన తీర్మానం కూడా ప్రతిపాదించారు.

# పారాబోలిక్ డ్రగ్స్‌పై ఇడి దాడులు

**న్యూఢిల్లీ, డిసెంబరు 15:** ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు ఢిల్లీ ఎన్సీఆర్, పంజాబ్‌లలోని కనీసం 12కుపైగా ప్రాంతాల్లో సోదాలు నిర్వహించారు. ఛండీఘర్ కేంద్రంగా ఉన్న ఒక ఫార్మా కంపెనీ, ప్రమోటర్లు బ్యాంకును మోసం చేసారన్న అభియోగాలపై ఈ దాడులు సోదాలు నిర్వహించారు. మొదటిసారిగా ఈ మందుల కంపెనీ పారాబోలిక్‌డ్రగ్స్ పై గత అక్టోబరులో కూడా సోదాలునిర్వహించారు. కేంద్ర ఏజెన్సీ అధికారులు ఈ కంపెనీ ప్రమోటర్లు వినీత్‌గుప్తా, ప్రణవ్ గుప్తాలతోపాటు సహ వ్యవస్థాపకులు సోనేపట్‌కు చెందిన అశోకా యూనివరిసటీ, సిఎ సుర్జీత్‌కుమార్ బన్సాల్‌లను కూడా అవినీతినిరోధక చట్టం పరిధిలో అరెస్టులు చేసారు. గుప్తాలు 2022లోనే అశోక యూనివర్సిటీనుంచి వైదొలిగారు. సిబిఐ అధికారులు గుప్తాలపై కేసునమోదుచేయడంతో వీరు అశోక బోర్డునుంచి వైదొలిగారు. 2021 సంవత్సరంలో ఒక బ్యాంకురుణం ఎగ్గొట్టారన్న అభియోగాలు వారిపై నమోదయ్యాయి. 1626 కోట్లకు సంబంధించి ఈకేసు ఇప్పటికీ నడుస్తోంది. అంతేకాకుండా ఈడీ అధికారులు మనీలాండరింగ్‌కేసును గత ఏడాది జనవరిలోనే నమోదు చేసారు. తీసుకున్న రుణాలను స్థిరాస్తులుగా మార్చారని, అంతేకాకుండా ఇతరప్రయోజనాలకు బదలీచేసారని, గ్రూప్‌కంపెనీలు వేదికగా పలు చోట్లకు బదలాయింపు చేసినట్లు ఈడీ ఆరోపించింది. డొల్లకంపెనీలు సాయంతఎఓ ప్రాథమిక సెక్యూరిటీలను అక్రమపద్ధతుల్లో పెంచి చూపించారని, దీనివల్ల బ్యాంకులను కూడా మోసం చేసారన్నారు. పారాబోలిక్‌డ్రగ్స్ బోగస్, అక్రమ గూడ్స్ ఇన్వాయిస్‌లను రూపొందించి డొల్లకంపెనీలనుంచి ఎంట్రీలు చూపించినట్లు ఏజెన్సీ వివరించింది. వారి అక్రమకార్యకలాపాలు, బోగస్ పద్ధతుల్లో నిధుల బదలాయింపువల్ల సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఇతర బానయంకర్ల కూటమికి 1626.7 కోట్ల నష్టం వచ్చిందని సిబిఐ ఎఫ్ఐఆర్ ఆధారంగా ఈడీ కూడా కేసునమోదు చేసింది. ఈ అంశాలను కోర్టుకు తన అభియోగ పత్రంలో కూడా చూపించింది.





# ఎంపి ధీరజ్‌సాహు ఇంటిలో ఆభరణాల స్వాధీనంపై ఐటి నజర్

## అధునాతన జియో సర్విలెన్స్ పరికరాల సాయంతో మాళిగల గుర్తింపు

**న్యూఢిల్లీ, డిసెంబరు 15:** ఒడిశా డిస్టిలరీ కంపెనీల యజమాని ధీరజ్‌సాహు ఆఫీసు,ఇల్లు, ఇతర కార్యాలయాలనుంచి ఇప్పటివరకూ 353.5కోట్లు స్వాధీనంచేసుకున్న ఆదాయపు పన్నుశాఖ అధికారులు ఇపుడు బంగారు ఆభరణాలను గుర్తించేందుకు హైటెక్ ఆధునిక పరికరాలను ఉపయోగిస్తున్నారు. బంగారం ఇతర ఆభరణాలను నేలమాళిగలో ఉంచినట్లు ఐటి ఆధికారులు అనుమానిస్తున్నారు. ఐటి బృందాలు జియో నిఘా వ్యవస్థను ఉపయోగిస్తున్నారు. సాహు ఇంటిపరిసరాల్లో భూమిలో దాచిన వీటిని గుర్తించేందుకు ఇవి సులువుగా ఉపకరిస్తాయని అధికారుల విశ్వాసం. జార్ఖండ్‌లోని రాంచి, లోహార్‌దాగాల్లో ఐటి అధికారులు ప్రస్తుతం దాడులు చేస్తున్నారు. ఈనెల ఆరవ తేదీ ఐటి అధికారులు సోదాలు ప్రారంభించారు. పన్ను ఎగవేత, రికార్డుల్లోకి లెక్కలు రాకుండా అక్రమపద్ధతులు అవలంభించారని చెపుతున్నారు. బౌద్ డిస్టిలరీలనుంచి భారీ ఎత్తున నగదు నిల్వలు స్వాధీనం చేసుకున్న సంగతి తెలిసిందే. కాంగ్రెస్ ఎంపి కావడంతో బిజెపికి పెద్ద విమర్శనాస్త్రంగా లభించింది. ప్రధానమంత్రి మోడీ స్వయంగా వ్యాఖ్యానిస్తూ ప్రజలను దోపిడీచేసిన ప్రతి పైసా కూడా తిరిగి రాబడతామని లెక్కలు తేలుస్తామని ప్రకటించారు. కేంద్ర హోం మంత్రి అమిత్‌షా కూడా కాంగ్రెస్‌పై విరుచుకుపడ్డారు. ధీరజ్ సాహు వ్యవహారంపై కాంగ్రెస్ పార్టీ మాత్రం దూరంగా ఉంది.

# రాజస్థాన్ సిఎంగా భజన్‌లాల్ శర్మ ప్రమాణం

## పక్కపక్కనే విరోధులు!

**జైపూర్, డిసెంబరు 15:** రాజస్థాన్ నూతన ముఖ్యమంత్రిగా భజన్‌లాల్ శర్మ ప్రమాణ స్వీకారం చేశారు. ఇక్కడి ఆల్బర్ట్ హాల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో గవర్నర్ కల్‌రాజ్ మిశ్ర ఆయనతో ప్రమాణ స్వీకారం చేయించారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ, కేంద్ర మంత్రులు అమిత్ షా, రాజ్‌నాథ్ సింగ్, నితిన్ గడ్కరీ, బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా, సీనియర్ నేత వసుంధర రాజే తదితరులు హాజరయ్యారు. ఇటీవలి అసెంబ్లీ ఎన్నికల్లో రాజస్థాన్‌లో బిజెపి అధికారంలోకి వచ్చింది. తొలిసారి ఎమ్మెల్యేగా గెలిచిన భజన్‌లాల్ శర్మ సిఎంగా ఎంపికయ్యారు. ఇక దియా సింగ్ కుమారి, ప్రేమ్ చంద్ బైర్వాలు డిప్యూటీ సిఎంలుగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ సిఎం అశోక్ గహ్లోత్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆసక్తికర పరిణామం చోటు చేసుకుంది.

రాజస్థాన్ రాజకీయాల్లో విరోధులుగా భావించే గహ్లోత్, కేంద్ర మంత్రి గజేంద్రసింగ్ షెకావత్‌లు పక్కపక్కనే కూర్చోవడం విశేషం. సంజీవని కుంభకోణంలో షెకావత్ హస్తం ఉందంటూ గహ్లోత్ అనేక సందర్భాల్లో ఆరోపించిన విషయం విదితమే. దీంతో గహ్లోత్‌పై ఢిల్లీ కోర్టులో షెకావత్ పరువు నష్టం దావా కూడా వేశారు. ఈ క్రమంలోనే కొత్త సిఎం ప్రమాణ స్వీకార సమయంలో వీరు మాట్లాడుకొంటూ కనిపించారు.

# బీజింగ్ సబర్బన్‌లో రైళ్లు ఢీ 515 మందికి తీవ్రగాయాలు



**బీజింగ్, డిసెంబరు 15:** చైనారాజధాని బీజింగ్ సబర్బన్‌లో రెండు సబ్‌వే రైళ్లు ఢీకొనడంతో 515 మందికి తీవ్ర గాయాలయ్యాయి. వారిలో 102 మంది పక్కటెముకలు కూడా విరిగిపోయినట్లు అధికారులు తెలిపారు. గురువారం సాయంత్రం బీజింగ్‌లోని పర్వతశ్రేణులప్రాంతంలో పెద్ద ఎత్తునమంచుకురవడంతో అటుగా వస్తున్న సబ్‌వే రైళ్లు వెలుతురులేక ఢీకొన్నట్లు ప్రాతమికంగా తేలింది. సబ్‌వే సిస్టమ్ చాంగ్‌పింగ్‌లైన్‌లో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. ముందువెళుతున్న రైలు ట్రాక్‌పైనుంచి స్లిప్ అయి ఆటోమేటిక్ బ్రేకింగ్‌లోకి వెళ్లిపోయింది. అదే దిశగా వెనుక నుంచి వస్తున్న రైలు ఒకటి దిగువప్రాంతానికి వెళ్లేందుకు దూసపుకువచ్చింది. సరైన సమ యంలో బ్రేక్ వేయలేకపోవడంతో ఈ ప్రమాదం జరిగిందని సిటీ రవాణా అధికారిక సంస్థ ప్రకటిం చింది. అత్యవసర వైద్యసిబ్బంది, పోలీసులు, రవాణా అధికారులు వెంటనే ఆప్రాంతానికి చేరు కుని రాత్రి 11 గంటలకల్లా అందరు ప్రయా ణీకు లను తరలించారు. 25 మంది ప్రయాణీ కులను ఇన్‌పేషెంట్లుగా ఉంచారు. మరో 27 మందిని కూడా పరిశీలనలో ఉంచినట్లు తెలు స్తోంది. విపరీతంగా మంచుకురుస్తుండటంతో పాఠశాల లకు సైతం శెలవులు ప్రకటించారు. కొన్ని సబ ర్బన్ రైళ్లను కూడా రద్దుచేసారు. ఐసుతో కూడు కున్న రోడ్లపై ఎక్కువ హెచ్చరికలు చేసారు. భారీ ఎత్తున చలి, మంచుకురుస్తుండటంతో మైనస్ 11 డిగ్రీల సెంటిగ్రేడ్‌లోకి వెళ్లిపోయింది.

# కోర్టు ఆవరణలోనే హత్యకేసు నిందితుడి కాల్చివేత



**పాట్నా, డిసెంబరు 15:** పాట్నాలోని కోర్టు కాంప్లెక్స్‌లో కోర్టుకు హాజరయిన ఒక హత్యకేసులో నిందితుడిని ఇద్దరు ఆగంతకులు కాల్చి హత్య చేసారు. అభిషేక్‌కుమార్ అలియాస్ ఛోటే సర్కార్‌పై కొన్ని హత్యకేసులు నమోదయ్యాయి. వీటితోపాటు మరికొన్ని ఇతర కేసులు కూడా ఉన్నాయి. పాట్నాలోని బేయూర్‌జైలులో ప్రస్తుతం విచారణ ఖైదీగా ఉన్నాడు. ఆతడిని కోర్టుకు తీసుకువచ్చేక్రమంలోనే హత్యకు గురయినట్లు పోలీసులు తెలిపారు. దానాపూర్ కోర్టుకు తీసుకు వచ్చిన సమయంలోనే ఇద్దరు వ్యక్తులు ఆతనిపై దాడిచేసారు. అక్కడికక్కడే నిందితుడు చనిపోయినట్లు పోలీసులు తెలిపారు. అంతేకాకుండా దాడిచేసిన వారిని కూడా పోలీసులు అరెస్టుచేసి స్టేషన్‌కు తరలించారు. ఎవరు ఈ హత్యకు ప్రేరేపించారు. ఇద్దరు ఆగంతకులను ఎవరు పంపించారన్న సమాచారం వారినుంచి రాబడుతున్నారు. అంతేకాకుండా ఛోటేసర్కార్ హత్యకు అసలు కారణం కూడా వారినుంచి రాబట్టాలని ఆదేశించినట్లు పాట్నా వెస్ట్ సూపరిటెండెంట్ రాజేష్ కుమార్ తెలిపారు.

కాల్పులకు తెగబడిన ఇద్దరి పైనా పోలీసులు చాకచక్యంగా దాడిచేసి పట్టు కున్నారు. తర్వాత వారిని ఇతర పోలీసు బృందం లాఘవంగా పట్టుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించింది. ఆప్రాతంనుంచి నాలుగు బుల్లెట్ డొల్లలను కూడా స్వాధీనంచేసుకున్నారు. దాడి చేసిన వారు ముజఫర్‌పూర్‌కు చెందిన వారని ఎన్ని బుల్లెట్లను వినియోగించింది కూడా ఆరా తీస్తున్నట్లు ఎస్పీ తెలిపారు.

# ఇజ్రాయెల్‌కు మొదలైన కౌంట్‌డౌన్

## అమెరికా అధ్యక్షుడు బైడెన్ సంచలన వ్యాఖ్యలు



**వాషింగ్టన్, డిసెంబరు 15:** గాజాలో గత రెండు నెలలుగా ఇజ్రాయెల్ జరుపుతోన్న దాడుల్లో ఇప్పటివరకూ 18 వేల మందికిపైగా ప్రాణాలు కోల్పోయారు. బాంబు దాడులతో కూలిన భవనాల శిథిలాల కిందే మరెంతోమంది చిక్కుకుపోయారు. వారి ఆచూకీ తెలియడం లేదు. మొత్తం 23 లక్షల మంది గాజా వాసుల్లో 80 శాతం తాము నివసిస్తున్న నివాసాలను వదిలేసి ప్రాణభయంతో వలస వెళ్లారు. ఇదిలా ఉండగా ఇజ్రాయెల్-హమాస్ మధ్య రెండు నెలలుగా సాగుతోన్న యుద్ధం విషయంలో అమెరికా స్వరం మారింది. ఆ దేశ ప్రధానమంత్రి బెంజిమిన్ నెతన్యాహును అగ్రరాజ్యాధినేత జోబైడెన్ కఠిన పదజాలంతో హెచ్చరించారు. ఇజ్రాయెల్‌కు ప్రస్తుతం అమెరికా, ఐరోపా సమాఖ్యసహా అంతర్జాతీయ మద్దతు ఉందని.. కానీ, క్రమంగా దానిని కోల్పోవడం మొదలైందని ఆయన వ్యాఖ్యానించారు. ముఖ్యంగా గాజాలో విచక్షణారహితంగా చేస్తున్న దాడులే దీనికి ప్రధాన కారణమని బైడెన్ పేర్కొన్నారు. అమెరికా రాజధాని నగరం వాషింగ్టన్ డీసీలో జరిగిన ఓ కార్యక్రమంలో బైడెన్ ఈ వ్యాఖ్యలు చేశారు. దీర్ఘకాలిక పరిష్కారానికి నెతన్యాహు ప్రభుత్వం అడ్డుపుల్ల వేస్తోందని ఆయన విమర్శించారు. గత అక్టోబరు 7వ తేదీ నాటి క్రూరత్వానికి ప్రతిస్పందనగా ఇజ్రాయెల్‌కు మద్దతు ఇవ్వాల్సిన అవసరాన్ని ఆయన పునరుద్ఘాటించారు. అయినప్పటికీ, అమాయక పాలస్తీనియనన్లను రక్షించే ప్రాముఖ్యతను కూడా బైడెన్ నొక్కి చెప్పారు. రెండో ప్రపంచ యుద్ధ సమయంలో మిత్రరాజ్యాల చర్యలతో ప్రస్తుత పరిస్థితిని నెతన్యాహు పోల్చడంపై బైడెన్ కౌంటర్ ఇచ్చారు. అమెరికా అధ్యక్షుడు మాట్లాడుతూ యుద్ధం తర్వాత అంతర్జాతీయ సంస్థలు మళ్లీ అలా జరగకుండా చూసేందుకు ఏర్పాటు చేశాయన్నారు. 9/11 దాడుల తర్వాత అమెరికా గతంలో చేసిన తప్పులను కకూడా అతను అంగీకరించారు. 'నెతన్యాహు నాకు మంచి మిత్రుడు..కానీ, ప్రభుత్వంతో సహా ఆయన మారాల్సిన అవసరం ఉంది..ఆయన ఓ నిర్ణయం తీసుకోవడాన్ని అక్కడి ప్రస్తుతం అతివాద సంకీర్ణ ప్రభుత్వం కఠినంగా మార్చేసింది. కొన్ని అంశాలను బిబి (నెతన్యాహు నిక్‌నేమ్) అర్థం చేసుకోడాడని నేను భావిస్తున్నాను. కానీ, ఆయన కేబినెట్, జాతీయ భద్రత మంత్రి బెన్‌గ్వీర్ ఎంతవరకు అర్థం చేసుకొంటారో చెప్పలేను..ఆయనతో ఇప్పటికే పలుసార్లు మాట్లాడాను ఇజ్రాయెల్ రక్షణ బాధ్యత అమెరికాతో ముడిపడి ఉంది.. కానీ, గాజాలో విచక్షణారహిత బాంబింగ్ వల్ల ప్రస్తుతం వారు మద్దతు కోల్పోవడం మొదలైంది' అని వ్యాఖ్యానించారు.

అంతేకాదు, 9/11 దాడుల అనంతర పరిణామాల నుంచి ఇజ్రాయెల్ పెద్దగా పాఠాలు నేర్చుకోలేదని బైడెన్ అభిప్రాయపడ్డారు. తాజా వ్యాఖ్యలతో జోబైడెన్, నెతన్యాహు తిరస్కరించారు. ముఖ్యంగా డెమొక్రటిక్ పార్టీకి విరాళాలు ఇచ్చే వారి నుంచి ఒత్తిడి పెరగడం బైడెన్ స్వరంలో మార్పునకు కారణమైంది. మరోవైపు ఎర్రసముద్రంలో హౌతీ రెబల్స్ తరచూ తమదేశ నౌకలను లక్ష్యంగా చేసుకొని దాడులు చేయడంపై ఇజ్రాయెల్ ఆగ్రహంగా ఉంది. ఈ క్రమంలో అమెరికా చర్యలు తీసుకోకపోతే తామే రంగలోకి దిగుతామని నెతన్యాహు హెచ్చరించారు. ఇజ్రాయెల్ దాడుల్లో ఇప్పటి వరకు 18,400 మంది ప్రాణాలు కోల్పోయారని, వీరిలో ఎక్కువ మంది పౌరులే ఉన్నారని హమాస్ ఆరోగ్య మంత్రిత్వ శాఖ వెల్లడించింది.



# గాజా ఆపరేషన్ తీవ్రత తగ్గించండి..

## ఇజ్రాయెల్‌ను కోరిన అమెరికా

**జెరూసలెం, డిసెంబరు 15:** గాజా ఆపరేషన్ తీవ్రతను తగ్గించాలని ఇజ్రాయెల్‌ను ఇటీవల అమెరికా కోరినట్లు తెలిసింది. అదే సమయంలో పౌరుల భద్రత విషయంలో మరింత శ్రద్ధ చూపాలని సూచించినట్లు తెలిసింది. ఇటీవల అమెరికా జాతీయ భనరదతా సలహాదారు జాక్ సలీవాన్, ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహుతో భేటీ అయ్యారు. దీనికి సంబంధించిన విషయాలను వివరిస్తూ అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ కీలక వ్యాఖ్యలు చేశారు. 'పౌరుల ప్రాణాలు కాపాడడంపై దృష్టిపెట్టాలని తాను కోరుకుంటున్నట్లు వారికి చెప్పాను' అని బైడెన్ ఇటీవల వాషింగ్టన్‌లో వెల్లడించారు. మరోవైపు శ్వేతసౌధం కూడా ఈ విషయంపై స్పందించింది. 'సమీప భవిష్యత్తులో ఆపరేషన్ తీవ్రతను తగ్గించాలన్న అమెరికా విజ్ఞప్తిపై చర్చించేందుకు సలీవాన్ ఇజ్రాయెల్‌కు వెళ్లారు. దీనికి సంబంధించిన గడువు అయితే ఏమీ లేదు. ఈ అభ్యర్థనకు సంబంధించిన వాషింగ్టన్ ఎలాంటి షరతులను విధించలేదు. కానీ ప్రస్తుత ఆపరేషన్‌పై మాత్రం సలీవాన్ ఇజ్రాయెల్‌ను కఠిన ప్రశ్నలు అడిగారు. ఈ యుద్ధం త్వరగా ఆగిపోవాలని మేము అనుకొంటున్నాం. హమాస్ వెనక్కి తగ్గినా, ఇప్పటికిప్పుడు యుద్ధం ఆగిపోదు. హమాస్‌ను పూర్తిగా నాశనం చేస్తారు' అని శ్వేతసౌధం ప్రతినిధి జాన్ కిర్బీ పేర్కొన్నారు. యూదు సంస్థలపై దాడులకు కుట్రపన్నారన్న అనుమానంతో ఐరోపా దేశాల్లో ఏడుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకొన్నారు. వీరిలో నలుగురికి హమాస్‌తో సంబంధాలున్నట్లు తేలింది. వీరిలో ముగ్గుర్ని బెర్లిన్‌లో, ఒకరిని నెదర్లాండ్స్‌లో అరెస్టు చేశారు.ఇక జర్మనీలో అరెస్టైన వారు ఉగ్రదాడికి ఇప్పటికే సిద్ధమైనట్లు తెలుస్తోంది. వీరిని లెబనాన్‌లోని హమాస్ నాయకులు పంపించినట్లు సమాచారం.

# మోడీకి 14 దేశాల అత్యున్నత జాతీయ పురస్కారాలు




**న్యూఢిల్లీ,డిసెంబరు15:** ప్రధాని మోడీకి 2014 నుంచి ఇప్పటి వరకు 14 దేశాలు అత్యున్నత జాతీయ పురస్కారాలను అందజేశాయని విదేశీ వ్యవహారాల మంత్రి వి. మురళీధరన్ వెల్లడించారు. 2018లో అత్యున్నత పర్యావరణ అవార్డును మోడీకి ఐక్యరాజ్యసమితి ప్రధానం చేసిందని గుర్తు చేశారు. ఓ సభ్యుడు అడిగిన ప్రశ్నకు సమాధానంగా మంత్రి రాజ్యసభకు వీటి వివరాలను తెలిపారు. ప్రపంచ స్థాయి, ద్వైపాక్షిక అంశాల్లో మోడీ చూపిన రాజనీతిజ్ఞత, నాయకత్వ పటిమకు గుర్తింపుకు ఆయా పురస్కారాలు లభించాయన్నారు. ఇజ్రాయెల్‌లో పనిచేస్తున్న పాలస్తీనా కార్మికుల స్థానంలో భారతీయ కార్మికులను నియమించే విషయాన్ని ఆ దేశంతో చర్చించలేదని విదేశీ వ్యవహారాల సహాయ మంత్రి వి. మురళీధరన్ తెలిపారు. కాంగ్రెస్ ఎంపీ దేశంలో చర్చించలేదని విదేశీవ్యవహారాల సహాయ మంత్రి వి.మురళీధరన్ తెలిపారు. కాంగ్రెస్ ఎంపీ కె.సి. వేణుగోపాల్ అడిగిన ప్రశ్నకు మంత్రి ఈ సమాధానమిచ్చారు. హమాస్‌తో ఘర్షణల నేపథ్యంలో ఇజ్రాయెల్‌లోని నిర్మాణ రంగం దాదాపు లక్ష మంది కార్మికులను నియమించుకోవాలని భావిస్తోందని, దీనికిగాను భారతీయ కార్మికులవైపు ఆ దేశం చూస్తోందని వార్తలు వచ్చాయి. విమానాల్లో రేడియో అల్టీమీటర్లకు 5జీ నెట్‌వర్క్‌తో అంతరాయాలు ఏర్పడే అవకాశముందని కేంద్ర ప్రభుత్వం లోక్‌సభకు వెల్లడించింది.అయితే, ఈప్రభావం అంచనా వేసేందుకు దేశీయంగా తాము ఎలాంటి అధ్యయనం చేయలేదని స్పష్టం చేసింది. ఇతర దేశాల అధ్యయనాలు, తీసుకొన్న చర్యలను విమానయాన డైరెక్టరేట్ జనరల్ (డీజీసీఏ) అధ్యయనం చేసినట్లు ఈ శాఖ సహాయ మంత్రి వికెసింగ్ తెలిపారు. అమెరికా అధికారులు గత అయిదేళ్లలో భారత్‌నుంచి 2,00,760 మంది అక్రమ వలస దారులను ఎదుర్కొన్నట్లు విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి వి. మురళీధరన్ పార్లమెంటుకు తెలిపారు. అమెరికా ఆర్థిక సంవత్సరం 2022-23లో అత్యధికంగా 96,917 కేసులు ఇలాంటివి నమోదైనట్లు వెల్లడించారు. యూఎస్ సరిహద్దు దాటుతూ ప్రాణాలు కోల్పోయిన భారతీయుల వివరాలు అందుబాటులో లేవన్నారు.



# 'ప్లాన్-బి 'రచించి ఆధారాలు తగలబెట్టి!

**న్యూఢిల్లీ,డిసెంబరు15:** పార్లమెంటు అలజడిలో పాల్గొన వారితో సంబంధమున్న రాజస్థాన్‌కు చెందిన మహేశ్,కైలాశ్ మరో ఇద్దరు అనుమానితులను ఢిల్లీ పోలీసు విభాగానికి చెందిన స్పెషల్ సెల్ అరెస్ట్ చేసింది.పార్లమెంటులో అలజడికి సంబంధించి ఇప్పటికే ఐదుగురుకాగా ..కీలక నిందితుడిగా భావిస్తున్న లలిత్ ఝూ రాత్రి పోలీసులకు లొంగిపోయాడు. ఇదే సమయంలో వీరితో సంబంధమున్న కైలాశ్ అనే రాజస్థాన్‌కు చెందిన మరో ఇద్దరు అనుమానితులను ఢిల్లీ పోలీసుల విభాగానికి చెందిన స్పెషల్ సెల్ అరెస్టు చేశారు.లలిత్ ఝూతోపాటు ఈ ఇద్దరిని వేర్వేరుగా విచారించిన పోలీసులకు ఓ ఆసక్తికరమైన విషయం తెలిసింది. పార్లమెంటులో అలజడి సృష్టించేందుకు తాము పన్నిన ప్లాన్ విఫలమైతే..ప్రత్నామ్నాయ ప్రణాళికను కూడా సిద్ధం చేసుకున్నట్లు వెల్లడైంది. అంతేకాకుండా ఆధారాలను నాశనం చేసేందుకు నలుగురు నిందితుల మొబైల్ ఫోన్లను లలిత్ ఝూ దహనం చేసినట్లు ప్రాథమిక విచారణలో తేలింది. ఒరిజనల్ ప్లాన్ ప్రకారం నీలం..అమోల్‌లు పార్లమెంటుకు చేరుకొని నిరసన తెలియజేయాలి. ఒకవేళ ఇది సాధ్యం కాని పక్షంలో ప్లాన్-బి ప్రకారం మహేశ్.కైలాశ్‌లు మరో మార్గంలో అక్కడికి చేరుకొని మీడియా కెమెరాల ముందు రంగు పొగగొట్టాలను తెరచి ఆందోళన చేయాలని భావించారట. అయితే గుర్‌గ్రాంలో వీరంతా తలదాచుకున్న విక్కీ ఇంటికి చివరి నిమిషంలో మహేశ్,కైలశ్‌లు చేరుకోలేదు. దీంతో నీలమ్, అమోల్,శిందేలే ఈ ప్లాన్ అమలు చేయాలని చెప్పేశారు. పార్లమెంటులో అలజడి సంబంధించి ఇప్పటి వరకు ఐదుగురు అరెస్టయ్యారు. వీరితో సంబంధమున్న మహేశ్ కైలశ్ అనే రాజస్థాన్‌కు చెందిన మరో ఇద్దర్ని పోలీసులు తాజాగా అరెస్టు చేశారు. వీరంతా సోషల్ మీడియాలో ఏర్పాటు చేసుకున్న 'జస్టిస్ ఫర్ అజాద్ భగత్ సింగ్ గ్రూపుకుచెందినవారు కాగా, వీరి నుంచి పోలీసులు కీలక విషయాలు రాబడుతున్నారు.

# లైవ్‌లో మరో పుతిన్..రష్యా అధినేత షాక్!



**మాస్కో, డిసెంబరు 15:** రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ఓ అనూహ్య అనుభవం ఎదురైంది. మాస్కోలో వార్షిక విలేకరుల సమావేశంలో పాల్గొన్న ఆయన్ను ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్, దాని వల్ల వచ్చే ప్రమాదాల గురించి ప్రశ్నించారు. ఆ ప్రశ్న అడిగింది అచ్చం పుతిన్ వలే ఉన్న మరో వ్యక్తి. లైవ్‌లో తన డబుల్‌ను చూడగానే రష్యా అధ్యక్షుడు అవాక్కయ్యారు. ఇంతకీ అదేలా సాధ్యమనుకుంటున్నారా? అదంతా కృత్రిమ మేధ మాయనండి! ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్‌నసతో అచ్చం పుతిన్ పోలిన ఓ కృత్రిమ వ్యక్తిని సృష్టించారు. ఎఐ పుతిన్ విలేకరుల సమావేశంలో రష్యా అధ్యక్షుడితో మాట్లాడారు. 'నేను సెయింట్ పీటర్స్ బర్గ్ స్టేట్ యూనివర్శిటీ విద్యార్థిని. మి మ్మల్ని ఓ ప్రశ్న అడగాలనుకుంటున్నా. మిమ్మల్ని పోలిన వ్యక్తులు చాలా మంది ఉన్నారన్నది నిజ మేనా? ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్‌తో మన జీవి తాలకు ఎలాంటి ముప్పు ఉందనుకుంటున్నారు?' అని ఆ పుతిన్ డబుల్ ప్రశ్నించారు. ఆ ఏఐ మాయను చూసి ఒకింత ఆశ్చర్యపోయిన పుతిన్, కాసేపు మౌనంగా ఉన్నారు. ఆ తర్వాత రష్యా అధినేత మాట్లాడుతూ,' నన్ను పోలిన తొలి వ్యక్తివి నువ్వే. నువ్వు నాలాగే ఉండొచ్చు. నాలాగే మాటాడొచ్చు. కానీ అచ్చం నాలాగే ఉండే వ్యక్తి నాలాగే మాట్లాడే వ్యక్తి ఒకే ఒక్కరు ఉన్నారు. అది నేనే అని అన్నారు. అయితే అప్పటికే కొన్ని గంటల పాటు విలేకరుల సమావేశంలో ఉన్న పుతిన్, ఈ ప్రశ్నతో ఒకింత అసహనానికి గురైనట్లు తెలుస్తోంది. ఏదేమైనా ప్రస్తుతం ఇందుకు సంబంధించిన దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతున్నాయి. అచ్చం పుతిన్‌ను పోలిన వ్యక్తులు రష్యాలో చాలా మంది ఉన్నారని గత కొన్నేళ్లుగా ప్రచారం జరుగుతోంది. రష్యా అధ్యక్షుడి అనారోగ్యాన్ని దాచిపెట్టేందుకు, చాలా బహిరంగ కార్యక్రమాల్లో ఆ నకిలీ పుతిన్‌లే పాల్గొంటారనే వదంతులున్నాయి. అయితే వీటిని క్రెమ్లిన్ ఎప్పటికప్పుడు ఖండిస్తూనే ఉంది. ఇదిలా ఉండగా, గత 24 యేళ్లుగా రష్యాను పాలిస్తూ, మరోమారు అధ్యక్ష పదవికి పోటీ చేస్తున్నారు.









శుక్రవారం అసెంబ్లీలో గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ ప్రసంగించిన సందర్భంగా సభకు హాజరైన బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల ఎమ్మెల్యేలు

# త్వరలో కొత్త రేషన్ కార్డుల జారీ

### కొత్త విధివిధానాలు

### రూపొందిస్తున్న అధికారులు

**హైదరాబాద్, డిసెంబరు 15, ప్రభాతవార్త :** తెలంగాణలో కొత్త రేషన్ కార్డుల జారీ దిశగా ప్రభుత్వం కసరత్తు ప్రారంభించింది. ఇందులో భాగంగా త్వరలోనే కొత్త దరఖాస్తులు స్వీకరించాలని నిర్ణయించింది. దీనికి సంబంధించి కాంగ్రెస్ ప్రభుత్వం విధివిధానాలను రూపొంది స్తున్నది. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే కొత్త రేషన్ కార్డులు జారీ చేయనున్నట్లు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ప్రకటించింది. దీంతో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరడంతో ఇప్పుడున్న రేషన్ కార్డులపై తాజాగా సమీక్ష నిర్వహించింది. కొన్ని నెలలుగా రేషన్ తీసుకోని కార్డులు ఉంచాలా తీసివేయాలా అనే అంశంపై అధికారులతో చర్చలు జరిపిన ప్రభుత్వం అసలైన అర్హులకే కార్డులు అందేలా చర్యలు చేపట్టింది. అయితే, కొత్త రేషన్ కార్డులకు అర్హులు ఎవరనే అంశంపై నిర్ధారించడానికి ప్రభుత్వం చర్చలు కొనసాగిస్తోంది. సంక్షేమ పథకాలకు, రేషన్ కార్డులకు అనుసంధానం లేకుం డా ఉండేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం భావిస్తు న్నట్లు సమాచారం. సంక్షేమ పథకాలకు రేషన్ కార్డు అనుసంధానం చేసిన పక్షంలో కార్డుల సంఖ్య మరింతగా పెరిగే అవకాశం ఉందన్న ఆలోచ నలో ఉన్న ప్రభుత్వం కొత్త కార్డుల జారీకి ఆదాయ పరిమితి ఎంత విధించాలనే దానిపై ఈ వారంలో స్పష్టత ఇచ్చే అవకాశం ఉంది. రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు ఈ ప్రభుత్వంలోనైనా తమకు కార్డులు వస్తాయని ఎదురు చూస్తున్నారు.

# నేటితో లాసెట్ రెండో విడత కౌన్సెలింగ్ వెబ్ఆప్షన్లకు తుదిగడువు

### 19న సీట్ల కేటాయింపు

**హైదరాబాద్, డిసెంబరు 15, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని లా కోర్సుల్లో అడ్మిషన్ల కోసం నిర్వహిం చిన లాసెట్-2023, పీజీ లాసెట్-2023కి సంబంధించిన రెండోవిడత కౌన్సెలింగ్కు సంబం ధించిన వెబ్ ఆప్షన్లకు నేడు(శనివారం) తుది గడువు. రెండో విడత కౌన్సెలింగ్లో భాగంగా ఈ నెల 11 నుంచి 13 వరకు దరఖాస్తులకు అవకాశం కల్పించగా.. 14 నుంచి నేటి వరకు వెబ్ ఆప్షన్లకు అవకాశం కల్పించారు. నేడే వెబ్ ఆప్షన్లకు ఎడిట్ సౌకర్యం కూడా అకాశమిచ్చారు. వెబ్ఆప్షన్లు ఇచ్చిన వారికి ఈ నెల 19న సీట్ల కేటాయింపు చేస్తారు. సీటు పొందినవారు ఈ నెల 20 నుంచి నుంచి 23వరకు ఆయా కాలేజీల్లో చేరాల్సి ఉం టుంది. రాష్ట్రంలో 22 కాలేజీల్లో సుమారు 8000 వరకు లాకోర్సుల్లో సీట్లు అందుబాటులో ఉన్నాయి.

# నేడు ప్రభుత్వ పాఠశాలల్లో పేరెంట్ టీచర్స్ మీటింగ్

### పాఠశాల విద్య డైరెక్టర్ ఆదేశాలు

**హైదరాబాద్, డిసెంబరు 15, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో పేరెంట్ టీచర్స్ మీటింగ్(పీటీఎం)ను నిర్వహించనున్నారు. రాష్ట్రం లో ఉన్న పాఠశాలల్లో నేడు(శనివారం) పీటీఎం సమావేశాలను నిర్వహించాలని పాఠశాల విద్య డైరెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. పాఠశాలల్లో విద్యార్థుల అభ్యసనపై సమీక్షించడంతోపాటు.. విద్యార్థులకు సంబంధించిన నైపుణ్యాలపై వారి తలి దండ్రులతో చర్చించి తగిన నిర్ణయాలు తీసు కోవాలని సూచించారు. రాష్ట్రంలోని ప్రతి పాఠ శాలలో జరిగేలా చూడాల పాఠశాల విద్య డైరెక్టర్ జిల్లా విద్యాశాఖాధికారులను ఆదేశించారు. వారు ఎంఈవోలను ఆదేశించి అన్ని పాఠశాలల్లో సమా వేశాలు తప్పకుండా జరిగేలా చూడాలన్నారు. అలాగే పాఠశాలల్లో ఉన్న సమస్యలను పరిష్కరిం చుకునేలా వారి స్థాయిలో ఉన్న వాటిపై చర్చించి నిర్ణయం తీసుకోవాలని సూచించారు. తొలిమెట్టుపై సమీక్షించుకోవాలని సూచించారు. వాటిపై నిర్ణయం తీసుకోవాలన్నారు.

# బంధుత్వాలను తలపించిన ఉభయసభల సమావేశం

**హైదరాబాద్, డిసెంబరు 15, ప్రభాతవార్త:** తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం సందర్భంగా గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ ఉభయసభలను ఉద్దేశించి శుక్రవారం ప్రసంగిం చారు. తెలంగాణలో కొలువైన కొత్త ప్రభుత్వానికి ఆమె అభినందనలు తెలిపారు. గవర్నర్ ప్రసం గంలో ఉభయ సభల సమావేశంలో పలువురు శాసనసభ్యులు దంపతులుగా, తండ్రీ కొడుకులు, అన్నదమ్ములుగా, బావాబామ్మర్దులుగా బంధు త్వంతో ఉండటంతో ప్రత్యేక ఆకర్షణీయంగా నిలిచారు. కాంగ్రెస్ నుంచి గెలిచిన ఉత్తమ్కుమార్ (హుజుర్నగర్), పద్మావతి(కోదాడ) దంపతులు సభలో ఉన్నారు. కోమటిరెడ్డి బ్రదర్స్, నల్లగొండ ఎమ్మెల్యే కోమటిరెడ్డి వెంకటరెడ్డి, మునుగోడు ఎమ్మెల్యే రాజ్గోపాల్రెడ్డి అదేవిధంగా బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్, గడ్డం వివేక్ వారి సమీప బంధువు స్పీకర్ గడ్డం ప్రసాద్కుమార్ సభలో హాజ రయ్యారు. అదేవిధంగా కూచుకుళ్ల దామోదర్రెడ్డి, రాజేశ్రెడ్డి ఉన్నారు. ఇదేసభలో బావమరదలుగా హరీశ్రావు-కవిత, బావబామ్మర్దిగా హరీష్రావు కెట ఆర్ అన్నచెల్లెలుగా కెటిఆర్, కవిత బంధుత్వంతో ఉన్నారు, మేడ్చల్ రంగారెడ్డి మర్రి రాజశేఖర్రెడ్డి మామాఅల్లుడు వరసతో ఈ సభలో వున్నారు.

# వరహావతారంలో భద్రాద్రి రామయ్య దర్శనం

### పరవశింపజేసిన సాంస్కృతిక కార్యక్రమాలు

### నేడు నరసింహావతారంలో దర్శనమివ్వనున్న రాముడు



**భద్రాచలం కల్చరల్, ప్రభాతవార్త :** భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి దేవస్థానంలో బుధవారం ప్రారంభమైన అధ్యయనోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో శ్రీసీతారామచంద్రమూర్తి శుక్రవారం దశవతారాల లోని మూడవ అవతారమైన వరహావతారంలో భక్తులకు దర్శనమిచ్చి ఆశీర్వదించారు. రామయ్యను మొదటగా అర్చకస్వాములు వరహావతారంలో అలంకరించి ప్రత్యేక పల్లకీలో బేడా మండపానికి తీసుకుని వచ్చి ఆశీనులను చేశారు. ప్రత్యేక పూజల అనంతరం శ్రీస్వామి వారిని ఊరేగింపుగా దేవస్థాన దక్షిణ ద్వారం గుండా మెట్ల నుండి బయటకు తీసుకుని వచ్చి దేవస్థాన పురవీధులలో మేళతాళాలు మంగళవాయిద్యాలు వేదమంత్రాలు నడుమ ఊరేగించారు. ఊరేగింపుగా బయలుదేరిన శ్రీస్వామి వారి పల్లకీ ముందు దేవస్థాన అధికారులు కొబ్బరికాయపై హారతి కర్పూరం పెట్టి హారతి ఇచ్చి కొబ్బరి కాయ కొట్టి ఊరేగింపును ప్రారంభించారు. అదేవిధంగా భక్తజనం శ్రీస్వామి వారికి హారతులు పట్టి, పుష్పఫలాలు నివేదించి కొబ్బరి కాయలు కొట్టి నీరాజనం పలికారు. స్వామి వారి ముందు భద్రాచలంకు చెందిన కృష్ణప్రేమ కోలాట భజన మండలి కోలాటం ఆకట్టుకుంది. ఊరేగింపు అనంతరం శ్రీస్వామి వారిని మిథిలాస్టేడియంలో భక్తుల సందర్శనార్థం ఆశీనులను చేశారు. అర్చకస్వాములు పొడిచేటి రామభద్రాచార్యులు శ్రీస్వామి వారి వరహావతార విశిష్టతను భక్తులకు వివరించారు. ఈ సందర్భంగా రామభద్రాచార్యులు ప్రసంగిస్తూ .. ప్రజాసృష్టి చేద్దామనుకున్న స్వయంభువుని, బ్రహ్మాదుల మొర విన్న నారాయణుడు నీటిలో మునిగి ఉన్న భూమిని పైకి తీయడానికి వరాహావతారాన్ని ధరించి భూమిని తన కోరలతో పైకెత్తాడు. లోక కంఠకుడైన హిరణ్యా క్షుడిని సంహరించి భూమిని రక్షించాడు.

**పరవశింపజేసిన చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు**

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం లో బుధవారం నుండి జరుగుతున్న వైకుంఠ ఏకాదశి అధ్యయనోత్సవాలల్లో భాగంగా పలు భక్తబృందాలు తమ కళాపోషణతో భక్తులను తన్మయత్వంతో పరవశింపజేస్తున్నారు. ఈ నేపథ్యంలో శుక్రవారం మధ్యాహ్నం మిథిలా స్టేడియంలో 2 గంటల నుండి 4 గంటల వరకు విజయవాడకు చెందిన జీ.జే.సుధాకర్ సీతాకళ్యాణ - హరికథ వినిపిం చారు. ఈ హరికథ కార్యక్రమంలో దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎల్.రమాదేవి పాల్గొని ఆలకించారు. తన ప్రియభక్తుడైన ప్రహ్లాదుని అనేక బాధలకు గురి చేస్తున్న హిరణ్యకశిపుడు అనే రాక్షసుని సంహరించడానికై నారాయణుడు నరసింహావ తారాన్ని ధరించాడు. ఈ అవతారము నిడివి స్వల్పకాలికమైనా .. భగవానుని సర్వవ్యాపకతను తెలియజేస్తుంది.

# ఇక మేడారం పనులపై దృష్టి పెట్టండి!

### అధికారులు తక్షణమే పనులు చేపట్టాలి

### భక్తుల రద్దీ పెరుగుతున్నందున సౌకర్యాల కల్పన అవసరం

### 18న జాతరపై మేడారంలో మంత్రుల సమీక్ష

### ములుగు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

**మేడారం, ప్రభాతవార్త :** ఇక మేడారం పనులపై దృష్టి పెట్టమని ఏ శాఖ అధికారులు కూడా ఆలస్యం చేస్తే బాగోదని కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు. మేడారాన్ని శుక్రవారం సందర్శించి ఐటిడిఏ క్యాంపు కార్యాలయంలో ఆయా శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. అనంతరం జాతర పరిసరాల్లో పర్యటించారు. ఇప్పటికి ఎప్పుడో నిధులు మంజూరు కావాల్సి ఉందని, ఎన్నికల నిర్వహణ మూలంగా ప్రజాప్రతినిధులు, అదికారులు విధుల నిర్వహణ పోయినందువల్ల జాతర పనులు వెనుకపడి పోయాయన్నారు. ఇప్పుడు కొత్తగా ఏర్పడిన ప్రభుత్వం మేడారంపై దృష్టి పెట్టింది. ముఖ్యంగా ప్రతిపాదనలు ఇది వరకే పంపిన ప్రకారంగా ఫైళ్ళు దగ్గర ఉంచుకుని పనుల వద్దకు వెళ్ళండి. పనులు చేపట్టి ప్రారంభించి భక్తులకు అనుగుణంగా చేపట్టాలన్నారు. భక్తులు ఎక్కువగా పొరుగు రాష్ట్రాల నుండి వస్తున్నారు. అంతర్గత రోడ్ల మరమ్మత్తు, జంపన్నవాగుల నల్లాల పనులు దేవాదాయ శాఖ



అధికారులు, కూలిన కళ్యాణ కట్టల నిర్మాణం పారిశుధ్య పనులపై దృష్టి పెట్టాలన్నారు. అధికారులందరూ పాత వాళ్లే అయినందున ఇబ్బందులు ఏమీ తలెత్తవన్నారు. ఏమైనా సమస్యలు ఏర్పడితే ఉన్నతాధికారుల దృష్టికి తేవాలన్నారు.

**ఐటిడిఏ అధికారులు కూడా మేడారంలోనే..**

జాతర పనుల్లో బాగంగా ఐటిడిఏ అధికారులు అంతా మేడారంలోనే సగ భాగం పనులను చూసు కుంటారని తెలిపారు. భక్తుల రద్దీ పెరిగినందున ఎప్పటికప్పుడు పనులు వేగం చేయాల్సి ఉంటుంది. గతంలో జరిగినట్లు కాకుండా వచ్చే ఫిబ్రవరిలో జరిగే మహాజాతర ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్నారు. కాబట్టి అధికారులు ఏమర పాటు ఉండకూడదు. అధికారులంతా స్థానికంగా ఉంటారు. మంత్రులు పనులపై దృష్టి పెడతారని తెలిపారు.

**18న జాతరపై మంత్రుల సమీక్ష**

ఈ నెల 18వ తారీఖున ఇద్దరు మంత్రులు వస్తున్నారని, జాతరపై సమీక్ష నిర్వహిస్తారని అన్ని శాఖల అధికారులు చేపట్టిన పనులకు సంబంధించిన ఫైళ్ళు వెమ్మటి తీసుకురావాలి. గతంలో మాదిరిగానే విషయం అడిగినా నాపై అధికారులు రాలేదు .. వాళ్లకు తెలియజేస్తాను .. అనేది లేకుండా మంజూరైన నిధులెన్ని ఎక్కడెక్కడ చేపడతారో సమీక్షలోనే సమాధానం ఉంటుంది. దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, శిశు సంక్షేమ, పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క, మరికొందరు మంత్రులు పనులపై శ్రద్ధ చూపుతారని ఆయన అన్నారు.

# చిన్నారిని చిదిమేసిన స్కూల్ బస్సు

### చక్రాల కిందపడి మూడేళ్ల బాలుడి మృత్యువాత

**హైదరాబాద్ (కుషాయిగూడ), డిసెంబరు 15, ప్రభాతవార్త :** బస్సు చక్రాల కింద పడి మూడేళ్ల చిన్నారి బతుకు చితికి పోయిన హృదయ విదారకమైన ఉదంతం చర్లపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం చర్లపల్లి బి.ఎన్.రెడ్డి నగర్ కాలనీలో స్థానికంగా నివసించే మంగ అనే మహిళలకు ముగ్గురు పిల్లలు. తాగుడుకు బానిసైన భర్త వదిలేయడంతో ముగ్గురు పిల్లలతో కలిసి తల్లిదండ్రుల వద్ద ఉంటూ ఇళ్ళల్లో పాచి పని చేసుకుంటూ ముగ్గురు పిల్లలను పోషించుకుంటోంది. పెద్ద పిల్లలు ఇద్దరినీ శ్రీ సాయి మోడల్ స్కూల్ చదివిస్తుంది. రోజూ మాదిరిగానే శుక్రవారం ఉదయం ప్రణయ్ (3)తో పాటు తన అక్క, అన్నను బస్సు ఎక్కించేందుకు వాళ్ళ అమ్మమ్మ ఇంటికి సమీపంలో ఉన్న కూడలి వద్దకు వచ్చింది. పక్కనే ఉన్న అరుగుపై మృత బాలుడు ప్రణయ్ను కూర్చోబెట్టిన ఆమె పిల్లలు ఇద్దరినీ బస్సు ఎక్కించింది. ఈలోగా ప్రణయ్ అరుగు దిగి రోడ్డుపైకి పరుగెత్తుకుంటూ రావడం ఎవరూ గమనించలేదు. డ్రైవర్ బస్సును ముందుకు కదిలించడం, చక్రాలకింద పడి ప్రణయ్ తల చితికి మాంసం ముద్దలా మారడం క్షణాల్లో జరిగిపోయింది. విషయం గమనించిన స్థానికులు బస్సు డ్రైవర్ను పట్టుకొని పోలీసులకు సమాచారం ఇచ్చారు. మృతదేహాన్ని స్వాధీనం చేసుకొని కేసు దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ వై.మల్లికార్జునరెడ్డి తెలిపారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.




చిన్నారి మృతికి కారణమైన స్కూల్ బస్, చక్రాల కిందపడి మృతి చెందిన చిన్నారి (ఫైల్)

# నామినేటెడ్ పదవుల్లో మహిళలకు ప్రాధాన్యత ఇవ్వాలి

### మహిళా కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు సునీతరావు



**హైదరాబాద్, డిసెంబరు 15, ప్రభాతవార్త:** రాష్ట్రంలో మహిళలకు నామినేటెడ్ పదవులు ఇవ్వ డంలో ప్రాధాన్యత ఇవ్వాలని రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి మగవారితో ధీటుగా మహిళా కాంగ్రెస్ కార్యకర్తలు నేతలు పనిచేశారని మహిళా కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు మొగిలి సునీత రావు అన్నారు. శుక్రవారం ఇందిరాభవన్లో రాష్ట్ర మహిళా కాంగ్రెస్ కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలు అమలు చేయడంలో మహిళా కాంగ్రెస్ కార్యక్తలు ముందువరసలో ఉండాలని అన్నారు. సోనియా గాంధీ ఎంతో ప్రాధన్యతతో ఈ సంక్షేమ పథకాలకు రూపకల్పన చేశారని ఆమె అన్నారు. మహిళలకు అనే కార్పొరేషన్ల చైర్మన్ పదవులు ఇవ్వాలని కేవలం మహిళా కమిషన్, మహిళా ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్, ఉమెన్వెల్ఫర్ ఆర్వోలకు మాత్రమే మహిళలను పరిమితం చేయకూడదని ఆమె కోరారు.మైనింగ్, సివిల్సప్లై ఫుడ్ కార్పొరేషన్ ట్రాన్స్పోర్టు శాఖలో బ్రూవరేజి, వంటి అనేక కార్పొరేషన్లు నిర్వహించే సమర్థత మహిళలకు ఉందని ఆమె అన్నారు. మహిళా కాంగ్రెస్ను సంస్థాగతంగా మరింత బలోపేతం చేసి పార్లమెంట్ ఎన్నికలలో 17 ఎంపి సీట్లు గెలిచేలా చేస్తామని ఆమె వివరించారు,. బిఆర్ఎస్,బిజెపి, అమాద్మీ, బిఎస్పి,ఎంఐఎం పార్టీల నుంచి రాజీ నామాచేసి కాంగ్రెస్లో చేరినవారికి ఆమె కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో నీలం పద్మ, సదాలక్ష్మి, దుర్గారాణి,రజిత, ఉషశ్రీ, లక్ష్మి,కవిత మాధవి, సత్యప్రసన్న, విజయలక్ష్మి, వనిత, సరళ,రాజేశ్వరి, జయమ్మ, వసంత, తైసిన్సుల్తానా, పుష్పరెడ్డి, విదయ సుభాషిణి, అమృత, సంగీత ,లతా, రమాదేవి, అనిత, ఉమ, మండల పార్టీఅధ్యక్షులు బ్లాక్ పార్టీ అధ్యక్షులు పాల్గొన్నారు.

# ప్రజాభీష్టానికి అనుగుణంగా రాష్ట్రంలో పాలన

### టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షుడు మల్లు రవి

**హైదరాబాద్, డిసెంబరు 15, ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికా రం చేపట్టిన తరువాత ప్రజాభిష్ఠానికి అనుగుణంగా పాలన కొనసాగు తోన్న దని అందులో భాగంగా ఫార్మాసిటీని రద్దుచేశామని టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షుడు మల్లురవి అన్నారు. గాంధీభవన్లో విలేఖరులతో శుక్రవారం ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి ప్రజలు కోరుకునే ప్రజా పాలనను సమర్థవంతంగా చూపారని ఆయన అన్నారు. ఒకవైపు నిర్బంధాల ఇనుప కంచెలను తొలగించి ప్రజావాణితో ప్రజలకు పాలకులు దగ్గరైనారని ఆయన చెప్పారు. పాలకులు అంటే సేవకులు ప్రజల మధ్యలో ఉండాలని రేవంత్రెడ్డి చేసి చూపించారని అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామిలను అమలులో భాగంగా మహాలక్ష్మిలో భాగంగా ఉచిత బస్సు ప్రయాణం మొదలైందని అన్నారు. ఆరోగ్యశ్రీ ప్రారంభించి 10లక్షలకు వైద్య ఖర్చులు పెంచామని తెలిపారు.

**గోడమీది పిల్లులు చూసి భయపడొద్దు : నిరంజన్**

కాంగ్రెస్పార్టీ విజయం కోం పనిచేసిన నాయకులు, కార్యకర్తలు భయపడవద్దు ధైర్యంగా ఉండాలని టిపిసిసి ఉపాధ్యక్షుడు నిరంజన్ అన్నారు. పార్టీవిజయం కోసం చిత్తశుద్ధితో పనిచేసినవారికి న్యాయం జరుగుతోంది అని ఆయన అన్నారు. గోడమీది పిల్లులు వుంటాయి.. వారిని చూసి భయపడొద్దని ఆయన కోరారు.

# బిసిల డిమాండ్లు పరిష్కరించేలా చర్యలు తీసుకోండి

### ప్రత్యేక మంత్రిత్వ శాఖ.. బడ్జెట్పై కేంద్రానికి సిఫారసు చేయండి

### జాతీయ బిసి కమిషన్ చైర్మన్కు ఎంపి. ఆర్.కృష్ణయ్య వినతి



హంసరాజ్ గంగారామ్కు వినతిపత్రం ఇస్తున్న ఆర్.కృష్ణయ్య, గుజ్జ కృష్ణ తదితరులు

**హైదరాబాద్, డిసెంబరు 15, ప్రభాతవార్త:** దేశవ్యాప్తంగా ఉన్న బిసిల డిమాండ్లను పరిష్కరించే విధంగా కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడాలని జాతీయ బిసి కమిషన్ చైర్మన్ హంసరాజ్ గంగారం ను బిసిసంక్షేమసంఘం జాతీయ అధ్యక్షులు ఎంపి. ఆర్.కృష్ణయ్య కోరారు. ఈమేరకు శుక్రవారం ఢిల్లీలోని కమిషన్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ కేంద్రంలో బిసిలకు ప్రత్యేక మంత్రిత్వశాఖ ఏర్పాటు, కేంద్రబడ్జెట్లో బిసిల అభివృద్ధికి రెండు లక్షల కోట్లు కేటాయించే విధంగా కేంద్రానికి సూచించి విద్యా, ఉద్యోగ, శిక్షణ అభివృద్ధికి చర్యలు తీసుకోవాలన్నారు. స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్లుగడిచినా 56శాతం జనాభా గల బిసిలకు ప్రత్యేక మంత్రిత్వశాఖ ఏర్పాటు చేయకపోవడం వల్ల బిసికులాల అభివృద్ధి జరగడం లేదన్నారు. కేంద్రం ప్రభుత్వం దేశంలోని 75కోట్లమంది బిసిలకు 2వవేలకోట్లు కేటాయించి అవమానించిందన్న కృష్ణయ్య దేశవ్యాప్తంగా ఉన్న పలుడిమాండ్లను చైర్మన్ పరిశీలించి కేంద్రానికి సిఫారసు చేయాలని కోరారు.

# ఘనంగా బంగ్లాదేశ్ లిబరేషన్ గోల్డెన్ జూబ్లీ ఉత్సవాలు నిర్వహిద్దాం

### టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్, ఇన్చార్జి ఆర్గనైజేషన్ మహేశ్కుమార్గౌడ్

**హైదరాబాద్, డిసెంబరు 15, ప్రభాతవార్త:** బంగ్లాదేశ్ లిబరేషన్ వార్ గోల్డెన్ జూబ్లీ ఉత్సవాలు శనివారం ఘనంగా నిర్వహించాలని టిపిసిసి వర్కింగ్ ప్రసిడెంట్, ఇన్చార్జీ ఆర్గనైజర్ మహేశ్కుమార్గౌడ్ పిలుపునిచ్చారు.

ఇందులో భాగంగా హైదరాబాద్ లోని ఇందిరా భవన్లో శనివారం మధ్యాహ్నం 12గంటలకు "బంగ్లాదేశ్ లిబరేషన్ వార్ 1971" సినిమా ప్రదర్శిస్తారు. ఏఐసిసి పిలుపుమేరకు జరిగే బంగ్లాదేశ్ లిబరేషన్ గోల్డెన్జూబ్లీ ఉత్సవాలను కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాలు పార్టీ కార్యకర్తలు నాయకులుఅందరు వీలైనన్ని చోట్ల చేయాలని ప్రజలకు ఉక్కు మహిళ భారత తొలి మహిళా ప్రధానమంత్రి ధైర్యసహాసాలు వివరించాలని ఆయన కోరారు. జిల్లా కేంద్రాలలో కూడా ప్రొజెక్టర్లు ఏర్పాటుచేసి తెలంగాణ ప్రదేశ్కాంగ్రెస్ పంపినలింక్ను ప్రదర్శిం చాలని మహేశ్గౌడ్ ఆదేశించారు.

# జిఒ 317తో ఇబ్బంది.. మమ్మల్ని బదలీ చేయండి

### సిఎం రేవంత్కు పంచాయతీ కార్యదర్శుల వినతి

**హైదరాబాద్, డిసెంబరు 15, ప్రభాతవార్త:** గత ప్రభుత్వం అమలు చేసిన జీవో 317తో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని తెలంగాణ పంచాయతీ కార్యదర్శులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈమేరకు శుక్రవారం ప్రజావాణిలో సీఎం రేవంత్ రెడ్డికి వినతిపత్రం సమర్పించారు. గత ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాల వల్ల తాము తీవ్రంగా నష్టపోయామనీ, సర్వీసు కోల్పోవడంతో పాటు 300 కి.మీ.పైగా దూరానికి బదిలీ చేయబడ్డామని పేర్కొన్నారు. గత ప్రభుత్వం రెండేళ్ల కింద జీవో 317ను తీసుకొచ్చింది. దీని కారణంగా పల్లెల్లో విధులు నిర్వర్తిస్తున్న గ్రామ స్థాయి ఉద్యోగులైన పంచాయతీ కార్యదర్శులను దూరతీరాలకు బదిలీ చేశారు. ఈ విధంగా జరిపిన ట్రాన్స్ఫర్లలో సుమారుగా 250 మంది పంచాయతీ కార్యదర్శులకు తీవ్ర అన్యాయం జరిగిందని పేర్కొంటున్నారు. కొత్త గ్రామ పంచాయతీలు పంచాయతీరాజ్ చట్టం 2018 ప్రకారం ఏర్పడ్డాయి. ఈ చట్టం ప్రకారం వీటికి ఎలాంటి గ్రేడ్లు లేవు. అయినప్పటికీ నిబంధనలకు విరుద్ధంగా చట్టంలోని అసలు ఉద్దేశ్యానికి భిన్నంగా బదిలీలకు గత ప్రభుత్వం దిగిందని ఆరోపించారు. ఇదిలా ఉండగా, అప్పటి పంచాయతీరాజ్ కమషనర్ రెండేళ్ల కింద ఒక ప్రొసీడింగ్ తీసుకొచ్చారు. దీంతో గత రెండేళ్లుగా మానసికంగా, శారీరకంగా, ఆర్థికంగా అనేక ఇబ్బందులకు గురయ్యామని సీఎం దృష్టికి తీసుకొచ్చారు. కాగా, తాము ఇచ్చిన వినతిపత్రాన్ని తీసుకున్న ముఖ్యమంత్రి న్యాయం చేస్తామని హామీ ఇచ్చినట్లు పంచాయతీ కార్యదర్శులు వెల్లడించారు.

# అదనంగా పోస్టులను చేర్చి మెగా డిఎస్సీ నిర్వహించాలి

### రాష్ట్ర బిఎడ్, డిఎడ్ అభ్యర్థుల సంఘం విజ్ఞప్తి

**హైదరాబాద్, డిసెంబరు 15, ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే మెగా డీఎస్సీని నిర్వహిస్తామని ప్రకటించిన నేపథ్యంలో కొత్తగా చేర్చనున్న ఉపాధ్యాయ పోస్టులను చేర్చిన తరువాతన మెగా డీఎస్సీకి పరీక్షలను నిర్వహించాలని తెలంగాణ రాష్ట్ర బీఎడ్, డీఎడ్ అభ్యర్థుల సంఘం ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తోంది. తాము అధికారంలోకి రాగానే మొదటి కేబినెట్ సమావేశంలోనే రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 25వేల ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయడం కోసం మెగా డీఎస్సీకి ఆమోదం తెలుపుతామని కాంగ్రెస్ ప్రకటించిన నేపథ్యంలో సంఘం రాష్ట్ర అధ్యక్షులు రావుల రాంమోహన్రెడ్డి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. గత 5 సంవత్సరాలుగా 4 లక్షల మంది అభ్యర్థులు మెగా డీఎస్సీ కోసం ఎదురు చూస్తున్నారని అన్నారు. కానీ గత ప్రభుత్వం ఎన్నికల ముందు హడావిడిగా కేవలం 5089 టీచర్ పోస్టులకు నోటిఫికేషన్ను జారీ చేసిందని రాంమోహన్రెడ్డి విమర్శించారు. ఉపాధ్యాయుల నియామకం కోసం జారీ చేసిన నోటిఫికేషన్లో చాలా జిల్లాల్లో అరకొర పోస్టులతో అన్యాయం చేశారని అభ్యర్థులు ఆందోళనలు చేసినా ప్రభుత్వం పోస్టులను పెంచలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో చేర్చి మెగా డీఎస్సీ అంశాన్ని చేర్చినందుకు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న బీఎడ్, డీఎడ్ అభ్యర్థులు ఆ పార్టీకి ధన్యవాదాలు తెలుపుతున్నారని.. ఇప్పుడు అదనంగా పోస్టులను కూడా కలిపి డీఎస్సీ పరీక్షలను నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్రెడ్డికి విజ్ఞప్తి చేశారు.

# ప్రభుత్వ విప్‌లుగా అడ్లూరి లక్ష్మణ్, ఆది శ్రీనివాస్, రాంచందర్‌నాయక్, బీర్ల ఐలయ్య నియామకం

## ఎస్సీ, ఎస్టీ, బిసిలకు ప్రాధాన్యత, ఉత్తర్వులు జారీ



ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని శుక్రవారం కలిసిన కొత్తగా నియమితులైన ప్రభుత్వ విప్‌లు

**హైదరాబాద్, డిసెంబరు 15 , ప్రభాతవార్త :** శాసనసభలో కొత్త ఒరవడికి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. గతంలో శాసనసభ విప్‌లుగా సీనియర్లు లేదా సీనియర్లు, జూనియర్ శాసనసభ్యులను కలిపి విప్‌లుగా నియమించేవారు.
ఈసారి సిఎం రేవంతరెడ్డి కొత్తగా మొదటిసారి ఎన్నికైన శాసన సభ్యులను విప్‌లుగా నియమించి తనదైన ముద్రను వేశారు. ప్రభుత్వ విప్‌లుగా నలుగురు ఎమ్మెల్యేలను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. విప్‌ల నియామకంలో ఎస్సి, ఎస్టి, బిసి వర్గాలకు చెందిన శాసన సభ్యులకు ప్రాధాన్యత ఇచ్చారు. అడ్లూరి లక్ష్మణ్, ఆది శ్రీనివాస్, జాతోత్ రాంచందర్ నాయక్, ఐలయ్య బీర్లను నియమించింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. విప్‌లుగా నియమితులైన అడ్లూరి లక్ష్మణ్ (ధర్మపురి - (ఎస్సి), ఆది శ్రీనివాస్ (వేములవాడ), జతోత్ రామచంద్ర నాయక్ ( డోర్నకల్ -ఎస్టీ), ఐలయ్య బీర్ల (ఆలేరు ) నియోజకవర్గాల నుంచి గెలుపొందారు.

# టి వర్క్స్ సిఇఒగా ఆనంద్‌రాజ్ నియామకం

**హైదరాబాద్, డిసెంబరు 15 , ప్రభాతవార్త :** టి - వర్క్స్ సిఈఓగా ఉన్న సుజయ్ కారంపూడిని ప్రభుత్వం తొలగించింది. శాసనసభ ఎన్నికల సమయంలో నిబంధనలకు విరుద్ధంగా టి వర్క్స్ సముదాయంలో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విద్యార్థులతో మాట్లాడేందుకు అనుమతి ఇచ్చారు. ఈ విషయమై టిపిసిసి సుజయ్‌పై ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. సుజయ్ కారంపూడి స్థానంలో ఆనంద్‌రాజ్ గోపాల్‌ను ప్రభుత్వం నియమించింది. కాంగ్రెస్ పార్టీ అధికారంలోని వచ్చిన తర్వాత సుజయ్‌ను రాజీనామా చేయాలని ప్రభుత్వం కోరినప్పటికీ స్పందించనందున ఏకంగా తొలగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. అదే విధంగా టి - ఫైబర్ హెడ్‌గా కాసుల ఆనంద్,ఎలక్ట్రానిక్స్ డిజిటల్ వింగ్ హెడ్‌గా ఎస్‌కె శర్మను నియమించింది.

# తెలంగాణ ప్రజాప్రతినిధులపై 115 కేసులు

## 20 కేసులు సిబిఐ కోర్టులో పెండింగ్

## ట్రయల్ కేసులు 15

## హైకోర్టుకు రిజిస్ట్రీ నివేదిక

## రెండు నెలల్లో విచారణ పూర్తి చేయండి

## సిబిఐ కోర్టుకు హైకోర్టు ఆదేశం

**హైదరాబాద్, డిసెంబరు 15 , ప్రభాతవార్త :** తెలంగాణ ప్రజాప్రతినిధులపై నమోదైన కేసులను రెండు నెలల్లో విచారణ పూర్తి చేయాలని సిబిఐ కోర్టును హైకోర్టు ఆదేశించింది. రాష్ట్రానికి చెందిన ప్రజాప్రతినిధులపై ఉన్న కేసుల నివేదికను హైకోర్టు రిజిస్ట్రీ శుక్రవారం హైకోర్టుకు సమర్పించింది. నివేదికలో 115 కేసులు పెండింగ్ లో ఉన్నాయని నివేదిక వెల్లడించింది. 20 కేసులు సిబిఐ కోర్టులో పెండింగ్‌లో ఉన్నాయని, 15 కేసులు ట్రయల్ దశలో ఉన్నాయని, 10 కేసులపై స్టే ఉత్తర్వులు ఉన్నాయని, మిగతా 46 కేసులకు సంబంధించి ప్రజాప్రతినిధులకు సమన్లు జారీ చేయాల్సి ఉందని నివేదికలో రిజిస్ట్రీ పేర్కొంది. నివేదికను పరిశీలించిన కోర్టు శుక్రవారం నుంచే విచారణను ప్రారంభించి రెండు నెలల్లో విచారణను పూర్తి చేయాలని ఆదేశించింది. క్రిమినల్ కేసులకు సంబంధించి 2 వారాల్లో పోలీసులు సమన్లు జారీ చేయాలని, 5 కేసులకు సంబంధించి సంబంధిత ప్రజాప్రతినిధులపై చార్జిషీట్ దాఖలు చేయాలని ఉత్తర్వులు జారీ చేసింది. స్టేలు ఉన్న పిటిషన్లపై తగు ఉత్పర్వులు జారీ చేయాలని, వీలైనంత త్వరలో విచారణ పూర్తి చేయాలని సంబంధిత కోర్టులను హైకోర్టు ఆదేశించింది. మరో మూడు నెలల్లో పూర్తి వివరాలతో మరో నివేదికను సమర్పించాలని రిజిస్ట్రీని హైకోర్టు ఆదేశించింది.

# ప్రజాస్వామ్య పద్ధతిలో నిరసన తెలిపే వేదిక ధర్నాచౌక్

## నగర పోలీస్ కమిషనర్ కొత్తకోట శ్రీనివాసరెడ్డి



ధర్నాచౌక్‌లో మాట్లాడుతున్న నగర కొత్వాల్ శ్రీనివాసరెడ్డి

**హైదరాబాద్ (ముషీరాబాద్), డిసెంబరు 15, ప్రభాతవార్త:** ప్రజాస్వామ్యంలో ప్రజలు నిరసన తెలిపేందుకు ఒక వేదిక అవసరమవుతుందని, ప్రజా స్వామ్య పద్ధతిలో ప్రజలు నిరసన తెలిపే ఒక వేదికగా ధర్నాచౌక్ ఉపయోగపడుతుందని నగర నూతన సీపీ కొత్తకోట శ్రీనివాసరెడ్డి అన్నారు. శుక్రవారం సాయంత్రం ఆయన అధికారులతో కలసి ఇందిరాపార్కు, ధర్నాచౌక్, ఎన్టీఆర్ స్టేడియంలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు ఏదైనా నిరసన చేపట్టాలంటే ముదస్తుగా పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. కొత్తగా నిర్మించిన నాయిని నరసింహారెడ్డి ఫ్లైఓవర్ వల్ల ట్రాఫిక్ తగ్గిందని, దీనివల్ల ప్రజలు, వివిధ సంఘాలు ప్రజాస్వామ్య పద్ధతిలో ఏదైనా ధర్నా చేపట్టినా ట్రాఫిక్‌కు ఇబ్బంది ఉండదని అభిప్రాయపడ్డారు. ప్రజలు ప్రజాస్వామ్య పద్ధతిలో ఇతరులు ఎవరికీ ఇబ్బందులు కలుగకుండా శాంతియుతంగా నిరసనలు తెలపవచ్చునని అన్నారు. ధర్నాల వల్ల ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# ప్రేమించిన యువతిని మోసగించిన యూట్యూబర్ రిమాండ్

## పలు సెక్షన్ల కింద కేసులు నమోదు

**హైదరాబాద్ (నార్సింగి), డిసెంబరు 15, ప్రభాతవార్త :** ప్రేమించిన యువతిని పెళ్లి చేసుకోకుండా మోసం చేసిన ఓ యూట్యూబర్‌ను నార్సింగి పోలీసులు రిమాండ్‌కు తరలించారు. పోలీసుల కథనం ప్రకారం... నార్సింగి పోలీసు స్టేషన్ పరిధిలోని చంద్రశేఖర్ సాయికిరణ్ 'చందుగాడు' పేరుతో పలు వీడియోలు తీసి, యూట్యూబర్‌గా ఫేమస్ అయ్యాడు. ఇంతలో దళిత కులానికి చెందిన ఓ అమ్మాయిని పరిచయం చేసుకొని, ప్రేమిస్తున్నానని, పెళ్లి చేసుకుంటానని నమ్మించాడు. అతడి పుట్టిన రోజున బలవంతంగా తన ఇంటికి పిలిపించుకొని, ఇష్టం లేకున్నా అత్యాచారం చేశాడు. ఆ తరువాత పలుమార్లు ఆమెపై లైంగిక దాడి చేశాడు. ఈ క్రమంలో ఆ యువతి వద్ద ఉన్న బంగారం, వెండి ఆభరణాలు కూడా తీసుకొని జల్సా చేశాడు. తనను పెళ్లి చేసుకోవాలని ఆ యువతి ఒత్తిడి చేయడంతో, చంద్రశేఖర్‌తో పాటు ఆయన తల్లిదండ్రులు సైతం నీవు దళిత జాతికి, తక్కువ జాతికి చెందిన దానివని, నిన్ను పెళ్లి చేసుకోవాలంటే రూ.3.కోట్లను ఇవ్వాలని, లేదంటే నీకు దిక్కున్న చోట చెప్పుకోవాలని దూషించారు. దీంతో తాను మోస పోయానని గ్రహించి ఆ యువతి తనకు జరిగిన అన్యాయంను వివరిస్తూ లిఖిత పూర్వకంగా నార్సింగి పోలీసులకు ఫిర్యాదు చేసింది. బాధితురాలి ఫిర్యాదు మేరకు పోలీసులు చంద్రశేఖర్‌తో పాటు అంబాజీ, వెంకటేశ్వర్‌రావ్, లక్ష్మి, బాలు నాయుడులపై 420, 376(2), రేప్ అండ్ ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేశారు. చంద్రశేఖర్‌ను రిమాండ్‌కు తరలించారు. కుటుంబ సభ్యులను కూడా రిమాండ్‌కు తరలిస్తామని పోలీసులు తెలిపారు. ఈ మేరకు కేసును దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# రిమ్స్ ఘటనపై రంగంలోకి విచారణ కమిటీ

## డైరెక్టర్‌ను తొలగించిన తర్వాతే విచారణ చేపట్టాలి

## మెడికల్ కాలేజీ ముందు జూనియర్ డాక్టర్ల ధర్నా

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు 15:** ఆదిలాబాద్‌లోని రాజీవ్ గాంధీ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్(రిమ్స్)లో జూనియర్ డాక్టర్లు ఆందోళన చేస్తున్నారు. రెండో రోజు రిమ్స్ మెడికల్ కాలేజీ ముందు జూనియర్ డాక్టర్లు ఆందోళన కొనసాగుతుంది. ఇప్పటికే కమిటీ విచారణ పూర్తి అయింది. కాగా,రిమ్స్ డైరెక్టర్ రాథోడ్ జై సింగ్‌ను తొలగించిన తర్వాత విచారణ చేపట్టాలని జూనియర్ డాక్టర్లు డిమాండ్ చేస్తున్నారు. రెండోవ రోజు విధులకు దూరంగా వైద్య విద్యార్థులు ఉన్నారు. మరోసారి కాలేజ్ ముందు జూనియర్ డాక్టర్లు దిష్టి బొమ్మ దగ్ధం చేశారు. దీంతో రిమ్స్ మెడికోల ఆందోళన ఉధృతం అవుతుంది. రిమ్స్ డైరెక్టర్ రాథోడ్ జై సింగ్‌ను తొలగించాలని జూడాలు డిమాండ్ చేస్తూ ర్యాలీ తీశారు.డైరెక్టర్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ఆందోళన కొనసాగుతుంది. దీంతో ఎమర్జెన్సీ డిపార్ట్‌మెంట్ వద్ద కాసేపు నిరసన తెలియజేసి రిమ్స్ ప్రధాన గేటు దగ్గర జూనియర్ డాక్టర్లు రోడ్లుపైకెక్కి నిరసన వ్యక్తం చేశారు. డైరెక్టర్ రాథోడ్ జైసింగ్‌ను తొలగించే వరక ఆందోళన ఆపేది లేదని జూడాలు స్పష్టం చేశారు.

# ఆర్థిక ఒడిదుడుకుల్లో సహకార విద్యుత్ సంస్థ

## రూ.622 కోట్ల బకాయిలు పెట్టిన గత ప్రభుత్వం

## అప్పుల ఊబిలో ప్రశ్నార్థకంగా సంస్థ భవిష్యత్

**హైదరాబాద్, డిసెంబరు 15, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని సిరిసిల్ల సహకార విద్యుత్ సంస్థ (సెస్) ఆర్థిక ఒడిదుడుకులను ఎదుర్కొంటోంది. క్రమేపీ నష్టాలు పెరిగి అప్పుల ఊబిలో కూరుకుపోయింది. దీంతో ఈ సంస్థ భవిష్యత్ ప్రశ్నార్థకంగా తయారైంది. అధికారుల వివరాల ప్రకారం వ్యవసాయం నిమిత్తం రైతులకు ఉచిత విద్యుత్ సరఫరా చేసినందుకు గాను అందుకు సబ్సిడీ కింద గత ప్రభుత్వం ఏళ్ల తరబడి చెల్లించకుండా బకాయిలు పెండింగ్‌లో పెట్టింది. ఉత్తర తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ (ఎన్పీడీసీఎల్) నుండి సిరిసిల్ల సహకార విద్యుత్ సరఫరా సంఘం కరెంటు కొనుగోలు చేసి సంస్థ పరిధిలోని వినియోగదారులకు సరఫరా చేస్తోంది. అయితే రైగాంగానికి సరఫరా చేసిన ఉచిత విద్యుత్‌కు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం నిధులు విడుదల చేయక పోగా, వీటితో పాటు ఇతర విద్యుత్ సబ్సిడీలకు సంబందించిన బకాయిలను కూడా 9 ఏళ్ల పాటు విద్యుత్ సరఫరా సంస్తకు చెల్లించ లేదు. అంతేకాకుండా పవర్ లూమ్‌లు, వీధి లైట్లు, తాగు నీటి సరఫరా పధకాలకు సంబంధించి విద్యుత్ సరఫరా చేసినందుకు గాను చెల్లించాల్సిన 173 కోట్ల రూపాయలను కలుపుకొని మొత్తం గత రాష్ట్ర ప్రభుత్వం నుండి దాదాపు 622 కోట్ల రూపాయలు విద్యుత్ సరఫరా సంస్థకు రావాల్సి ఉంది. ఇక గృహ వినియోగదారుల నుండి 61 కోట్ల రూపాయలు బకాయిలు ఉన్నాయి. ఇక సిరిసిల్ల మున్సిపాలిటీ 1.50 కోట్ల రూపాయలు, వేములవాడ మున్సిపాల్టీ 1.85 కోటన రూపాయల చొప్పున విద్యుత్ సరఫరా సంస్థకు బకాయిలు పడ్డాయి. ఈ నేపథ్యంలో ఒక్క ఎన్పీడీసీఎల్‌కు సహకార విద్యుత్ సరఫరా సంస్థ 400 కోట్ల రూపాయల మేర బకాయిలు పడింది. మరోపక్క విద్యుత్ సహకార సంస్థ ఎన్పీడీసీఎల్ నుండి యూనిట్‌కు 4.84 రూపాయలకు కొనుగోలు చేస్తోంది. అయితే వినియోగదారులకు కరెంటును యూనిట్‌కు కనీసం 6 రూపాయలకు సరఫరా చేయాల్సి ఉండగా, 4.86 రూపాయలు మాత్రమే వసూలు చేస్తోంది. దీంతో యూనిట్‌కు 1.14 రూపాయల చొప్పున సంస్థకు నష్టం వస్తోంది. ఈ విధంగా సంవత్సరానికి 985 మిలియన్ యనిట్లు కొనుగోలు చేస్తుండగా, ఇందులో 63 శాతం వ్యవసాయం నిమిత్తం రైతులకు ఉచిత విద్యుత్ పథకం కింద సరఫరా చేస్తోంది. ఫలితంగా సహకార సంస్థకు ఏటా దాదాపు 100 కోట్ల రూపాయల మేర నష్టాలు వస్తున్నాయి.

# వేసవిలో నీటిఎద్దడి రాకుండా చూడాలి

## మారుమూల గ్రామంలో ఉన్న వారికి కూడా నీరందాలి

## ప్రతి రోజు నీటి సరఫరా జరగాలి

## మిషన్ భగీరథ సమీక్షలో మంత్రి సీతక్క

**హైదరాబాద్, డిసెంబరు 15 , ప్రభాతవార్త :** రాష్ట్రంలోని మారుమూల గ్రామాలకు కూడా ప్రతిరోజు నీటి సరఫరా జరగాలని, వేసవి కాలంలో తాగునీటి ఎద్దడి రాకుండా చూడాలని రాష్ట్ర పంచాయతిరాజ్ , గ్రామీణాభివృద్ధి, మిషన్ భగీరథ శాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క అధికారులను ఆదేశించారు.
శుక్రవారం ఎర్రమంజిల్ లోని మిషన్ భగీరథ కార్యాలయంలో తాగునీటి సరఫరాపై ఉన్నత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మిషన్‌భగీరథ కార్యదర్శి స్మితా సబర్వాల్, ఈఎన్ సి ఎం కృపాకర్ రెడ్డి, సీఈలు విజయ్ ప్రకాష్, చెన్నారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో నీటి సరఫరాపై ప్రతిరోజు అప్రమత్తంగా ఉండాలని కోరారు. రిజర్వాయర్లు , తాగునీటి వనరులపై నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు.
మేడారం జాతర ఏర్పాట్లపై కూడా మంత్రి సమీక్షించారు.
జాతర ఏర్పాట్లపై ప్రత్యేకంగా సమావేశమై చర్చిద్దామని అన్నారు. తాగునీటికి సంబంధించి ఇరిగేషన్ అధికారులతో సమన్వయం చేసుకోవాలని కోరారు. ఈ శాఖకు సంబంధించిన విషయాలను మంత్రి ఆసక్తితో తెలుసుకున్నారు.

# ఐక్యతలేని కులాల అభ్యున్నతి శూన్యం

## మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్

## జనగామకు పాపన్నగౌడ్ జిల్లాగా నామకరణం చేస్తాం

## రాష్ట్ర గౌడ సంఘం, పిసిసి, కల్లు గీత శాఖ ఆధ్వర్యంలో మంత్రికి ఘనంగా ఆత్మీయ సన్మానం



మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్‌కు ఆత్మీయ సత్కారం చేస్తున్న మహేష్‌కుమార్‌గౌడ్, నాగరాజ్‌గౌడ్, శ్రీకాంత్‌గౌడ్, జాజుల తదితరులు

**హైదరాబాద్ (నాంపల్లి), డిసెంబరు 15, ప్రభాతవార్త :** సమాజంలో ఏ కులమైనా, జాతి అయినా అభివృద్ధి, అభ్యున్నతి సాధించాలంటే ముఖ్యంగా వారిలో ఐక్యత చాలా అవసరమని, అనైక్యతతో విభేదించుకొంటూ మనలో మనం గొడవలుపడి నిదించుకొంటూ పోతే ఏవిధంగా అభ్యున్నతి సాధించలేమని, ఎందులోనూ రాణించలేమని, ఐక్యమత్యం, శ్రమ చివరిగా ఆవగింజంత అదృష్టం గుర్తింపుకు, ఎంపికకు మార్గం సుగమం చేస్తాయని రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్ స్పష్టం చేశారు. బిసి సంక్షేమశాఖల మంత్రిగా అన్ని బడుగు బలహీనవర్గాలకు అండదండగా పూర్తి సహకారం ఎల్లవేళలా అందుబాటులో ఉంటానన్నారు. రాష్ట్రంలో బిసి జనగణన, జనగాం జిల్లాకు సర్దార్ సర్వాయిపాపన్న జిల్లాగా పేరుపెట్టడం, ట్యాంక్‌బండ్‌పై పాపన్న విగ్రహాన్ని ఏర్పాటుచేసే బాధ్యత తీసుకుంటానని భరోసానిచ్చారు. ఇక గౌడ సంఘాలన్నీ ఏకతాటిపైకి వచ్చి తమ సమస్యలు, డిమాండ్‌లు ఏమైనా ఉంటే తెలుసుకొనేందుకు వీలుగా ప్రతీనెల పదేసి జిల్లాలకు ఒకరోజు చొప్పున 3రోజులు పూర్తిగా కేటాయిస్తానని వాగ్ధానం చేశారు. తెలంగాణ రాష్ట్ర గౌడ సంఘం, పిసిసి కల్లుగీత సెల్ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో నాంపల్లి పబ్లిక్ గార్డెన్స్ వద్దనున్న పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాల యంలోని డా. నందమూరి తారక రామారావు కళామందిరంలో శుక్రవారం తెలంగాణ గౌడ సంఘం అధ్యక్షుడు, పిసిసి కల్లుగీత సెల్‌శాఖ ఛైర్మన్ కేశం నాగరాజ్‌గౌడ్ సభాధ్యక్షతన మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్‌కు జరిగిన ఆత్మీయ సన్మానం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్‌కుమార్‌గౌడ్, విశిష్ట అతిథులుగా గౌడ సంఘ కార్యనిర్వాహక అధ్యక్షుడు శంబుల శ్రీకాంత్‌గౌడ్, కోశాధికారి పంజాల హరిచరణ్‌గౌడ్, జాతీయ బిసి సంక్షేమ సంఘం జాతీయాధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్ మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్‌కు ఆత్మీయ సత్కారం చేశారు.

# మహిళా జడ్జిపై లైంగిక వేధింపులు

## 'చనిపోయేందుకు అనుమతినివ్వండి' అంటూ సిజెఐకి లేఖ

**న్యూఢిల్లీ, డిసెంబరు 15:** సాధారణంగా సమాజంలో న్యాయమూర్తి అంటే భయభక్తులు, ప్రత్యేక గౌవరం ఉంటాయి. అలాంటి న్యాయమూర్తికే పరిప్రదేశంలో అత్యంత అవమానకర పరిస్థితులు ఎదురయ్యాయి. దీంతో సదరు న్యాయమూర్తి ఆత్మహత్య చేసుకొనేందుకు సిద్ధమైనట్లు కథనాలు వెలువడ్డాయి. ఉత్తరప్రదేశ్‌లోని ఓ మహిళా న్యాయమూర్తికి పనిప్రదేశంలో లైంగిక వేధింపులు ఎదురయ్యాయి. తనతో పనిచేస్తున్న కొందరు సీనియర్లు లైంగికంగా వేధిస్తున్నారని ఆరోపిస్తూ ఆమె సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి (సిజెఐ)కి బహిరంగ లేఖ రాశారు. దీంతో ఈ ఘటనపై తక్షణమే నివేదిక ఇవ్వాలని సిజెఐ సంబంధిత అధికారులను ఆదేశించారు. వివరాల్లోకి వెళితే.. ఉత్తరప్రదేశ్‌లోని బాందా జిల్లాలో విధులు నిర్వర్తిస్తున్న ఓ మహిళా సివిల్ జడ్జి రాసిన ఓ లేఖ తాజాగా సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతుంది. 'సామాన్య ప్రజలకు న్యాయం చేసేందుకు న్యాయ వృత్తిలో చేరిన నేను, ఇప్పుడు అదే న్యాయం కోసం ప్రతి తలుపు తట్టాల్సి వస్తోంది. గత కొన్ని నెలలుగా జిల్లా న్యాయమూర్తి, ఆయన అనుచరులు నాపై లైంగిక వేధింపులకు పాల్పడుతున్నారు. నన్ను పురుగు కంటే హీనంగా చూస్తున్నారు. రాత్రి పూట జిల్లా న్యాయమూర్తిని ఒంటరిగా కలవమంటున్నారు' అని ఆ మహిళా జడ్జి తన లేఖలో పేర్కొన్నారు. దీని గురించి ఈ యేడాది జులైలో హైకోర్టు అంతర్గత ఫిర్యాదుల కమిటీ దృష్టికి తీసుకెళ్లాను. కానీ ఎలాంటి ప్రయోజనం లేదు. ఈ కేసులో సాక్షులు ఆ జిల్లా న్యాయమూర్తి కింద పనిచేసేవారే. తమ బాస్‌కు వ్యతిరేకంగా వారు సాక్ష్యం చెప్పగలరని నేను ఎలా ఎమ్మగలను? అందుకే దర్యాప్తు పూర్తయ్యేంత వరకు సదరు న్యాయమూర్తిని మరో చోటుకు బదిలీ చేయాలని కోరుతూ సుప్రీంకోర్టులో పిటిషన్ వేశా. కానీ సెకన్ల వ్యవధిలో నా అభ్యర్థనను కొట్టివేశారు. గత ఏడాదిన్నరగా నేనో జీవచ్ఛవంలా బతుకుతున్నా. నేను బతికుండి ప్రయోజనం లేదు. గౌరవప్రదంగా చనిపోయేందుకు నాకు అనుమతినివ్వండి' అంటూ ఆమె ఆవేదక వ్యక్తం చేశారు. లేఖ తన దృష్టికి రావడంతో సిజెఐ జస్టిస్ డి.వై చంద్రచూడ్ చర్యలు చేపట్టారు.

# ఎస్పీడిసిఎల్ సిఎండిగా ఫరూఖీ బాధ్యతల స్వీకరణ



**హైదరాబాద్, డిసెంబరు 15, ప్రభాతవార్త:** దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ (ఎస్పీడీసీఎల్) సిఎండిగా ముషారఫ్ ఫరూఖీ బాధ్యతలు చేపట్టారు. ఈ మేరకు హైదరాబాద్ మింట్ కాంపౌండ్ వద్ద గల ఎస్పీడీసీఎల్ ప్రధాన కార్యాలయంలో శుక్రవారం అంతకు ముందు సిఎండిగా పనిచేసిన జి రఘుమారెడ్డి వద్ద నుండి ఫరూఖీ బాధ్యతలు స్వీకరించారు. అనంతరం సంస్థ డైరెక్టర్లతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. విద్యుత్ శాఖకు రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యతను దృష్టిలో ఉంచుకుని అందుకు అనుగుణంగా పనిచేయాలన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను సమర్థవంతంగా అధికమించేలా కృషి చేయాలని సూచించారు.

# సిఎం రేవంత్‌రెడ్డికి ముస్లిం మతపెద్దల సన్మానం

**హైదరాబాద్, డిసెంబరు 15 , ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి ఎ రేవంత్‌రెడ్డిని పలు ముస్లిం సంస్థల మతపెద్దలు శుక్రవారం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సచివాలయంలో కలిశారు. ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా సిఎంను ఘనంగా సన్మానించారు. సిఎంకు శుభాకాంక్షలు తెలిపి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. మైనారిటిల సంక్షేమానికి సంబంధించి ఈ సందర్భంగా పలు సూచనలు చేశారు.

# వాల్యూ జోన్ హైపర్ మార్ట్‌ను ప్రారంభించిన నటుడు బాలకృష్ణ




**హైదరాబాద్, డిసెంబరు 15 , ప్రభాతవార్త :** హైదరాబాద్‌లోనే మొట్టమొదటి అతి పెద్ద ఔట్‌లెట్ మాల్ వాల్యూ జోన్ హైపర్ మార్ట్ ప్రారంభమైంది. వర్తక, వాణిజ్యాలలో సుదూర దృష్టి కలిగిన పి వెంకటేశ్వర్లు, ఎస్ రాజమౌళి, టి ప్రసాదరావు క్రియాశీలక సారథ్యంలో వాల్యూ జోన్ హైపర్ మార్ట్ రూపుదిద్దుకొని శుభారంభం చేసుకుంటోంది. ఈ హైపర్ మార్ట్‌ను ఆ సంస్థ బ్రాండ్ అంబాసిడర్, సినీ నటుడు నందమూరి బాలకృష్ణ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ హైపర్ మార్ట్ రిటైల్ వాణిజ్య వ్యవస్థలోనే ఒక వినూత్న విప్లవమన్నారు. ఇది హైదరాబాద్ నగరానికే గర్వకారణమని చెప్పారు.ఇందులో విస్తృత శ్రేణికి చెందిన నాణ్యమైన ఉత్పత్తులను, లాభసాటి ధరలకు కొనుగోలు చేయడం గొప్ప షాపింగ్ అనుభమన్నారు. సంస్థ డైరెక్టర్లు సురేశ్ సీర్ణ, విపిఎస్ అభినవ్, టి రాకేశ్, టి కేశవ్‌గుప్తాలు మాట్లాడుతూ అచ్చమైన విలువ, స్వచ్ఛమైన నాణ్యతకు పెద్ద పీట వేసే విజ్ఞానవంతులైన వినియోగదారుల అన్ని రకాల కొనుగోళ్లకు ఆకర్షణీయమైన గమ్యం వాల్యూ జోన్ హైపర్ మార్ట్ అన్నారు. గ్లోబల్ బ్రాండ్స్, ఇండియన్ ఫ్యాషన్ బ్రాండ్స్ నుండి గ్రాసరీస్ ఫుట్‌వేర్, లగేజీ, ఫర్నిషింగ్, స్టేషనరీ, మొబైల్ యాక్ససరీస్‌తో పాటు 2 లక్షలకు పైగా వైవిధ్య భరిత ఉత్పత్తులు ఇక్కడ అందుబాటులో ఉంటాయని చెప్పారు. అంతేకాకుండా ఏడాది పొడవునా ఇవి 70 శాతం ఆఫ్ డీల్స్‌కి వినియోగదారులకు లభించడం విశేషమని తెలిపారు. ఇక్కడకు విచ్చేసిన ప్రతీ కుటుంబం షాపింగ్‌ను కొన్ని గంటల పాటు వినోదాత్మక అనుభూతిగా ఆనందించేందుకు వీలైన ఏర్పాట్లు వ్యాల్యూ జోన్ హైపర్ మార్ట్ పెద్ద ఎత్తున చేసినట్లు పేర్కొన్నారు.



# హెచ్ఎండిఎ జాయింట్ కమిషనర్‌గా ఆమ్రపాలి బాధ్యతల స్వీకారం

**హైదరాబాద్, డిసెంబరు 15 , ప్రభాతవార్త :** హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్ మెంట్ అథారిటి (హెచ్ఎండిఎ ) జాయింట్ కమీషనర్‌గా ఐఎఎస్ అధికారి ఆమ్రపాలి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా అమ్రపాలి మాట్లాడుతూ ప్రభుత్వం, ఉద్యోగుల సహకారంతో కొత్త ప్రాజెక్టులు, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కొత్త జాయింట్ కమీషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన అమ్రపాలిని సంస్థ కార్యదర్శి చంద్రయ్య, చీఫ్ ఇంజినీర్ బిఎల్ఎన్ రెడ్డి , అర్బన్ ఫారెస్టు డైరెక్టర్ బి ప్రభాకర్ , ఎస్టేట్ ఆఫీసర్ కిషన్ రావు, ప్లానింగ్ డైరెక్టర్లు విద్యాధర్, శ్రీనివాస్ తదితరులు కలిసి పుష్పగుచ్ఛాలు, బోకేలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మూసి రివర్ ఫ్రంట్ డెవలప్ మెంట్ కార్పోరేషన్ ఎండిగా కూడా బాధ్యతలు చేపట్టారు. సంబంధిత అధికారులతో సమావేశమయ్యారు.

# ఎపి ఎమ్మెల్సీ షేక్‌సాబ్జి రోడ్డు ప్రమాదంలో దుర్మరణం

## నివాళులర్పించిన నేతలు, అధికారులు



ఎమ్మెల్సీ షేక్ సాబ్జి(ఫైల్)

**ఉండి,ప్రభాతవార్త:** రాష్ట్ర శాసన మండలి సభ్యులు ఉభమ గోదావరి జిల్లాల టీచర్స్ ఎం.ఎల్.సి షేక్ సాబ్జి శుక్రవారం రోడ్డు ప్రమాదంలో చని పోయారు. పశ్చిమ గోదావరి జిల్లా ఉండి మం డలం చెరుకువాడ వద్ద జరిగిన రోడ్డు ప్రమా దంలో ఆయన అక్కడకక్కడే చనిపోగా గన్‌మెన్ తీవ్ర గాయాలకు గురికావడంతో ఆయనను భీమ వరం ప్రైవేట్ ఆసుపత్రిలో చేర్చారు. సమాచారం అందుకున్న స్థానిక పోలీసులు, రెవెన్యూ అధి కారులు హుటాహుటిన ప్రమాద స్థలానికి చేరా రు. ఆయన పిఎను, గన్‌మెన్‌ను మెరు గైన వైద్యం కోసం ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. 216 జాతీయ రహదారిపై వస్తుండగా చెరుకువాడ వద్ద ఈ ప్రమాదం జరిగింది. జిల్లా కలెక్టర్ పి. ప్రశాంత్, జాయింట్ కలెక్టర్ రామసుందర్‌రెడ్డి, జిల్లా ఎస్పీ. ఉప్పాడ రవిప్రకాశ్, సిపియం నాయకులు, టీచర్స్ సంఘనాయకులు పాల్గొని నివాళులు అర్పించారు.

# గవర్నర్ ప్రసంగం కాంగ్రెస్ మేనిఫెస్టో చదివినట్లు ఉంది : కడియం శ్రీహరి

**హైదరాబాద్, డిసెంబరు 15 , ప్రభాతవార్త :** అసెంబ్లీలో గవర్నర్ స్పీచ్ కాంగ్రెస్ పార్టీ మెనిఫెస్టో చదివినట్లు ఉందని బిఆర్ఎస్ నేత స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. శుక్రవారం అసెంబ్లీలో గవర్నర్ ప్రసంగం ముగిసిన తర్వాత మాజీ మంత్రులు సబితాఇంద్రారెడ్డి, పట్నం మహేందర్‌రెడ్డిలతో కలిసి అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద మాట్లాడారు. ఈసందర్భంగా కడియం మాట్లాడుతూ ప్రభుత్వ పాలసీల గురించి గవర్నర్ ప్రసంగంలో క్లారిటి లేదని ..ప్రభుత్వం ఆమెతో అసత్యాలు చెప్పించిందన్నారు. గత ప్రభుత్వం చేసిన అనేక అభివృద్ధి పనులపై గవర్నర్ ప్రసంగించకపోవడం చాలా బాధాకరమని కడియం ఆవేదన వ్యక్తం చేశారు. పదేళ్లతర్వాత తెలంగాణ ప్రజలు స్వేచ్ఛా వాయులు పీలుస్తున్నారని గవర్నర్ చెప్పడం విడ్డూరమన్నారు.

## ఫార్మాసిటీ రద్దు చేయడం రంగారెడ్డి జిల్లా వాసులకు పండుగ :మల్‌రెడ్డి రంగారెడ్డి

ఫార్మాసిటీ రద్దు చేయడం రంగారెడ్డి జిల్లా వాసులకు పండగని కాంగ్రెస్ నేత ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి అన్నారు. ఈమేరకు శుక్రవారం అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద ఆయన మాట్లాడుతూ ఫార్మాసిటీ ప్రాంతంలోని = రైతులకు న్యాయం చేస్తామని సిఎం రేవంత్ టిపిసిసి అధ్యక్షులుగా ఉన్నప్పుడు ఇచ్చిన మాటను ఇప్పుడు నిజం చేయబోతున్నారని తెలిపారు. ఏదీ ఏమైనా ఫార్మాసిటీ రద్దు చేస్తామని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపారు.

# ఫ్రెండ్‌షిప్‌కు ఇంపార్టెన్స్

కింగ్ నాగార్జున అక్కినేని రొమాన్స్,ఫ్యామిలీ డ్రామా ఎమోషన్స్‌తో కూడిన మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'నా సామిరంగ'తో రాబోతున్నారు. ఫస్ట్-టైమర్ విజయ్ బిన్నీ డైరెక్షన్‌లో తెరకెక్కిన ఈచిత్రంలో ఫ్రెండ్‌షిప్‌కు కూడ ఇంపార్టెన్స్ ఉంటుంది. సినిమాలోని ఆ లేయర్‌ను ఒక గ్లింప్స్



ద్వారా రివీల్ చేశారు.. అల్లరి నరేష్ కీలక పాత్రలో నటిస్తున్నారు. అంజి పాత్రను ఒక గ్లింప్స్ ద్వారా పరిచయం చేశారు.. ఇది కేవలం పాత్రను పరిచయం చేయటానికి కాదు, అల్లరి నరేష్‌తో నాగార్జునకు ఉన్న రిలేషన్‌ను చాలా అద్భుతంగా చూపించింది.. గ్లింప్స్ నుచూస్తే నరేష్, నాగార్జునతో స్నేహపూర్వక సంబంధాన్ని పంచుకునే సరదా వ్యక్తిగా కన్పించారు. నాగార్జున, అల్లరి నరేష్‌ను కలిసి చూడటం కనులపండువగా ఉంది.. అల్లరి నరేష్ సినిమాకు పెద్ద వాల్యూ అడిషన్.. శివేంద్ర దాశరధి పల్లెటూరి వాతావరణాన్ని అద్భుతంగా చూపించగా, ఎంఎం కీరవాణి తన ఆకర్షణీయమైన సంగీతంతో విజువల్స్‌కు మరింత అందాన్ని తీసుకొచ్చారు. ఈసినిమా టీజర్‌ను త్వరలో విడుదల చేస్తామని గ్లింప్స్ ద్వారా ప్రకటించారు. ఈచిత్రంలో ఆషికా రంగానంద్ హీరోయిన్‌గా నటిస్తోంది..ప్రముఖ నిర్మాణ సంస్థ శ్రీనివాసా సిల్వర్ స్క్రీన్ పతాకంపై నిర్మాత శ్రీనివాస చిట్టూరి ఈచిత్రాన్ని హై బడ్జెట్‌లో భారీస్థాయిలో నిర్మిస్తున్నారు.. పవన్ కుమార్ సమర్పిస్తున్నారు. ఆస్కార్ విజేత చంద్రబోస్ లిరిక్స్ అందిస్తున్నారు. ఈచిత్రం వచ్చేఏడాది జనవరిలోసంక్రాంతికి రిలీజ్ కానుంది.

# ఆర్జీవీ పొలిటికల్ డ్రామా 'వ్యూహం'

ఏపి సిఎం జగన్ రాజకీయ జీవితంలో జరిగిన కొన్ని సంఘటనలను ప్రతిబింభించేలా ప్రముఖ దర్శకుడు రాంగోపాల్‌వర్మ 'వ్యూహం' సినిమాను రూపొందించారు.. ఈసినిమాను రామదూత క్రియేషన్స్ బ్యానర్‌లో నిర్మాత దాసరి కిరణ్‌కుమార్ నిర్మించారు.. ఈసినిమాలో వైఎస్ జగన్ పాత్రలో అబ్బుల్ నటించారు,, వైఎస్‌భారతి పానరతలో మానస కన్పించింది.. సెన్సార్ అడ్డంకులను దాటుకుని వ్యూహం సినిమా క్లీన్‌యుసర్టిఫికెట్ అందుకుంది.. ఈనెల 29న గ్రాండ్‌గా విడుదల కానుందని మేకర్స్ తెలిపారు.. కాగా శుక్రవారం ఈచిత్రానికి సంబంధించి ట్రైలర్-2ను విడుదల చేశారు. ఈసందర్భంగా రామ్‌గోపాల్‌వర్మ మాట్లాడారు.. సెన్సార్ అడ్డంకులతో మా వ్యూహం సినిమా ఆగిపోయినపుడే చెప్పానని, అరచేతిని అడ్డుపెట్టి సూర్యుడిని ఆపలేనట్టే.. మా సినిమా థియేటర్లలోకి రావటాన్ని అడ్డుకోలేరని ..అది ఇవాళ జరిగిందన్నారు. కథలో వైఎస్ఆర్ మరణం



మొదలై జగన్ అరెస్ట్, ఆయన పార్టీ పెట్టి సిఎం అవటం వంటి అంశాలను ప్రేక్షకులకునచ్చేలా రూపొందించటం జరిగిందన్నారు.నాకు అర్ధమైన కోణంలో రూపొందించిన చిత్రమన్నారు. వ్యక్తిగతంగా తనకు రాజకీయాల్లోకి రావాలనే ఆలోచన లేదన్నారు. నిర్మాత దాసరి కిరణ్‌కుమార్ మాట్లాడుతూ, దేవుడు కొందరిచేత కొన్ని పనులను లోకకళ్యాణం కోసం చేయిస్తుంటాడని, అలా నాతో ఈసినిమా చేయించాడని భావిస్తున్నానని అన్నారు. ఆర్జీవీ అనే వ్యక్తిని ఎవరూ డబ్బుతో కొనలేరనేది నా అభిప్రాయం అని అన్నారు. ఆయనది వెలకట్టలేని మనస్థత్వం అని అన్నారు. వంగవీటి తర్వావత నేను వర్మగారితో చేస్తున్న సినిమా ఇది అన్నారు. కలిసి సినిమా చేయాలని అనుకున్నామని అలా వ్యూహం, శపథం మొదలయ్యాయని చెప్పారు. వీలైనన్ని ఎక్కువ థియేటర్లలో వ్యూహంను విడుదల చేస్తున్నామని తెలిపారు.


# ఆది సాయికుమార్ 'రుధిరాక్ష'

యంగ్ డైనమిక్ ఆది సాయికుమార్ హీరోగా, వెర్సటైల్ యాక్టర్స్ జెడి చక్రవర్తి, సత్యరాజ్ ప్రధాన పాత్రల్లో 9 స్టార్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌లో తెరకెక్కుతున్న పాన్‌ఇండియా చిత్రం 'రుధిరాక్ష' . శివశంకర్ దేవ్ దర్శకత్వం వహిస్తున్నారు. ఈచిత్రాన్ని రాజు జువ్వల నిర్మిస్తున్నారు. డార్క్ థ్రిల్లర్ నేపథ్యలో రూపొందనున్న ఈచిత్రానికి సంబంధించిన పూజా కార్యక్రమం



రామానాయుడు స్టూడియోస్‌లో ఘనంగా జరిగింది. తొలి సన్నివేశానికి సముద్రఖని క్లాప్ ఇచ్చారు.. రామ్ తాళ్లూరి కెమెరా స్విచ్ఛాన్‌చేశారు. తొలి సన్నివేశానికి దర్శకుడు దేవ్ దర్శకత్వం వహించారు. హైటెక్నికల్ వాల్యూస్‌తో తెరకెక్కించనున్నారు. హర్షవర్ధన్‌రామేశ్వర్ సంగీతం అందిస్తున్నారు.. రెగ్యులర్ షూటింగ్ రామోజీ ఫిల్మ్‌సిటీలో ప్రారంభం కానుందని మేకర్స్ తెలిపారు.

# విజయ్ దేవరకొండపై అసభ్యకరంగా ప్రసారం చేసిన వ్యక్తి అరెస్టు



ప్రముఖ హీరో విజయ్‌దేవరకొండ వరుసగా సినిమాలు చేస్తున్నారు. ఇదిలా ఉండగా, ఆయనపై అసభ్యకర కథనాలు ప్రసారం చేసిన ఓవ్యక్తిని పోలీసులు అరెస్టుచేశారు.. యూట్యూబ్ చానల్ వేదికగా ఆయనపై అవమానకరంగా ప్రసారం చేశాడని పోలీసులు తెలిపారు..దీంతో సైబర్‌క్రైమ్‌పోలీసులకు అందిన ఫిర్యాదుమేరకు నిందితుడికి కౌన్సెలింగ్ ఇచ్చి, వీడియోలను, ఛానల్‌ను డిలీట్ చేయించారు. భవిష్యత్తులో ఇలాంటి చర్యలకు ఎవరైనా పాల్పడితే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంఆమని పోలీసులు తెలిపారు.



లేటెస్ట్ ఫొటో షూట్: మానుషీ చిల్లర్

# 'బబుల్‌గమ్' సూపర్‌హిట్ అవుతుంది: రాఘవేంద్రరావు

రవికాంత్ పేరేపు దర్శకత్వంలో యంగ్ హీరో రోషన్ కనకాల తొలిచిత్రం బబుల్‌గమ్.. ప్రమోషనల్ కంటెంట్‌కు ఇప్పటికే మంచిస్పందన వచ్చింది.. ఈసినిమా టీజర్, పాటలకు ట్రెమండస్ రెస్పాన్సన్స వచ్చింది. డిసెంబర్ 29న ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.. శుక్రవారం థియేట్రికల్ ట్రైలర్‌ను విడుదలచేశారు.. దర్శకేంద్రుడు కె.రాఘవేంద్రరావు, ప్రముఖ దర్శకుడు



అనిల్ రావిపూడి, హీరో రానా దగ్గుబాటి ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ట్రైలర్‌లో చూపించిన కథాంశం ఆకట్టుకుంది.. సన్నివేశాలు ప్రేక్షకులను కట్టిపడేశాయి. రాఘవేంద్రరావు మాట్లాడుతూ, సుమ మొహం ఆనందంతో ఇపుడే వెలిగిపోతోందని అన్నారు.బబుల్‌గమ్ లో సూపర్‌హిట్ కళ కన్పిస్తోందన్నారు. బబుల్‌గమ్ మాదిరిగానే ఈసినిమా మెల్లగా స్టార్ట్ అయి సూపర్‌హిట్ టాక్‌తో ఎండ్ అవుతుందన్నారు.. రోషన్,మానస కెమిస్ట్రీ చాలా బాగుందన్నారు.. సినిమా కచ్చితంగా చాలా బాగా ఆడుతుందన్నారు. టీంకు ఆల్‌ది బెస్ట్ విషెస్ అని తెలిపారు. కచ్చితంగా ఘన విజయం సాధిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో అనిల్ రావిపూడి, రాగా దగ్గుబాటి, రోషన్, చిత్ర దర్శకుడు రవికాంత్ పేరేపు, మానస చౌదరి, వివేక్ కూచిభొట్ల, శ్రీచరణ్ పాకాల మాట్లాడారు.

# నానిచే 'శబ్దం' ఫస్ట్‌లుక్ రిలీజ్

వైశాలి ఊవీతో సూపర్‌హిట్‌ను అందించిన హీరో ఆది పినిశెట్టి, దర్శకుడు అరివళగన్‌లు రెండోసారి మరో ఇంట్రెస్టింగ్ సూపర్ నాచురల్ క్రైమ్ థ్రిల్లర్ శబ్దం కోసం చేతులు కలిపారు.. 7జి ఫిల్మ్స్ శివ, అల్ఫా ఫ్రేమ్స్ కలిసి ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఎస్.భాను ప్రియ శివ సహనిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ఆది పినిశెట్టికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ మేకర్స్ ఈసినిమా ఫస్ట్‌లుక్‌ను విడుదలచేశారు. నాచురల్ స్టార్ నాని చేతులమీదుగా పోస్టర్‌ను లాంచ్ చేశారు. హీరో కొన్ని విచిత్రమైన శబ్దాలను రికార్డు చేస్తూ కన్పిస్తుండగా, అనేక పక్షులు ఆకాశంలో ఎగురుతాయి.. స్పోర్ట్స్ కళ్లజోడు ధరించి ఆది స్పాట్‌లో కెమెరా , ఫ్లాష్‌లైట్‌లను గమనించటం ఫస్ట్‌లుక్‌లో ఆకస్తికరంగా ఉంది.. ఈ టెర్రిఫిక్ ఫస్ట్‌లుక్ పోస్టర్ సినిమాపై ఆసక్తిపెంచుతోంది. వైశాలి చిత్రంలో చాలా రైన్ బేస్డ్ సన్నివేశాలు ఉండగా, శబ్దం మూవీలో చాలా సన్నివేశాలు పర్వతాలు, పర్యాటక ప్రదేశాల్లో చిత్రీకరించారు.. అలాగే ఈసినిమాలో సౌండనకు సంబంధించి ప్రత్యేక సన్నివేశాలు ఉంటాయని మేకర్స్ తెలిపారు. సిమ్రాన్, లైలా, లక్ష్మీమీనన్,రెడిన్‌కింగ్స్లీ, ఎంఎస్ భాస్కర్, రాజీవ్ మీనన్ కీలకపాత్రల్లో నటిస్తున్నారు.



# న్యూఇయర్ రోజున 'సర్కారు నౌకరి'

ప్రముఖ సింగర్ సునీత కుమారుడు ఆకాష్ హీరోగా పరిచయం అవుతున్న చిత్రం సర్కారు నౌకరి... ఈచిత్రంలో భావన హీరోయిన్‌గా నటిస్తోంది.. ఆర్కే టెలీ షో బ్యానర్‌పై దర్శ కేంద్రుడు కె.రాఘ వేంద్రరావు నిర్మిస్తున్నారు.. గంగన మోని శేఖర్ దర్శకత్వం వహిస్తున్నారు.. తాజాగా ఈచిత్రం రిలీజ్ డేట్‌ను ప్రకటించారు. ఈచిత్రం న్యూఇయర్ రోజున వచ్చేఏడాది జనవరి 1వ తేదీన థియేటర్లలో ఘనంగా విడుదల కానుందని మేకర్స్ తెలిపారు. సోషల్ డ్రామా కథతో ఆద్యంతం ఆకట్టు కునేలా ఈచిత్రాన్ని రూపొందించినట్టు తెలిపారు. ఈసినిమా రాఘవేంద్రరావు శైలికి భిన్నంగా ఉంటూనే ఇప్పటి జనరేషన్ అభిరుచులకు తగ్గట్టు ఉంటుందని తెలిపారు. ఇప్పటికే రిలీజ్ చేసిన సాంగ్స్‌తోపాటు టీజర్‌కు మంచి స్పందన వచ్చిందన్నారు. సినిమా ప్రేక్షకులను ఆకట్టుకునేలా ఉంటుందని యూనిట్ పేర్కొంది.



# 'సలార్'లో పాత్రల మధ్య భావోద్వేగాలు ఆకట్టుకుంటాయి: ప్రభాస్

ఇండియన్ ఫిల్మ్ ఇండస్ట్రీలో ప్రెస్టీజియస్ సినిమాను రూపొందిస్తూ తనదైనస్టైల్‌లో అందరి దృష్టిని ఆకర్షిస్తున్న భారీ నిర్మాణ సంస్థ హోంబలే ఫిలిమ్స్... ఈసంస్థనుంచి భారీ బడ్జెట్ చిత్రంగా రూపొందిన సలార్ సీజ్‌ఫైర్.. డిసెంబర్22న ప్రపంచ వ్యాప్తంగా రిలీజ్ కానుంది.. పాన్‌ఇండియా స్టార్ ప్రభాస్ హీరోగా సెన్సేషనల్ డైరెక్టర్ ప్రశాంత్‌నీల్ రూపొందించారు. దీంతో సినిమాపై అంచనాలు పెరిగాయి. రీసెంట్‌గా ప్రభాస్ తన లేటెస్ట్ భారీ యాక్షన్ ఎంటర్‌టైనర్ సలార్ సీజ్‌ఫైర్ గురించి మాట్లాడారు.. సలార్ చిత్రంలో పాత్ర మధ్య చక్కటి ఎమోషన్స్ ఉంటాయని తెలిపారు. ప్రేక్షకులు ఇప్పటి వరకుచూడని పాత్రలో నన్ను చూస్తారన్నారు. నేను, ప్రశాంత్



నీల్‌కలిసి చేయాలనకున్నపుడు సినిమా ఎలాం ఉంటే అందరినీ ఆకట్టుకుంటుందనే విషయాలపై కలిసి బాగా చర్చించామన్నారు.. నా మైండ్‌లో ఉన్న ఆలోచనలను ఆయన ముందు పెట్టానని తెలిపారు.. ఇద్దరం కలిసి వర్క్ షాప్స్ చేశామని, సరదాగా సాగేసినిమాగా పూర్తిచేశామని తెలిపారు. నేను సినీ జర్నీ ప్రారంభించి 21 ఏళ్లు అవుతున్నాయని, తనతో ఎపుడు షూటింగ్ చేస్తానా? అని ఆసక్తిగా ఎదురుచూసినట్టు తెలిపారు. షూటింగ్ ప్రారంభమైన నెలరోజుల్లోనే ఇద్దరం మంచి స్నేహితులమయ్యామని తెలిపారు. సలార్‌సినిమాలో నా పాత్ర కోసం తానేమీ ప్రత్యేకంగా కష్టపడలేదని, క్యారెక్టర్ డిమాండ్ మేరకు కండలు పెంచాలని ప్రశాంత్ ముందే చెప్పారని అన్నారు. ఆయన చెప్పినట్టే నేను మారాను అని అన్నారు.ఇది నాకు సాధారణమైన విషయం మాత్రమే అని ప్రభాస్‌చెప్పుకొచ్చారు.సలార్ సీజ్ ఫైర్‌లో రెండు ప్రధాన పాత్రల మధ్య చక్కటి సోదర భావాన్ని ప్రేక్షకులు చూసానతరని, ఇప్పటికే సెన్సార్ కార్యక్రమాలుపూర్తయ్యాయని వెల్లడించారు.. సినిమా వ్యవధి 2 గంటల 55 నిముషలుగా ఖరారైందని వెల్లడించారు. డిసెంబర్22న హోంబలే సంస్థ ఇపుడు ఆడియెన్స్‌ను అద్భుతమైన సినిమాటిక్ ఎక్స్‌పీరియనన్స ఇచ్చేందుకు రెడీగా ఉందన్నారు. క్రిస్మస్ సీజన్‌లోసలార్ సినిమాను రిలీజ్ చేయటంతో ప్రేక్షకుల్లోనూ భారీ అంచనాలు నెలకొన్నాయని తెలిపారు. ఈచిత్రంలో పృధ్వీరాజ్ సుకుమారన్, శ్రుతిహాసన్,జగపతిబాబు వంటివారు ముఖ్యపాత్రల్లో కన్పించనున్నారు.

# 'మట్కా' రెగ్యులర్ షూటింగ్ స్టార్ట్



మెగా ప్రిన్స్ వరుణ్‌తేజ్,పలాస శ్రీదేవి సోడాసెండర్ ఫేమ్ కరుణకుమార్ దర్శకత్వంలో మట్కా చిత్రంతో పాన్‌ఇండియన్ అరంగేట్రం చేస్తున్నారు.. వైర ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై డాక్టర్ విజయేందర్‌రెడ్డి తీగల, మోహన్ చెరుకూరి భారీ కాన్వాయ్‌పై హైబడ్జెట్, అత్యున్నత సాంకేతిక ప్రమాణాలతోఈచిత్రాని నిర్మిస్తున్నారు.. ఈసినిమా రెగ్యులర్ షూటింగ్ శుక్రవారం హైదరా బాద్‌లో ప్రారంభమైంది.. ప్రస్తుతం జరుపుకుంటున్న షూటింగ్ కోసం ఓ భారీసెట్‌ను నిర్మించారు.. ఈ కథ 1958, 1982 మధ్య జరిగినందున, యూనిట్ 50,80ల నాటి పరిసరాలను అద్భుతంగా రీ క్రియేట్ చేస్తున్నారు.. యావత్ దేశాన్ని కదలించిన యదార్ధ సంఘటన ఆధారంఆ, మట్కా కథను రూపొందించారు.. 24 ఏళ్ల స్పాన్ కలిగిన కథలో వరుణ్‌తేజ్ నాలుగు విభిన్నమైన గెటప్‌ల్లో కన్పించనున్నారు. వరుణ్‌తేజ్‌కు హయ్యస్ట్ బడ్జెట్ ఎంటర్‌టైనర్‌గాఉండే ఈసినిమా కోసం ఆయన పూర్తి మేకోవర్ అవుతున్నారు. నోరా ఫతేహి, మీనాక్షిచౌదరి హీరోయిన్లుగా నటిస్తున్నారు. నవీన్‌చంద్ర,కన్నడ కిశోర్ కీలకపాత్రల్లో కన్పించనున్నారు. జివి ప్రకాష్ కుమార్ సంగీతం అందిస్తున్నారు.

# విరాజ్ అశ్విన్‌కు అంత గొప్ప చిత్రమవుతుంది...

యూత్‌ఫుల్ హీరో విరాజ్ అశ్విన్ హీరోగా నటిస్తున్న తాజా చిత్రం జోరుగా హుషారుగా... పూజిత పొన్నాడ హారోయిన్.అనుప్రసాద్ దర్శకుడు.. శిఖర అండ్ అక్షర ఆర్ట్స్ ఎల్ఎల్‌పి బ్యానర్‌పై నిరీష్ తిరువీధుల నిర్మించిన ఈచిత్రం శుక్రవారం విడుదలై సూపర్‌హిట్ టాక్ అందుకుంది. ఈనేపథ్యంలో చిత్ర దర్శకుడు అనుప్రసాద్ మాట్లాడారు.ఆయన మాటల్లోనే..



దర్శకుడిగా పరిచయం కావటం నా ఎనిమిదేళ్ల కల.. ఈ రోజు కోసంఎప్పటి నుంచో ఎదురు చూస్తున్నాను... తప్పకుండా ఈచిత్రం అందరినీ అలరిస్తుందని నమ్ముతున్నా.. ఈస్ట్ గోదావరి జిల్లాలోని పెద్దాపురం మా ఊరు.. చిన్నప్పటి నుంచి సినిమాలంటే ఇష్టం... అందుకే చదువుకు పూర్తికాగానే తర్వాత జాబ్ వదిలేసి సినిమా రంగంలోకి వచ్చాను... అవకాశం కోసం లైట్‌మెన్‌గా, జూనియర్ ఆర్టిస్టుగా కూడ పనిచేశాను. షార్ట్‌ఫిలింస్‌లో నా ప్రతిభ చూసి దర్శకుడిగా నిరీష్‌గారు నాకు అవకాశం ఇచ్చారు. ఇది కంప్లీట్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్.. ఎమోషన్ కామెడీతోపాటు మంచి సంగీతంతో కూడిన సినిమా ఇది.. సాధారణ జీవితంలో ఒక మిడిల్‌క్లాస్ అబ్బాయికి జరిగే అన్ని సంఘట నలు ఈచిత్రంలో ఉటాయి.. విలేజ్ నుంచి సిటీకి వచ్చిన సంతోష్ అనేకుర్రాడు ఎలాంటి సంఘటనలు ఎదుర్కొంటాడు.. దాని వల్ల అతని జీవితంలో జరిగే మార్పులేంటి అనేది ఆసక్తికరంగా చూపించటం జరిగింది.. సాయికుమార్ ఇందులో సూర్యనారాయణ అనే చేనేతకార్మికుడి పాత్రలో అలరించారు.. ప్రేమను మనసులో దాచుకుంటారు. చిత్రంలో ఈ పాత్ర కీలకంగా ఉంటుంది.. విరాజ్ తండ్రిపాత్రలో ఆయన నటించారు.. ఇందులో ఓ యూనిక్ పాయింట్ కూడ ఉంది. ప్రతి మిడిల్ క్లాస్ అబ్బాయికి కనెక్ట్ అవుతుంది... ఇప్పటి వరకు ఏ సినిమాలో టచ్‌చేయని ఓ పాయింట్‌ను ఇందులో టచ్ చేశాం.. ప్రేక్షకులకు కావాల్సిన ఎంటర్‌టైన్‌మెంట్ ఎమోషన్ ఈచిత్రంలో ఉంది.. సినిమా చూసిన వారు నవ్వుతూ థియేటర్ నుంచి బయటకొస్తారు. సినిమాలో పాత్రలన్నీ సరదాగా ఉంటాయి. ప్రేక్షకులు హ్యాపీగా ఫీలవుతారు.. అందుకే ఈ టైటిల్ పెట్టాం. విజయ్ దేవరకొండకు అర్జున్‌రెడ్డి మూవీ తర్వాత గీత గోవిందం సినిమా ఎలాంటి ఇమేజ్ తెచ్చిందో. విరాజ్‌కు బేబి తర్వాత జోరుగా హుషారుగా అలాంటి చిత్రమిది.

# ప్రధాని మెచ్చిన బెజ్జిపురం మహిళలు !



**వారంతా ఒకప్పుడు ఇల్లే ప్రపంచంగా బతికిన ఇల్లాళ్లు.. చాలీ చాలని ఆదాయంతో కుటుంబాన్ని నెట్టుకొచ్చి నిరుపేద గృహిణులు.** కానీ, ఇప్పుడు వారంతా స్థానికంగా దొరికే గోగునారతో, కుట్టు నైపుణ్యాలతో తమ తలరాతలే మార్చుకున్న విజయ గీతికలు. ఈ గెలుపే తాజాగా తిరుపతిలో ప్రధాని నరేంద్ర మోదీ చేసిన మన్‌కీబాత్ ప్రసంగంలో ప్రశంసలు అందుకునేలా చేసింది. శ్రీకాకుళం జిల్లా బెజ్జిపురం యూత్‌క్లబ్ గెలుపు ఇది.

'మార్పు కావలంటే మొదటి అడుగు మనమే వేయాలి. అదే అందరినీ అభివృద్ధి బాటలో నడిపిస్తుంది అని నమ్మారా ఊరి యువత. అంతే, అందరూ కలిసి మూడు దశాబ్దాల క్రితం బెజ్జిపురం యూత్ క్లబ్ పేరుతో వివిధ సేవా కార్యక్రమాలు చేపట్టారు. సాగు కష్టాల నుంచి కుటుంబాలను గట్టెక్కించేందుకు గృహిణులకు చేయూత నివ్వాలనుకున్నారు. ఇందుకోసం 1993లో 15మంది మహిళలతో ఓ బృందం ఏర్పాటు చేశారు. వీరు మరో వందమందిని చేర్చుకొని గాయత్రి జ్యూట్ క్రాఫ్ట్ పేరుతో సంఘంగా ఏర్పడ్డారు. వీరందరికీ యూత్ క్లబ్ సభ్యులు.. వివిధ రకాల చేతివృత్తుల తయారీలో శిక్షణ ఇప్పించడమే కాదు..గడపదాటి బయటకు రాలేని వారికోసం ఇంటికే ముడిసరకుని తెచ్చి ఇవ్వడం, తయారైన ఆ వస్తువులను సేకరించి మార్కెటింగ్ చేయడం వంటి బాధ్యతలన్నీ ఈ క్లబ్ ప్రతినిధులే తీసుకుంటారు. మొదట్లో సంప్రదాయ శైలి ఊయలలు, చేతిసంచులు చేసేవారు. క్రమంగా ఆధునిక అవసరాలు తగ్గట్టు ల్యాప్‌టాప్ బ్యాగులు, గృహోపకరణాలు, మ్యాట్‌లు లాంటి 80 రకాల వినూత్న ఉత్పత్తులను రూపొందిస్తూ శభాష్ అనిపించుకుంటున్నారు. ఢిల్లీ, ముంబయి, కోల్‌కతా, హైదరాబాద్, తమిళనాడు, విజయవాడ, విశాఖపట్నం వంటి ప్రాంతాల్లో జరిగే జాతీయ స్థాయి ఎగ్జిబిషన్లలో పాల్గొంటూ మన్ననలు పొందుతున్నారు. కొందరు సొంతంగా స్టోర్లను పెట్టి రాణిస్తున్నారు. విదేశాలకూ వీటిని ఎగుమతి చేస్తున్నారు.

**ఆరువేలమందికి శిక్షణ..** కేవలం బెజ్జిపురం మహిళలే కాదు.. ఎక్కడివారైనా ఇక్కడ శిక్షణ తీసుకోవచ్చు. వీరికి నాబార్డు, డిఆర్‌డిఎ, కేంద్ర అభివృద్ధి మంత్రిత్వశాఖలు శిక్షణ, రుణసాయం చేస్తున్నాయి. అలా రాష్ట్రవ్యాప్తంగా 6500 మంది మహిళలు శిక్షణ పొందారు. వీరిలో 150 మందికిపైగా వ్యాపారవేత్తలుగా స్థిరపడ్డారు. శ్రీకాకుళం, తూర్పుగోదావరి జిల్లాల్లో 769 మందికి హస్తకళలు, జ్యూట్ క్రాఫ్ట్, తోలు బొమ్మల తయారీని నేర్పించారు. వేల



మందికి గోగునార ఉత్పత్తుల్లో శిక్షణ ఇచ్చారు. వినియోగదారుల అవసరాలకు అనుగుణంగా 80 రకాల ప్రొడక్టులను తయారు చేస్తున్నారిక్కడ. సంస్థ రూ.80లక్షలకు పైగా టర్నోవర్‌నీ సాధిస్తోంది. ఈ పురోగతిని గుర్తించే తాజాగా ప్రధాని నరేంద్ర మోదీ మన్‌కీబాత్‌లో ప్రశంసలు కురిపించారు. ❑



# జుట్టు సౌందర్యానికి మామిడి ఆకులు..

**నోరూరించే మామిడి పళ్లు తినాలంటే వేసవి వచ్చేవరకు ఎదురు చూడక తప్పదు.** అయితే మామిడి ఆకులు కోసుకోవడానికి ఎప్పుడూ ఇబ్బంది ఉండదు. అందుకే వివాహాది శుభ కార్యాలు, పండుగలు, పర్వదినాలలో గుమ్మాలకు మామిడాకు తోరణాలు కట్టుకుంటూనే ఉన్నాం. ఇంతేనా? జుట్టు ఒత్తుగా, పొడవుగా పెరగడానికి, ఆరోగ్య సంరక్షణకు కూడా మామిడి ఆకులు ఉపయోగపడతాయని పరిశోధకులు చెబుతున్నారు. మామిడి ఆకులలో జుట్టు కుదుళ్ల బలంగా ఉండటానికి అవసరం అయ్యే కొల్లాజెన్ ఉత్పత్తిని పెంచే ఎ,ఇ,సి విటమిన్లు ఉండటం వల్ల ఇది సాధ్యం అవుతుందని పరిశోధనలు రుజువు చేస్తున్నాయి. మామిడాకులలో పైన చెప్పుకున్న విటమిన్లతో పాటు యాంటీ ఆక్సిడెంట్లు కూడా సమృద్ధిగా ఉండటం వల్ల వీటిని ఉపయోగించిన వారికి జుట్టు బాగా పెరుగుతుంది. అంతేకాదు.. తలపై మామిడి ఆకులను ఉంచి, వాటిని కప్పుతూ ఏదైనా పలుచని క్లాత్‌ను కట్టుకోవడం ద్వారా తలనొప్పి తగ్గుతుంది. తలలో రక్తనాళాలు దెబ్బతినకుండా ఉంటాయి. రక్త ప్రసరణ పెరుగుతుంది.

**ఎలా ఉపయోగించాలి ?.**

- తాజా మామిడి ఆకులు కొన్ని తీసుకుని కాసిని నీళ్లు చేర్చి మిక్సీలో వేసుకుని లేదా రుబ్బుకుని పేస్ట్‌లా చేసుకోవాలి. దానికి పెరుగు లేదా ఆలివ్ నూనెను. చేర్చాలి. ఈ పేస్ట్‌ను చివళ్ల నుంచి కుదుళ్ల వరకు పటి ంచాలి. ఆరేదాకా ఉంచి, ఆ తరవాత మైల్డ్ షాంపూతో స్నానం చేయాలి.
- మామిడి ఆకులను ఎండలో ఎండబెట్టి మెత్తగా పొడర్‌లా చేసుకోవాలి. తరువాత పేస్ట్‌లా చేసుకుని బ్లాక్ టీని కలిపి మిశ్రమంలా తయారు చేసుకోవాలి. ఇలా తయారైన మిశ్రమాన్ని జుట్టు కుదుళ్ల నుంచి చివర్ల వరకు పట్టించాలి. ఇలా చేస్తే జుట్టుకు మంచి పోషణ అందటంతోపాటు నల్లగా మారుతుంది.
- మదుమేహంతో బాధపడేవారు కొన్ని మామిడి ఆకులను శుభ్రంగా కడిగి నీళ్లలో ఉడకబెట్టి కషాయంలా కాచుకోవాలి. గోరువెచ్చగా అయ్యాక వడపోసి తాగాలి. ఇలా క్రమం తప్పకుండా కొన్ని రోజులపాటు చేయడం వల్ల మధుమేహం అదుపులోకి వస్తుంది. ❑

## చెలి చిట్కా

**బల్లపై పడిన క్యాండిల్ మైనం తొలగాలా?**

అయితే ఇలా చేసి చూడండి. అది పడిన చోట పేపర్ వేసి దానిపై ఐరన్ బాక్స్‌తో వేడయ్యాక కొద్దిగా రుద్దండి. మైనమంతా కరిగి కాగితానికి అంటుకుంటుంది.

## ఆరోగ్య భాగ్యం

# పిల్లల్లో మానసిక సమస్యలు-2



డాక్టర్. కె.ఉమాదేవి, తిరుపతి

పిల్లల సహజ వికాసానికి అడ్డంకి కాకుండా ఇతరులశైలి ఉండాలి. ఐడెంటిటీ క్రైసిస్‌ని రూపొందించాలి.

**హోమియో చికిత్స : ఆర్స్ ఆర్బ 30 :** ఒంటరితనం భరించలేరు. మనిషి తోడుండాలి. ఏదో అయిపోతుందని భయం, ఆందోళన, మానసికంగా, శారీరకంగా అస్థిమితంగా ఉంటారు. ఒక చోట కుదురుగా కూర్చోలేరు. బట్టలు కొద్దిగా నలిగినా, మురికిగా ఉన్న వేసుకోరు. స్వార్థపూరితమైన భద్రతా రాహిత్యంతో బాధపడేవారికిది మంచి మందు.

**కేమోమిల్లా 30:** బాధకు ఓర్చుకోలేరు. ఓదార్చటానికి ఆటవస్తువులు అందిస్తే నేలకేసి కొడతారు. ప్రతి దానికి తీవ్రంగా స్పందిస్తారు. పెంకితనం ఎక్కువ. మోటుగా ప్రవర్తిస్తారు. కోపంతో తిట్లు తిడతారు. ఓర్పుఉండని పిల్లలకి కేమోమిల్లా మంచి మందు.

**ట్యూబిర్క్యులినమ్ :** అలిగితే వస్తువుల్ని నేలకేసి కొడతారు. నేలమీదపడి దొర్లుతారు. రాళ్లతో తలుపుల్ని, కిటికీల్ని కొడతారు. సన్నగా ఉండి ఒళ్ళు చేయక తరుచు జలుబుతో బాధపడే పిల్లలు, ప్రయాణాలు, బజార్ల వెంట తిరగటం వీరికి మహా సరదా. వంశంలో టి.బి. వ్యాధి ఉంటుంది. చేసే పనిని సగంలో వదిలేసి కొత్తపని చేసే పిల్లలకిది మంచి మందు.

**లేకసిస్ :** వీరికి అసూయ ఎక్కువ. గారాబంగా పెరిగిన వీరు రెండో బిడ్డరాగానే ఆ బిడ్డని కొట్టడం, గిచ్చడం ఇంట్లోవన్నీ నాకే కావాలనుకుని ఆలగడం చేసే పిల్లలకిది మంచి మందు.

**ఫాస్పరస్:** సున్నిత స్వభావం గల మీరు వీపు మీద చేయిపెట్టి నిమురుతుంటే ధైర్యంగా ఉంటారు. చీకటన్నా, ఉరుములన్నా తత్తర, ఏవో ఆకారాలు, నీడలు కన్పిస్తున్నాయంటారు. జాలి స్వభావం, ఇతరుల సానుభూతిని కోరుకుంటారు. భయాందోళనలతో ఒంటరిగా ఉండ లేరు. తనకేమన్నా అవుతుందని పిల్లలు భయపడుతుంటారు. జ్వరం వచ్చినా, చిన్న సమస్య వచ్చినా భయపడే పిల్లలకిది మంచి మందు.

**లైకోపోడియం:** పరీక్షలంటే టెన్షన్ భయం. పరీక్షల్లో మార్కులు బాగానే వచ్చిన లెక్కల్లో మాత్రం వెనుకబడి ఉంటారు. స్కూలు టైం అయిందని ఎంతో హడావిడి చేస్తారు.

**ఇగ్నేషియా :** ఎప్పుడు ఏ మూడ్‌లో ఉంటారో తెలియదు. ఎదురుచెపితే సహించలేరు. విమర్శ తట్టుకోలేరు. వెక్కి వెక్కి ఏడుస్తారు. టీచర్‌కాని, ఎవరైనా తిడితే నిద్రలో నిట్టూర్పులతో గాలి పీలుస్తుంటారు. టీచర్ కోపగిస్తే ఫిట్స్ వచ్చే పిల్లలకిది మంచి మందు.

**ఆరంమెంట్ :** ఆత్మవిశ్వాసం లేకపోవడం వల్ల ఏమి చేయలేమని అనుకుంటారు. మందలిస్తే మడిపడతారు. టీచర్లని, ఎవ్వరిని లెక్క చేయరు. మానసికంగా కుంగిపోతారు. విచిత్ర స్వభావం పెద్దయిన తర్వాత ఆత్మహత్యకి పాల్పడేది ఈ కోవకు చెందిన పిల్లలే వీరు తల్లిదండ్రులకి సమస్యగా తయారవుతారు.

**సైలీషియా :** ఏ పని పూర్తిగా చేయలేమని భయంతో ముందుకు పోలేరు. కోపం ఎక్కువ. పిరికివారు. పెంకిఘటాలు, ఎవ్వరితో వాదానికి దిగరు. కాని ఇతరులు తమను గురించి పట్టించుకోవడం ఇష్టముండదు. నిరాశ, దిగులుతో చిన్నదానికి ఏడుస్తుంటారు.

**నక్స్‌వామికా:** ఏమన్నా తప్పే, కోపం వస్తే నోటికి వచ్చినట్లు మాట్లాడుతారు. కసురుకుంటారు. పిచ్చిపట్టినట్లు ఆందోళన, ఆవేశపడే పిల్లలకిది మంచి మందు. ఇవేగాక ఆర్జెంటమ్, నైట్రికం, బెల్, పల్సటిల్లా, కాల్కేరియా, మెర్క్‌సాల్ మందుల్ని కూడా లక్షణాల్ని బట్టి వాడుకోవచ్చు. ❑



# ఫ్యాషన్ ట్రెండ్ డిసెంబరం రంగు

లేత ఊదా రంగులో విరబూసే డిసెంబరు పూలను ఎప్పుడైనా చూశారా? ప్రశాంతతకు చిహ్నంగా కనిపించే వీటి ఛాయే ఇప్పుడు ఫ్యాషన్ ట్రెండ్. పాశ్చాత్య దేశాల్లో పూసే లైలాక్ పూల వర్ణాన్ని పోలి ఉండటంతో దీన్ని ఆ పేరుతోనూ పిలుస్తుంటారు. పట్టుచీర, లాంగ్ గౌన్, లెహెంగా, హ్యాండ్‌బ్యాగ్.. ఏదైనా సరే, ఈ కలర్‌లో ఎంచుకోవడమే ఇప్పటి శైలి. కట్టుకున్నవారి అందాన్నీ రెట్టింపు చేసే ఈ కలర్‌ని సినిమా తారల నుంచి కాలేజీ యువత వరకూ అంతా ఫాలో అయిపోతున్నారు. చూస్తే మీరూ మనసు పడటం ఖాయం.



# కల్పవృక్ష సందేశం



వరాహపురాణంలోని 'అశ్వత్థమేకం, పిచుమంధమేకం, న్యగ్రోధమేకం, దశపుష్ప జాతీం ఈద్వేద్వే తథా దాడిమమాతులింగే పంచామ్రవాపీ నరగకం న యాతీ' అనే శ్లోకానికి రావి, నిమ్మ, మర్రి ఒక్క చెట్టు చొప్పున, రెండు దానిమ్మ రెండు మాధీఫలం, ఐదు మామిడిచెట్లు, పది పూలమొక్కలు నాటితే నరకానికి వెళ్లరని భావం. మా కాకమీబరముద్ వృహో వనస్పతి మశస్తేర్వి హి నీనశః మోత సూరో ఆహా ఏదాచన గ్రీవ అదధతే వేః అనే రుగ్వేదసూక్తానికి-పక్షులను చంపే డేగలా ప్రర్తించవద్దు. వృక్షాలను నరకొద్దు. అవి సర్వజీవులకూ రక్షణ-అని అర్థం. చెట్లకూ సంతోషం, దుఃఖం ఉంటాయి అని మనుస్మృతి వివరించింది. క్షీరసాగర మథనంలో కల్పవృక్షం ఆవిర్భవించింది. చెట్లను పూజించాలనే సందేశం అందులో ఉంది. కొన్ని ఆహారం అందిస్తే, ఇంకొన్ని ఔషధప్రాయాలు. మరికొన్ని దేవతాసమానం. ధాత్రీ నారాయణమూర్తిగా ఉసిరి చెట్టును పూజిస్తాం. తులసిచెట్టును లక్ష్మీదేవిగా ఆరాధిస్తాం. మేడిచెట్టునే పూజిస్తే మానసిక వేదనలు తొలగుతాయి. అశ్వత్థ నారాయణుడిగా పిలుచుకునే రావిచెట్టు త్రిమూర్తులకు ప్రీతికరమైంది. ఎండకు ఎండి, వానకు తడిచే చెట్లు మనల్ని ఎండావానల నుంచి కాపాడతాయి. దుఃఖాన్ని వదిలి, ఆశాభావాన్ని రేకెత్తించటం కోసం వృక్షాలను పెంచి పోషిద్దాం. ❑

ఆధ్యాత్మికం

# ముగ్గులకు ఆహ్వానం




ముగ్గుల సీజన్ వచ్చేసింది. న్యూఇయర్, సంక్రాంతి పండుగలకు ముగ్గులతో స్వాగతం పలికేందుకు మహిళలు సిద్ధపడు తున్నారు. ఈ సందర్భంగా వార్త 'చెలి' కూడా మీ ముగ్గులను ఆహ్వానిస్తోంది... **సూచనలు**

- మీరు పంపే ముగ్గులను ఎ4 పేజీలోనే పంపాలి.
- పేపర్‌కు ఒకసైడు మాత్రమే మీ ముగ్గులు ఉండాలి.
- ముగ్గులు ఎన్ని చుక్కలో స్పష్టంగా రాయాలి. ముగ్గుల కలర్ క్వాలిటీ కూడా బాగా వుండాలి.
- ముగ్గులతో పాటు మీ పాస్‌ఫొటోలను పంపాలి.
- మీ అడ్రసును స్పష్టంగా రాయాలి.
- ఈమెయిల్‌లో ముగ్గులను పంపేవారు దయచేసి ఇంటర్నెట్ ముగ్గులనుకాపీచేసి పంపితే వాటిని ప్రచురించం.
- కొత్త ముగ్గులకు ప్రాధాన్యత ఇవ్వబడును.
- గత సంవత్సరం పంపిన ముగ్గులను [illegible]

**మా చిరునామా:**
**ఎడిటర్, వార్త (చెలిడెస్క్), 396, డిబిఆర్ మిల్స్‌రోడ్, లోయర్‌ట్యాంక్‌బండ్, హైదరాబాద్- 500080.**
**మెయిల్ : cheli@vaartha.com**

# ముడతలను తొలగించేద్దాం..



వాతావరణ కాలుష్యం, సరైన జీవన శైలిని అనుసరించక పోవడం.. కారణమేదైతేనేం? 30ల్లోకి రాగానే చాలామందిలో ముడతలు కనిపిస్తున్నాయి. అందానికి చోటు చేసే వీటిని తగ్గించడమెలా అని ఆలోచిస్తున్నారా? అయితే వీటిని పాటించేయండి.

- రోజూ రాత్రి నిద్రపోయే ముందు ముఖానికి కొబ్బరి నూనెను రాయండి. ఇందులోని మాయిశ్చరైజింగ్ గుణాలు తేమను అందివ్వడమే కాదు.. క్రమేణా ముడతల్ని తగ్గించడంలోనూ సాయపడతాయి. స్పూను తేనెలో కొన్ని చుక్కల నిమ్మరసం కలిపి మాస్క్ వేయండి. పావుగంట అయ్యాక గోరువెచ్చని నీటితో శుభ్రం చేసినా ఫలితం ఉంటుంది. తేనె చర్మానికి తేమను అందిస్తే.. నిమ్మరసంలోని విటమిన్ సి చర్మానికి సాగే గుణాన్ని అందిస్తుంది.
- వృద్ధాప్య ఛాయలు చాలామందిలో ప్రారంభమయ్యేది కళ్ల వద్దే. కనుల పక్కన గీతల్లా కనిపిస్తూ అందాన్ని తగ్గించేస్తాయి. రోజూ రాత్రి నిద్రపోయే ముందు దోసకాయ ముక్కలను చక్కాల్లా కోసి, కళ్లమీద ఉంచుకోండి. ఇది కళ్ల అలసటనే కాదు పక్కన వచ్చే గీతలనూ తొలగిస్తుంది.
- గుడ్డులోని తెల్లసొనను బాగా గిలకొట్టి, ముఖానికి మాస్క్‌లాగా వేయాలి. పూర్తిగా ఆరాక గోరువెచ్చని నీటితో శుభ్రం చేసుకుంటే సరి. ఇది చర్మాన్ని బిగుతుగా చేస్తుంది.
- గ్రీన్ టీలో యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి చర్మంపై వృద్ధాప్యఛాయలకు కారణమయ్యే ఫ్రీరాడికల్స్‌తో పోరాడతాయి. గ్రీన్ టీని చల్లారనిచ్చి ముఖానికి రాయాలి. 10 నిమిషాలయ్యాక గోరువెచ్చని నీటితో కడిగినా చాలు. మెటిమల సమస్య ఉండదు, మోము కాంతిమంతంగా మెరుస్తుంది కూడా. ❑

# పసికూనల చేతిలో పాక్, భారత్ ఓటమి



**న్యూఢిల్లీ:** అండర్19 ఆసియా కప్‌లో ఒకేరోజు రెండు రికార్డులు నమోదయ్యాయి. పసికూనలైన బంగ్లాదేశ్, యుఎఇల చేతుల్లో మాజీ ఛాంపియన్లు భారత్, పాకిస్థాన్‌లు ఓటమి పాలయ్యాయి. సెమీఫైనల్‌మ్యాచ్‌ల్లో తొలుత యుఎఇ పాకిస్థాన్‌ను మట్టికరిపించగా తర్వాత మ్యాచ్‌లో బంగ్లాదేశ్ టీమిండియాకు షాకిచ్చింది. ఫలితంగా యుఎఇ బంగ్లాదేశ్ జట్లు ఫైనల్‌కు చేరాయి. దుబాయి వేదికగా డిసెంబరు 17న ఫైనల్ మ్యాచ్ జరుగుతుంది. మ్యాచ్‌లపరంగాచూస్తే పాకిస్థాన్‌తోజరిగిన తొలిసెమీఫైనల్‌లో తొలుత బ్యాటింగ్‌చేసిన యుఎఇ 47.5 ఓవర్లలో 193 పరుగులుచేసి ఆలౌట్ అయింది. పాక్ పేసర్ ఉబెయిద్‌షా 43/4 వికెట్లు తీసాడు. యుఎఇ ఇన్నింగ్స్‌లో కెప్టెన్ ఆయాన్‌ఖాన్ 55తోరాణించాడు. ఓపెనర్ ఆర్యాన్‌శర్మ46, డిసౌజా 37 పరుగులుచేసారు. తర్వాత బరిలోకి దిగిన పాక్ యుఎఇ బౌలర్లు మూకుమ్మడిగా అటాకింగ్‌చేయడంతో 49.3 ఓవర్లలోనే 182 పరుగులకు ఆలౌట్ అయింది. పాక్ ఇన్నింగ్స్‌లో కెప్టెన్ సాద్‌బేగ్ 50, ఆజాద్ అవైస్ 41పరుగులతో రాణించారు. యుఎఇ బౌలర్లలో అయ్యాన్ అహ్మద్,హార్థిక్‌చెరో రెండు వికెట్లు తీస్తే రెహ్మాన్‌ధృవ్, బదామి తలో వికెట్ తీసారు. ఇక బంగ్లాతోజరిగిన రెండో సెమీఫైనల్‌లో తొలుత బ్యాటింగ్‌చేసిన యువభారత్ 42.4 ఓవర్లలో 188 పరుగులుచేసింది. భారత్ ఇన్నింగ్స్‌లో ముషపీర్‌ఖాన్ 50, మురుగన్ అభిషేక్ 62 పరుగులుచేసారు. బంగ్లా బౌలర్ మరూప్ నాలుగు వికెట్లుతీసాడు. అనంతరం లక్ష్యఛేదనలో బంగ్లాదేశ్ 42.5 ఓవర్లలో ఆరువికెట్ల నష్టంతో విజయ తీరాలకు చేరింది.



# ముంబయి ఇండియన్స్ కెప్టెన్‌గా హార్ధిక్ పాండ్యా

**ముంబయి:** గుజరాత్ టైటాన్స్ కెప్టెన్ హార్ధిక్ పాండ్యను ఆల్‌క్యాష్‌ట్రేడింగ్‌లో దక్కించుకున్న ముంబయి ఇండియన్స్ జట్టు మరోసంచలన నిర్ణయం తీసుకుంది. జట్టు కెప్టెన్‌ను కూడా మార్చింది. హార్ధిక్ పాండ్యాకు కెప్టెన్ బాధ్యతలను అప్పగించింది. దీనితో పదేళ్లుగా ఉన్న రోహిత్‌శర్మ ఇప్పటినుంచి కేవలం ప్లేయర్‌గా మాత్రమే కనిపిస్తాడు. ఐపిఎల్‌లో అత్యంత విజయవంతమైన జట్టుగా భారీ ఫ్యాన్‌ఫాలోయింగ్ ఉన్న జట్టుగా ముంబయి ఇండియన్స్‌కు పేరుంది. 2013లో ముంబయి ఇండియన్స్ జట్టుకు రోహిత్ కెప్టెన్‌గా వచ్చాడు. పదేళ్లుగా ముంబయి జట్టుకు అనేక విజయాలు తెచ్చాడు. రికార్డు స్థాయిలో ఐదుసార్లు ఐపిఎల్‌విజేతగా ముంబయి జట్టును నిలిపాడు. కెప్టెన్‌గా జట్టుపైనా, ఫ్యాన్స్‌పైనా తన ముద్రవేసాడు. ఈ క్రమంలో రోహిత్ కెప్టెన్‌గా లేని ముంబయి ఇండియన్స్‌జట్టును ఊహించడం ఫ్యాన్స్‌కు కొంత కష్టమే. పాండ్యా 2022 సీజన్‌ముందు జరిగిన వేలంలో గుజరాత్ టైటాన్స్ జట్టుకు మారిపోయాడు. తొలిసీజన్‌లో ఆజట్టును విజేతగా నిలిపి తన నాయకత్వ లక్షణాలను ప్రపంచానికి చూపించాడు. 2023 సీజన్‌లోకూడా గుజరాత్ టైటాన్స్‌జట్టుఫైనల్‌చేరింది. ఫైనల్‌లో చెన్నై జట్టుచేతిలో ఓటమి చవిచూసింది. 2024 వేలానికిముందు పాండ్యా మళ్లీ తన సొంతగూటికి చేరిపోయాడు. ఆల్‌క్యాష్‌ట్రేడ్‌లో భాగంగా ముంబయి ఇండియన్స్‌ను హార్ధిక్ సాధించింది. అందరి అంచనాలు తల్లకిందులుచేస్తూరోహిత్‌ను తప్పించి పాండ్యాకు పగ్గాలిచ్చింది.

# పేసర్ చేతన్ సకారియాకు బిసిసిఐ ఝలక్



**ముంబయి:** టీమిండియా యువ బౌలర్ ఢిల్లీ కేపిటల్స్ మాజీ పేసర్ చేతన్ సకారియాకు బిసిసిఐ ఊహించని షాక్ ఇచ్చింది. ఐపిఎల్ 2024 వేలానికి ముందు ఈసౌరాష్ట్ర బౌలర్‌ను అనుమానిత బౌలింగ్ యాక్షన్ కలిగిన బౌలర్ల జాబితాలోచేరినచంది. బిసిసిఐ సకారియాను పూర్తిగా నిషేధించకపోయినా ఆతని బౌలింగ్ యాక్షన్‌పై అనుమానాలున్నాయి. బిసిసిఐ చర్యతో 25 ఏళ్ల చేతన్ సకారియా భవిష్యత్తు ఇపుడు ప్రశ్నార్థకం అవుతోంది. సకారియాతో పాటు మరో ఆరుగురు బౌలర్లపేర్లను కూడా ఈజాబితాలోప్రకటించింది. కాగా ఐపిఎల్‌కు సంబంధించి ఆటగాళ్ల రిలీజ్‌ప్రక్రియలోభాగంగా ఢిల్లీకేపిటల్స్ ఇటీవలే సకారియాను రిలీజ్‌చేసింది. ఆతడు తిరిగి 2024 ఐపిఎల్ వేలంలో తనపేరును నమోదుచేసుకున్నాడు. ఈ వేలంలో సకారియా 50 లక్షల బేస్‌ప్రైస్ విభాగంలో 27 నంబరుతో రిజిస్టరు అయ్యాడు. సకారియా ఇప్పటివరకూ ఐపిఎల్‌లో 19 మానయచ్‌లు ఆడాడు.చ రెండు టి20లో, ఒక వన్డేలో టీమిండియాకు ప్రాతినిధ్యం వహిం చాడు. ఇకఇతర బౌలర్లపరంగాచూస్తే ముంబయి నుంచి తనుష్ కోటియన్, కేరళనుంచి రోహన్ కున్నుమనమల్, గుజరాత్‌నుంచి చిరాగ్ గాంధీ, కేరళనుంచి సల్మాన్ నిజార్, విదర్భ నుంచి సౌరభ్ దూబే, హిమాచల్‌నుంచి ఆర్పిత్ గులేరియా, కర్ణాటక నుంచి మనీశ్‌పాండే, కర్ణాటకనుంచే కెఎల్ శ్రీజిత్‌లు ఈ అనుమానిత బౌలర్ల జాబితాలో ఉన్నారు.



# న్యూయార్క్ స్టేడియంలో భారత్ పాక్ టి20 మ్యాచ్

**న్యూఢిల్లీ:** క్రికెట్‌ప్రపంచంలో భారత్ పాక్ జట్లమధ్య మ్యాచ్ అంటే ఆ క్రేజేవేరు. టోర్నీ ఏదైనా వేదిక ఏదైనా ఈ రెండుజట్లు పోటీపడుతున్నాయంటే మాత్రం స్టేడియం నిండిపోతుంది. తాజాగా వన్డే ప్రపంచకప్ 2023లోకూడా ఇదే కనిపించింది. మోతేరా స్టేడియం వేదికగా జరిగిన ఈ టోర్నీలో సుమారు లక్షా 30 వేలమందికిపైగా ఫ్యాన్స్ వీక్షించారు. వచ్చే ఏడాది జూన్ మొదటివారంలో వెస్టిండీస్,అమెరికా వేదికలుగా టి20 ప్రపంచకప్ 2024 ప్రారంభం అవుతుంది. టోర్నీలోభాగంగా లీగ్‌స్టేజ్‌లో భారత్ పాకిస్థాన్ జట్లు తలపడతాయి. దాయాదులమధ్య జరిగే పోరును అమెరికా వేదికనే నిర్వహించాలని అంతర్జాతీయ క్రికెట్‌కౌన్సిల్ ప్లాన్ చేస్తోంది. తమదేశంలోని 3 స్టేడియాల్లో టోర్నమెంట్ నిర్వహిస్తామని అమెరికా తెలిపింది. ఫ్లోరిడాలోని బ్రొవార్డ్‌పార్క్, టెక్సాస్‌లోని గ్రాండ ప్రైరీ స్టేడియం, న్యూయార్క్‌లో మాత్రం తాత్కాలికంగా స్టేడియంలు ఏర్పాటుచేస్తున్నారు. ఈ స్టేడియంలోనే భారత్ పాక్ మ్యాచ్ నిర్వహించాలని నిర్ణయించారు.

భారత్ జట్టుకుఉన్న ఫ్యాన్ ఫాలోయింగ్‌వల్ల మ్యాచ్‌లు షెడ్యూలు చేస్తుందనితెలుస్తోంది. భారత్ అమెరికాలమధ్య పదిన్నరగంటల వ్యత్యాసం ఉంటుంది. భారత్‌లోని ప్రేక్షకులు వీక్షించేలా మ్యాచ్‌లు ప్రసారంచేయాలని నిర్ణయించారు. వచ్చే ఏడాది జూన్ నాలుగునుంచి 30వరకూ టి20 ప్రపంచకప్ జరుగుతుంది. 20 జట్లు పోటీ పడుతుంటే వీటిని నాలుగు గ్రూపులుచేసారు.

# టి20 తరహాలోనే టి10 లీగ్ నిర్వహణకు బిసిసిఐ యోచన!

**న్యూఢిల్లీ:** 16 సీజన్లపాటు ఐపిఎల్‌ను విజయవంతంగా నిర్వహించిన భారత క్రికెట్ నియంత్రణమండలి బిసిసిఐ మరో కొత్త లీగ్ నిర్వహించేందుకు యోచిస్తోంది. ఈ లీగ్‌ను కూడా ఐపిఎల్ తరహాలోనే భారీప్రణాళికలతో రూపొందిస్తోంది. అయితే ఈ లీగ్‌ను టి20 ఫార్మాట్‌లో కాకుండా టి10 ఫార్మాట్‌లో నిర్వహించాలని నిర్ణయించింది. ఈ లీగ్ నిర్వహణకు సెప్టెంబరు అక్టోబరు మాసాలను పరిశీలిస్తున్నారు. భారత్‌తోపాటు విదేశాల్లోనూ ఈ రెండునెలల్లో పెద్ద టోర్నీలేవీ లేకపోవడంతో సెప్టెంబరు అక్టోబరు మాసాలయితే కొత్త లీగ్ నిర్వహణకు అనువుగా ఉంటాయని బిసిసిఐ పెద్దలు చర్చించారు. ఆరంభదశలోనే ఉన్నా స్పాన్సర్‌చేసేందుకు బడా కంపెనీలు ఎగబడుతున్నాయి. కొత్త లీగ్‌ప్రతిపాదనను బిసిసిఐ కార్యదర్శి జైషా లేవనెత్తగా బిసిసిఐ పెద్దలందరూ సానుకూలంగానే స్పందించారు. బిసిసిఐ ఆధ్వర్యంలో ఐపిఎల్ 2008లో ప్రారంభించారు. అప్పటినుంచి క్యాష్‌రిచ్ లీగ్ నిరంతరాయంగడా 16 సీజన్లు కొనసాగింది. తదుపరి సీజన్ సన్నాహకాలు కూడా ప్రారంభం అయ్యాయి. ఈసీజన్‌కు సంబంధించిన వేలం ఈనెల 19న దుబాయిలోజరుగుతుంది.

# రూ.లక్ష కోట్లకు పెరిగిన పిఎన్‌బి టర్నోవర్

**న్యూఢిల్లీ, డిసెంబరు 15:** పంజాబ్ నేషనల్ బ్యాంకు రికార్డు సృష్టించింది. ఈ అత్యుత్తమ పనితీరు శుక్రవారం ట్రేడింగ్‌లో రూ.లక్ష కోట్ల మైలురాయిని దాటి బ్యాంకు మార్కెట్ కేపిటలైజేషన్‌ను పెంచింది. ఈ ముఖ్యమైన ఘనతను సాధించిన మూడవ ప్రభుత్వ రంగ బ్యాంక్‌గా నిలిచింది. పిఎన్‌బి షేరు 2.33శాతం పెరిగి నాలుగున్నరేళ్ల గరిష్ట స్థాయి రూ.92కి చేరు కుంది. ఈ సంవత్సరం పిఎన్బీ స్టాక్ ఒక్కొక్కటి రూ.56.80 నుంచి ప్రస్తుత ట్రేడింగ్ రూ.90.50కి పెరిగింది. ఇది 59.33శాతం ఆకట్టుకునే లాభాన్ని సాధించింది. సెప్టెంబర్ త్రైమాసికంలో బ్యాంకు నికర వడ్డీ ఆదాయంలో 20శాతం, 4.4 శాతం క్యూఒక్యూ పెరుగుదల రూ.9,923 కోట్లుగా నివేదించింది. అయితే ఇది నికర వడ్డీ మార్జిన్‌ని 3.11శాతం నుంచి 3.24శాతం వద్ద పోస్ట్ చేసింది. 2023-24లో 3.21శాతం. సెప్టెంబరు 30, 2023తో ముగిసిన త్రైమాసికంలో బ్యాంకు ప్రీ-ప్రొవిజన్ ఆపరేటింగ్ లాభం 6,216 కోట్లకు చేరుకుంది. ఇది అంతకుముందు సంవత్సరం ఇదే



త్రైమాసికం 5,567 కోట్ల రూపాయలతో పోలిస్తే 11.67శాతం వృద్ధిని నమోదు చేసింది. కేటాయింపులు సంవత్సరానికి 29.8శాతం తగ్గి రూ.3,444 కోట్లకు పడిపోయాయి. కేటాయింపులలో తగ్గుదల, నిర్వహణ లాభాల వృద్ధిలో మెరుగుదల కారణంగా బ్యాంకు రెండవ త్రైమాసికం 2024లో రూ.1,756 కోట్ల నికర లాభాన్ని నమోదు చేసింది. ఇది 14 త్రైమాసికాల్లో అత్యధికం, 327శాతం వైవైవై మెరుగుదల. గత యేడాది ఇదే కాలంలో బ్యాంకు రూ.411 కోట్ల నికర లాభాన్ని నమోదు చేసింది. అదే సమయంలో మరొక పిఎస్‌యు బ్యాంకు బ్యాంక్ ఆఫ్ బరోడా కూడా జూన్ 19న రూ.లక్ష కోట్ల మార్కెట్ కేపిటలైజేషన్ క్లబ్‌లో చేరింది. దాని షేర్ విలువ ఒక్కొక్కటి 193.15 రూపాయలకి చేరుకుంది.

# జోరు తగ్గని సెన్సెక్స్, నిఫ్టీ

**ముంబై, డిసెంబరు 15:** దేశీయ స్టాక్ మార్కెట్లు శుక్రవారం భారీ లాభాల్లో ముగిసాయి. అంతర్జాతీయ అనుకూల పవనాలతో మార్కెట్లు గ్రీన్ స్థిరపడ్డాయి. బిఎస్ఇ సెన్సెక్స్ 969 పాయింట్లు పెరిగి 71,483 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 273 పాయింట్లు పెరిగి 21,456 పాయింట్ల వద్ద నిలిచింది. హెచ్‌సిఎల్ టెక్నాలజీస్, టిసిఎస్, ఇన్ఫోసిస్, ఎస్‌బిఐఎన్, టెక్ మహీంద్రా, టాటా స్టీల్, ఎన్‌టిపిసి, విప్రో, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, జెఎస్‌డబ్ల్యూ స్టీల్, ఏసియన్ పెయింట్స్, ఎల్‌అండ్‌టి, టాటా మోటార్స్, మహీంద్రా అండ్ మహీంద్రా రిలయన్స్, ఇండస్ ఇండ్ బ్యాంకు, అల్ట్రాటెక్ సిమెంట్స్, బజాజ్ ఫైనాన్స్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, టైటాన్ కంపెనీ, హిందుస్థాన్ యూనిలీవర్, సన్‌ఫార్మా వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. యాక్సిస్ బ్యాంకు, బజాజ్ ఫిన్‌సర్వ్, ఐసిఐసిఐ బ్యాంకు, కోటాక్ మహీంద్రా బ్యాంకు, ఐటిసి, మారుతి సుజుకి, భారతీ ఎయిర్‌టెల్, నెస్లే ఇండియా వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. యుఎస్ బాండ్ రాబడి తగ్గుదల, భారత్ అప్‌గ్రేడ్ చేసిన జిడిపి అంచనా, తగ్గుతున్న చమురు ధరలతో సహా అనుకూలమైన దేశీయ కారకాలతో స్టాక్ మార్కెట్లు లాభాల్లో ముగిశాయి.



స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా 3,70,644 షేర్లు లేదా పేపర్ ఆధారిత ప్యాకేజింగ్ సొల్యూషన్‌లను అందించే కాన్‌పాక్ ట్రెండ్స్‌లో 6.35శాతం వాటాను దాదాపు రూ.50 కోట్లకు కొనుగోలు చేయడానికి లావాదేవీల పత్రాలను ఒకే చేశాయి. డిసెంబరు 15న జెఎం ఫైనాన్షియల్ షేర్లు 11శాతం పెరిగాయి. భారీ బ్లాక్ డీల్ తర్వాత పవర్‌గ్రిడ్ కార్ప్ షేర్లు 1.3 శాతం లాభపడ్డాయి. రెండు బంచ్‌ల లో సుమారు 7 మిలియన్ షేర్లు చేతులు మారినట్లు తెలుస్తోంది.

## వేల కోట్ల అప్పులు తగ్గింపు బాటలో అదానీ

**న్యూఢిల్లీ, డిసెంబరు 15:** అదానీ గ్రూప్ ఎక్కువగా రుణాలను కలిగి ఉందని, వాస్తవ విలువ కంటే అధిక లెవరేజ్ పొందిందంటూ గతంలో అనేక వార్తలు వచ్చాయి. దాంతో పాటు హిండెన్‌బర్గ్ రిపోర్ట్‌తో షేర్ విలువ బాగా తగ్గిపోయింది. అయి తే ఆ సమయంలో చాలా రుణాలను కంపెనీ గడువు కంటే ముందే చెల్లించి తన పొటెన్షియల్‌ను నిరూపించుకుంది. వచ్చే యేడాది రూ.15వేల కోట్లు విదేశీ కరెన్సీ బాండ్‌లు మెచ్యూర్ అవుతుండడంతో అదానీ గ్రూప్ నగదు చెల్లింపులు, కొత్త బాండ్ విక్రయాల ద్వారా డెట్ రీఫైనాన్సింగ్ పూర్తి చేయాలని చూస్తోంది. ఇందుకోసం ప్రణాళికలను రూపొందిస్తోంది. 2019లో విక్రయించిన అదానీ గ్రీన్ హోల్డింగ్ కంపెనీ బాండ్లలో రూ.6200 కోట్లు తిరిగి చెల్లించడానికి, వచ్చే యేడాది సెప్టెంబర్‌లో మెచ్యూర్ అయ్యే నగదు, అందుకు సమానమైన లిక్విడిటీ పూల్‌ను రూపొందించడానికి కృషి చేస్తున్నట్లు గ్రూప్ రెగ్యులేటరీ ఫైలింగ్‌లో తెలిపింది. జులై నాటికి అదానీ పోర్ట్స్‌కి చెందిన రూ.5,400 కోట్ల రుణాలను నగదు రూపంలో చెల్లించడానికి సైతం అదానీ గ్రూప్ సిద్ధంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో ఇప్పటికే ఈ యేడాది రూ.2700 కోట్లు నగదును చెల్లించింది. మే నెలలో మెచ్యూర్ అయ్యే అదానీ గ్రీన్‌కు చెందిన రూ.4,100 కోట్ల బాండ్ రీఫైనాన్స్ కోసం రూ.3,400 కోట్లు సమీకరించడానికి రుణదాతలతో అదానీ గ్రూప్ చర్చలు ప్రారంభించింది. అయితే 20యేళ్ల కాలానికి దీర్ఘకాలిక నిధులను సమీకరించడానికి చర్యలు తీసుకుంటున్నట్లు గ్రూప్ వర్గాలు తెలిపాయి. మొత్తం అదానీ గ్రూప్ సంస్థలు సుమారు రూ.62 వేల కోట్లు రుణాలను కలిగి ఉన్నాయి. హోల్డింగ్ కంపెనీలతో పోలిస్తే, నగదు ప్రవాహాన్ని సృష్టించే ఆపరేటింగ్ కంపెనీల్లో రీఫైనాన్సింగ్ సులభం అవుతుందని తెలిసింది. దాంతో అదానీ గ్రూప్ రీపేమెంట్ వ్యూహంలో భాగంగా దీన్ని ఎంచుకున్నట్లు విశ్లేషకులు తెలిపారు. నాన్-కన్వర్టబుల్ డిబెంచర్ల విక్రయం ద్వారా రూ.5వేల కోట్లు, నాన్-క్యుములేటివ్ రెడీమబుల్ ప్రిఫరెన్స్ షేర్ల ద్వారా అదనంగా రూ.250 కోట్లు సమీకరించే ప్రణాళికలను కంపెనీ ఇటీవల ప్రకటించింది. కంపెనీ గుజరాత్‌లోని ముంద్ర పోర్ట్‌తో సహా భారతదేశం అంతటా 13 పోర్ట్‌లు, టెర్మినల్‌లను నిర్వహిస్తోంది. అలాగే అదానీ పోర్ట్స్ శ్రీలంకలోని ఒక కంటైనర్ టెర్మినల్ కోసం ఇంటర్నేషనల్ డెవలప్‌మెంట్ ఫైనాన్స్ కార్పొరేషన్ నుంచి 4600 కోట్ల రూపాయల రుణాన్ని పొందింది.

# 20.58 బిలియన్ డాలర్లకు వాణిజ్యలోటు

## వాణిజ్యం

**న్యూఢిల్లీ, డిసెంబరు 15:** భారత వాణిజ్య లోటు నవంబరు నెలలో 20.58 బిలియన్ డాలర్లకు తగ్గిందని ప్రభుత్వ గణాంకాలు స్పష్టంచేస్తున్నాయి. దిగుమతులు 4.3శాతం తగ్గి 54.48 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి. అదే గత ఏడాది ఇదేనెలలో 56.95 బిలియన్ డాలర్లుగా ఉన్నట్లు వాణిజ్యశాఖ వెల్లడించింది. ఎగుమతులపరంగా కూడా 2.8 శాతం తగ్గి 33.90 బిలియన్ డాలర్లకు తగ్గాయి. గత ఏడాది ఇదేనెలలో 34.89బిలియన్ డాలర్లుగా ఉన్నాయి. వాణిజ్య లోటు ఎగుమతులు, దిగుమతుల మధ్య ఉన్న తేడానే లోటుగా పరిగణిస్తారు. ఇక ఏప్రిల్-నవంబరు మధ్యకాలంలో ఎగుమతులు 6.51 శాతం తగ్గి 278.8 బిలియన్ డాలర్లకు పడిపోయాయి. దిగుమతులుపరంగా ఎనిమిదినెలల కాలానికిగాను 8.67శాతం తగ్గి 445.15 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి. వాణిజ్యశాఖ కార్యదర్శి సునీల్ భర్త్వాల్ మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా మందగమనం ఉన్నప్పటికీ భారత్ ఎగుమతులు సంతృప్తికరంగా ఉన్నాయన్నారు. వాణిజ్యలోటు మాత్రం 31.46 బిలియన్ డాలర్లకు పెరిగిందన్నారు. గత ఏడాది గణాంకాలను ఈ ఆర్థిక సంవత్సరం పూర్తయ్యేనాటికి అధిగమిస్తామని, ధరల తగ్గుదల కారణంగా కొంత మేర సానుకూల వృద్ధి కనిపిస్తోందని




ప్రస్తుతం స్థితిగతులను పరిశీలిస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం భౌగోళిక స్థితిగతుల కారణంగా ఎగుమతులు కొంతమేర దెబ్బతిన్నాయి. ద్రవ్యోల్బణం పెరగడం, ఆర్థిక మందగమనం వంటివి అగ్రరాజ్యాల్లో కనిపిస్తున్నాయి. దీనికితోడు రష్యా ఉక్రెయిన్‌యుద్ధం, చైనా తైవాన్, చైనా అమెరికా, ఇజ్రాయిల్ పాలస్తీనా యుద్ధాలు కూడా కొంత ఎగుమతులపై ప్రభావం చూపిస్తున్నాయి. ఫిబ్రవరి నుంచి జులై వరకూ ఎగుమతులు ప్రతికూలంగా ఉన్నాయన్నారు. తదనంతరం వాణిజ్యశాఖ హేతుబద్ధీకరణ తర్వాతఎగుమతులు 3.88 శాతం వరకూ ఆగస్టునెలలో పెరిగాయి. మళ్లీ సెప్టెంబరు నెలలో 2.6శాతం తగ్గినట్లు వాణిజ్య శాఖ వివరించింది. ప్రపంచ వాణిజ్య సంస్థ అంచనాలప్రకారం చూస్తే విశ్వవ్యాప్త వాణిజ్యం 0.8శాతం పెరుగుతుందని అంచనా వేసింది.

# త్వరలో తగ్గనున్న పెట్రోడీజిల్ ధరలు!

**న్యూఢిల్లీ, డిసెంబరు 15:** దేశంలో పెట్రోల్, డీజిల్ ధరలు యేడాది కాలంగా మారకుండా స్థిరంగా కొనసాగుతున్నాయి. అంతర్జాతీయంగా ముడి చమురు ధరలు తగ్గినా, దేశీయంగా మాత్రంపెట్రోల్, డీజిల్ ధరలు తగ్గడం లేదు. దీంతో పెట్రోలియం కంపెనీలు లాభాల్లో కొనసాగుతున్నాయి. కానీ సామాన్యుడి భారం కొనసాగుతోంది. అందుకే తగ్గిన ధరల ప్రయోజనం వినియోగదారులకు అందించేందుకు కేంద్రం సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. తగ్గిన ముడి చమురుధరల కారణంగా పెట్రోల్‌పైలీటరుకు రూ.17, డీజిల్‌పై రూ.3-4 లాభాన్ని పొందుతున్నాయి. నివేదిక ప్రకారం చమురు మంత్రిత్వ శాఖ ఇప్పటికే ఓఎంసిలతో ముడి, రిటైల్ ధరల పరిస్థితులపై చర్చించింది. చమురు మార్కెటింగ్ కంపెనీలు ఇప్పుడు లాభాలను ఆర్జిస్తున్నందున, ప్రజలకు కొంత ఉపశమనం కలిగించడానికి ప్రభుత్వం ఈ విషయంపై చర్చలు ప్రారంభించిందని నివేదిక పేర్కొంది. ప్రస్తుత ముడి చమురు ధరల పరిస్థితిపై ఆర్థిక మంత్రిత్వ శాఖ, చమురు మంత్రిత్వ శాఖ చర్చిస్తున్నాయి. గత మూడు త్రైమాసికాల్లో బలమైన లాభాల కారణంగా ఓఎంసిల మొత్తం నష్టాలు తగ్గాయి. ఐఒసి, బిపిసిఎల్, హెచ్‌పిసిఎల్ అనే మూడు ఓఎంసిల ఉమ్మడి లాభం గత త్రైమాసికంలో రూ.28వేల కోట్లుగా ఉందని నివేదికపేర్కొంది. ఓఎంసిల అండర్ రికవరీ ముగిసిందున వినియోగదారులు కూడా ప్రయోజనాలను పొందాలని ప్రభుత్వం భావిస్తోంది. ఒకవేళ పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గి నట్లయితే దేశంలో ద్రవ్యోల్బణం తగ్గే అవకాశం ఉంది.

# శాంసంగ్ స్మార్ట్‌ఫోన్ కస్టమర్లకు కేంద్రం హెచ్చరిక..

**న్యూఢిల్లీ, డిసెంబరు 15:** భారత ప్రభుత్వం స్మార్ట్‌ఫోన్లకు సంబంధించి భద్రతా హెచ్చరికలను జారీ చేసింది. ప్రత్యేకంగా శాంసంగ్ గెలాక్సీ ఫోన్లపై వినియోగదారులను అలర్ట్ చేసింది. శాంసంగ్ గెలాక్సీ ఫోన్‌లలో సెక్యూరిటీ లోపాలు ఉన్నాయని, వెంటనే తమ ఫోన్‌లను అప్‌డేట్ చేసుకోవాలని సూచించింది. ఇండియన్ కంప్యూటర్ ఎమర్జెన్సీ రెస్పాన్‌నస టీమ్ (సిఇఆర్‌టి-ఇన్) నుంచి ఈ హెచ్చరికలు వచ్చాయి. శాంసంగ్ పాత, కొత్త మోడల్‌లలో భద్రతలో పాలున్నట్లు స్పష్టం చేసింది. శాంసంగ్ గెలాక్సీ ఫోన్లలో భద్రత లోపాలున్నట్లు పేర్కొంది. సైబర్ నేరస్తులు లక్షల మంది శాంసంగ్ ఫోన్‌లలోని వ్యక్తిగత డేటాను తస్కరించే ప్రమాదం పొంచి ఉందని హెచ్చరించింది. ఇప్పటికే ఉన్న శాంసంగ్ వినియోగదారులు తమ ఫోన్ ఆపరేటింగ్ సిస్టమ్ లేదా ఫర్మ్‌వేర్‌ను వెంటనే అప్‌డేట్ చేసుకోవాలని కోరింది. శాంసంగ్ ఫోన్‌లలో లోపాలు వెలుగులోకి వచ్చాయి. దీంతో సైబర్ నేరస్తులు యూజర్ల వ్యక్తి గత డేటాను దొంగిలించే ప్రమాదం ఉందని పేర్కొంది. యూజర్లు శాంసంగ్ ఆండ్రాయిడ్ వెర్షన్ 11, 12, 13, 14లోని ఆపరేటింగ్ సిస్టంను అప్‌డేట్ చేసుకోవాలని వివరించింది. భారత ప్రభుత్వం ఈ వారంలో అదనపు భద్రతా హెచ్చరికలను జారీ చేసింది.



# బిసిసిఐకి భారీ రాబడులు

**ముంబై, డిసెంబర్ 15:** ప్రపంచంలో అత్యంత ధనికమైన క్రికెట్ బోర్డుగా భారత క్రికెట్ నియంత్రణ సంస్థ బోర్డు ఆఫ్ కంట్రోల్ ఫర్ క్రికెట్ ఇన్ ఇండియా (బిసిసిఐ)కు పేరుంది. గత ఐదు ఆర్థిక సంవత్సరాల్లో రూ.27,411 కోట్ల మొత్తం ఆదాయాన్ని ఆర్జించింది. క్రికెట్ రెగ్యులేటరీ బాడీకి మీడియా హక్కులు, స్పాన్సర్‌షిప్‌లు, ఇంటర్నేషన్ క్రికెట్ కౌన్సిల్ నుంచి ఆదాయం వస్తోంది. 2021-22 ఆర్థిక సంవత్సరానికి బిసిసిఐ రూ.1,159 కోట్ల ఆదాయపు పన్ను చెల్లించింది. 2020-21 ఆర్థిక సంవత్సరంలో బిసిసిఐ ఆదాయపు పన్ను రూపంలో రూ.844.92 కోట్లు చెల్లించింది. 2019-20లో చెల్లించిన రూ.881.29 కోట్ల కంటే కొంచెం తక్కువగా ఉంది. 2019లో బోర్డు రూ.815.08 కోట్లను పన్నులుగా చెల్లించింది. 2017లో చెల్లించిన రూ.596.63 కోట్ల కంటే ఎక్కువ. 2021-22 ఆర్థిక సంవత్సరానికి బిసిసిఐ రూ.7,606 కోట్ల ఆదాయాన్ని ఆర్జించింది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.